


నేటి దినపత్రిక సూర్య



www.suryaa.com

సంపుటి 10 | సంచిక 289

శుక్రవారం | 18 ఆగస్టు 2017 | విజయవాడ

| పేజీలు 12+12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, శ్రావణ మాసం, బహుళ, తిథి : ఏకాదశి ఉ. 8.32 నక్షత్రం : ఆరుద్ర రా. 8.52, వర్జ్యం ఉ. 6.19 నుంచి 7.49 వరకు
రాహుకాలం: ఉ.10.30 నుంచి 12.00 వరకు; దుర్ముహూర్తం: ఉ. 8.17 నుంచి 9.08 వరకు తిరిగి మ.12.32 నుండి 1.23 వరకు సూర్యోదయం: ఉ. 6.03 గం; సూర్యాస్తమయం: సా. 6.37 గం.

మార్పునకు నంద్యాలే నాంది



- రాజకీయ వ్యవస్థ మారాలి
- ఒక్క ఓటుతో టీడీపీకి బుద్ధి చెప్పండి
- నంద్యాల ఓటర్లకు జగన్ పిలుపు
- నిత్యమూ మాట తప్పే చంద్రబాబుకు ఓటమే గుణపాఠం
- ఈ ప్రభుత్వానిది దుర్మార్గపు పాలనే
- శిల్పాను గెలిపించండి: వైఎస్ జగన్

నంద్యాల, మేజర్‌న్యూస్ : రాజకీయ వ్యవస్థ మారాలి, దీనికి నంద్యాల నాంది కావాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అక్కడి ఓటర్లకు పిలుపునిచ్చారు. రాజకీయ నాయకులు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకపోతే కాలర్ పట్టుకుని అడిగే రోజు రావాలని ఆయన పేర్కొన్నారు. అప్పుడే వ్యవస్థలోకి నిజాయితీ వస్తుందన్నారు. మాట తప్పడం చంద్రబాబు నైజం అని విమర్శించారు. నాయకుడు అనే వాడికి విశ్వసనీయత చాలా ముఖ్యం అని చెప్పారు. చంద్రబాబు మాదిరిగా మాట తప్పే నేతలకు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలి అని కోరారు. మూడున్నరేళ్ల పాలనలో సీఎం చంద్రబాబు ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. తొమ్మిదో రోజు నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మంచినీళ్ల బావి దగ్గర హరిజనపేటలో ప్రజలను ఉద్దేశించి జగన్ మాట్లాడారు. అన్ని వర్గాలను చంద్రబాబు వంచించారని, ఆయన పాలన దారుణంగా ఉందని ధ్వజమెత్తారు. నంద్యాల ఉప ఎన్నికలు రావడంతో మళ్లీ ఆయనకు ప్రజలు గుర్తుకు వచ్చారని, టేప్ రికార్డర్ ఆన్ చేశారని అన్నారు. ప్రజల చెవుల్లో పువ్వులు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలని, దానికి నంద్యాల నాంది కావాలని జగన్ ఆకాంక్షించారు. ఆలోచించి ఓటు వేయాలని మిగతా 6లో

జయలలిత మృతిపై న్యాయ విచారణ

కీలక ఆదేశాలిచ్చిన పళని స్వామి



- నెరవేరిన పన్నీర్ సెల్వం ఒక డిమాండ్
- రిటైర్డ్ జడ్జితో న్యాయ విచారణ
- ముందే ఎందుకు చేయించలేదు?
- ప్రశ్నించిన స్టాలిన్

వివరాలు 11లో



'సుత్తి' సైకోకు మరణ శిక్ష

3లో

కీలక తీర్పు ఇచ్చిన నెల్లూరు కోర్టు

- మహిళ హత్య, దోపిడీ కేసులో నిందితుడికి మరణశిక్ష
- 2016లో వరుస హత్యలతో సంచలనం సృష్టించిన కుక్కపల్లి వెంకటేశ్వర్లు
- ఉరే సరైన శిక్షన్న న్యాయమూర్తి

బెంగాల్ 'స్థానికం'లో తిరుగులేని తృణమూల్

మధ్యప్రదేశ్‌లో సత్తా చాటిన కాంగ్రెస్ 11లో

బార్సిలోనాపై ఉగ్ర దాడి

- 13 మంది మృతి
- పలువురికి గాయాలు
- ప్రజాసమూహంపైకి ట్రక్‌తో దూసుకొచ్చిన ఉగ్రవాది

వివరాలు 6లో

ఎన్నికల వాయిదాకు వైసిపి కుట్ర

- ప్రతిపక్షం ఎంత రెచ్చగొట్టినా సంయమనం పాటించండి: బాబు
- శాంతి భద్రతలకు విఘాతం కలిగితే పోలీసులు కల్పించుకుంటారు
- నంద్యాలలో రేపటి నుంచి బాబు మలివిడత ప్రచారం

(వెలగపూడి నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి) : వైసీపీ ఎంత రెచ్చగొట్టినా సంయమనం పాటించాలని సీఎం చంద్రబాబు టీడీపీ నేతలకు సూచించారు. గురువారం టీడీపీ సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల ఉప ఎన్నికపై చర్చించారు. ఓటమి భయంతో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వైసీపీ ప్రయత్నిస్తోందని పలువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఎన్నికను వాయిదా వేయించాలన్నదే వైసీపీ వ్యూహమని నేతలు ఆరోపించారు. వైసీపీ అంతర్గత సమావేశాల్లో జగన్ ఇదే తరహాలో పార్టీ శ్రేణులను రెచ్చగొడుతున్నారన్న అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు.


19న నంద్యాలకు చంద్రబాబు : నంద్యాల ఉప ఎన్నిక ప్రచారానికి టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు ఈనెల 19న రానున్నారు. రెండురోజులపాటు ఆయన నంద్యాలలోనే ఉంటారని టీడీపీ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే వైసీపీ అధ్యక్షుడు జగన్ నంద్యాలలో మకాం వేశారు. వారంరోజులుగా అంతా తానే అయి ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఇప్పుడు



చంద్రబాబు రాకతో ప్రధాన పార్టీల అధినేతల మధ్య ఉప పోరు వేడెక్కనుంది. నంద్యాల పట్టణం, పరిసర గ్రామాలతోపాటు గోస్పాడు మండలంలో చంద్రబాబు ప్రచార సభల్లో పాల్గొంటారని టీడీపీ వర్గాలు తెలిపాయి.

కాకినాడ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్

- మరో మినీ పోరుకు టీడీపీ, వైసీపీ సిద్ధం
- నంద్యాల ఉప ఎన్నికల తరువాత కాకినాడ పోరు షురూ?
- ఈ రెండు ఎన్నికల ఫలితాలు టీడీపీ, వైసీపీలకు ప్రతిష్టాత్మకం



వివరాలు 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

బాలయ్యా ఇదేం గోలయ్యా?

- అభిమానానికి అవమానం
- వైకాపాకి ఆయుధం హీరో దురుసుతనం
- బామ్మర్ది తీరుపై బాబు అసహనం
- నంద్యాల టిడిపి వర్గాల్లో ఆందోళన
- వివాదాలకు తెరతీసిన బాలయ్య ప్రచారం
- ఓట్ల కోసం నోట్ల పంపకం
- స్వయంగా డబ్బులు పంచిన బాలకృష్ణ
- చిన్న చిన్న దానాలేనన్న తెలుగుదేశం
- ఈసి దృష్టికి నందమూరి నిర్వాకం
- ప్రచారం ముగిసాక అభిమానిపై ప్రతాపం
- అభిమానికి చెంప దెబ్బ బహుమానం



అభిమానానికి అవమానం జరిగింది. తెరపై హీరోయిజం చూపించే ఆయన బయట విలన్‌లా ప్రవర్తించాడు. అభిమానంతో పూలదండ తెచ్చిన అభిమానిపై చెయ్యిచేసుకున్నాడు. ఏం జరిగిందో తెలియదుగానీ, సదరు అభిమానికి చెంపదెబ్బతో సత్కారం జరిగింది. వెండితెరపై విలన్‌లను చావబాదే హీరో సదరు అభిమాని పాలిట విలనయ్యాడు. ఆయన ఎవరో కాదు నటసార్వభౌమ ఎన్టీఆర్ కుమారుడు. ఎపి ముఖ్యమంత్రికి స్వయాన బావ మరది కావడం విశేషం. ఇటు వైకాపా,ఇటు టిడిపి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నంద్యాల ఉప ఎన్నికల్లో బుధవారం ఉదయం డబ్బులు పంచుతూ..రాత్రికి దెబ్బలు కొడుతూ బాలకృష్ణ తన పర్యటనను ముగించారు.

(హైదరాబాద్, న్యూస్ నెట్‌వర్క్): సినిమాల్లో విలన్లను వెంటాడి కొట్టడమే కాదు తన వద్దకు వచ్చిన అభిమానిని సైతం చెంప చెళ్లు మనిపించాడు హీరో బాలయ్య. నంద్యా లలో ప్రచారానికి వెళ్లిన టీడీపీ నేత, ప్రముఖ సినీ హీరో నంద మూరి బాలకృష్ణ మరోసారి తన చేతి వాటం ప్రదర్శించారు. ఇటీవల తన అసి స్టెంట్‌ను కొట్టి పతాక శీర్షికలకు ఎక్కిన ఆయన తాజాగా మరొకరిపై చేయి చేసుకున్నారు. టీడీపీ కార్యకర్త మిగతా 6లో



గురువారం ఖమ్మంలో జరిగిన 'పైసా వసూల్' ఆడియో ఆవిష్కరణలో బాలకృష్ణ, పూరీ జగన్నాథ్ తదితరులు

అంతే ఇంతే!



స్విస్ బ్యాంకుల్లోవా, మన బ్యాంకుల్లోవా సార్

కోర్టులో ఏపీ సర్కార్‌కు చుక్కెదురు

హైదరాబాద్,న్యూస్ నెట్‌వర్క్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మరోసారి హైకోర్టులో చుక్కెదురు అయింది. నేషనల్ హైవే అథార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) తరఫున జరుగుతున్న భూ సేకరణపై న్యాయస్థానం గురువారం స్టే విధించింది. పోరంకి-మచిలీపట్నం జాతీయ రహదారి విస్తరణపై 72మంది బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. ఎన్‌హెచ్ఏఐ 1956 యాక్ట్ కింద పోరంకి నుంచి మచిలీపట్నం హైవేలో 2009లో భూసేకరణ జరిపి వారికి ఇంతవరకు ఎలాంటి పరిహారం చెల్లించలేదని పిటిషన్ వేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఇప్పుడున్న మార్కెట్ వాల్యూ ప్రకారం భూ నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించాలని పిటిషనర్ తరపు న్యాయవాది రచనా రెడ్డి హైకోర్టును కోరారు.సుమారు ఎనిమిదేళ్లు గడుస్తున్నా ఇంతవరకు ఎలాంటి నష్ట పరిహారం చెల్లించకుండా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా అక్కడున్న ఇళ్లన్నీ తొలగించారని పిటిషనర్ పేర్కొన్నారు. కోర్టు తదుపరి ఆదేశాలు ఇచ్చేంత వరకు ఎలాంటి కూల్చివేతలు, తరలింపు కార్యాక్రమాలు జరపొద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. భూసేకరణకు సంబంధించిన రికార్డులన్నీ సెప్టెంబర్ 5 లోపు ఎన్‌హెచ్ఏఐ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు హైకోర్టు సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 5కు వాయిదా వేసింది.

కాకినాడ మేయర్ పీఠం టీడీపీదే

కళా వెంకట్రావు

రాజమండ్రి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తాయని మంత్రి కళా వెంకట్రావు అన్నారు. అభివృద్ధి కావాలో...అరాచక పాలన కావాలో ప్రజలే నిర్ణయిస్తారని చెప్పారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ-బీజేపీ కలిసి పోటీ చేస్తాయని, కాకినాడ మేయర్ పీఠం టీడీపీదేనని కళా వెంకట్రావు ధీమా వ్యక్తం చేశారు.

దేశంలోనే తెలంగాణ పోలీస్ నం.1

- పోలీసు వ్యవస్థ రూపురేఖలు మార్చిన ఘనత కేసీఆర్‌దే
- కార్పొరేట్ కార్యాలయాల తరహాలో పోలీస్ స్టేషన్ల ఆధునికీకరణ
- అమెరికాకు దీటుగా పెట్రోలింగ్ వ్యవస్థ
- శాంతి భద్రతలకోసం పోలీసుల కృషి అభినందనీయం
- హైదరాబాద్‌లో ఏసీపీ, డీసీపీ కార్యాలయాలను ప్రారంభించిన హోం మంత్రి నాయిని

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ రూపురేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. అభివృద్ధికి పోలీస్ శాఖకు అవినాభావ సంబంధం ఉందన్నారు. గురువారం గచ్చిబౌలిలోని అధునాతన పోలీస్‌స్టేషన్, మహిళా పోలీస్‌స్టేషన్, మాదాపూర్ డీసీపీ, ఏసీపీ కార్యాలయాలను మరోమంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో దేశంలోనే తెలంగాణ పోలీసులు నెంబర్ వన్‌గా ఉన్నారని తెలిపారు. పోలీసులు సమర్ధతంగా పని చేస్తుండటంతోనే దొంగతనాలు తగ్గాయని వెల్లడించారు. పోలీసు వ్యవస్థ ఎంత బాగా పనిచేస్తే ప్రభుత్వానికి అంత మంచిపేరు వస్తుందన్నారు.

పోలీసులకు అవసరమైన వాహనాలను సీఎం తక్ష ణమే మంజూరు చేశారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. కార్పొరేట్ ఆఫీసుల తరహాలో పీఎస్‌లు ఉండాలని సీఎం నిర్ణయించారని.. అందుకు అను గుణంగానే పీఎస్‌ల నిర్మాణం జరుగుతుం దన్నారు. పోలీసుల స్టేషన్ల ఆధునీ కరణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. హైదరాబాద్ పెట్రో లింగ్ వ్యవస్థ అమెరికా దేశానికి దీటుగా మారిందని పేర్కొన్నారు. శాంతి భద్రతలు అదుపులో ఉంచడానికి పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని వివిధ పోలీస్‌స్టేషన్‌లను ఆధునికీకరిస్తున్నట్లు చెప్పారు. పోలీసులకు అన్ని సౌకర్యాలు కల్పించి దేశంలో ఆదర్శవంతంగా ఉండేలా చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసులో భాగంగా ప్రజలతో మమేకం అవుతున్నారని, రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని మంత్రి నాయిని నర్సింహారెడ్డి స్పష్టం చేశారు.





గవర్నర్ ఈఎస్ఎల్ నర్సింహన్‌తో భేటీ అయిన కేంద్ర మంత్రి వై.సుజనాచౌదరి



రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌ను కలిసిన తెలంగాణ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఎస్పీసింగ్ య

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధికారపార్టీలో గ్రూపు తగదాలు

- రేఖానాయక్ వర్సెస్ రమేష్‌రాథోడ్
- ఇరువురు నేతలు ఒకే సెగ్మెంట్‌పై కన్ను
- పతాకస్థాయికి చేరుకున్న ఆధిపత్యపోరు
- రేఖానాయక్ పనితీరుపై పార్టీ నాయకత్వం అసంతృప్తి ?
- వచ్చే ఎన్నికల్లో రాథోడ్‌కే టికెటంటూ ప్రచారం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అధికారపార్టీ నేతలిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంత వైరం కొనసాగుతుంది. ఇరువురు పరస్పరం నువ్వా- నేనా అంటూ ఒకరిపై మరొకరు తరుచూ సవాళ్లు విసురు కుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఇరువురు ఒకే నియోజకవర్గంపై కన్నెయడంతో ఇరువురి మధ్య ఆధిపత్యపోరు పతాకస్థాయికి చేరుకుంది. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో ఇటీవల జరిగిన ఓ సమావేశంలో ఇరువురి నేతలమధ్య వర్గవిభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. స్థానిక ఎమ్మెల్యే రేఖానాయక్, మాజీ ఎంపీ రమేష్ రాథోడ్‌ల మధ్య సభావేదికపైనే వాగ్వాదం జరిగింది. పార్టీ సమావేశంలోనే ఒకరినొకరు దూషించుకున్నారు. రేఖానాయక్, రమేష్ రాథోడ్‌పై సీరియస్ అయ్యారు. పద్ధతి మార్చుకో అంటూ స్వరం పెంచారు. రమేష్ రాథోడ్‌తో ఆమె వాగ్వాదానికి దిగడంతో అక్కడే ఉన్న ఇతర నాయకులు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా వినిపించుకోలేదు. అంతేకాదు ఈ గొడవపై పోలీసులకు ఫిర్యాదు చేసే వరకు వెళ్లింది. ఖానాపూర్ నియోజకవర్గం నుంచి రమేష్ రాథోడ్ సతీమణి ఎమ్మెల్యేగా పనిచేశారు. అదే స్థానం నుంచి ప్రస్తుతం రేఖా నాయక్ టీఆర్ఎస్ తరుపున ఎమ్మెల్యేగా విజయం సాధించింది. అయితే రేఖానాయక్‌పై స్థానికంగా ప్రజల్లో వ్యతిరేకత ఉందని అధిష్టానం సర్వేలో తేలడంతో, టీడీపీ సీనియర్‌నేతయిన రమేష్ రాథోడ్‌ను పార్టీలోకి ఆహ్వానించింది. వచ్చే ఎన్నికల్లో రమేష్ రాథోడ్‌కే టికెట్ ఇస్తారన్న ప్రచారం స్థానికంగా ఊపందుకుంది. ఈ నేపథ్యంలో ఇరువురు నేతల మధ్య ఆధిపత్యపోరు తీవ్రస్థాయికి చేరుకుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇద్దరు నేతలు ఒకరిపై ఒకరు పైచేయి సాధించేందుకు ఎత్తుకుపై ఎత్తులు వేస్తూ పార్టీ ప్రతిష్టను బజారుకీడుస్తున్నారని విమర్శిస్తు న్నారు. రేఖానాయక్‌ను మరింత బలహీన పర్చడం ద్వారా టీఆర్ఎస్‌లో తన బలాన్ని పెంచుకోవచ్చని రమేష్ రాథోడ్ భావిస్తున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. టీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన రేఖానాయక్ మంత్రి పదవి కోసం సీరియస్‌గా లాబీయింగ్ చేశారు. ఎస్టీ, మహిళ కోటాలో కేబినెట్ హోదా కచ్చితంగా దక్కుతుందని ఆశించారు. తీరా మంత్రి పదవి దక్కక పోవడంతో అధిష్టానంపై ఆమె అలకబూనినంత పనిచేశారు. దీంతో అధిష్టానంతో ఆమెకు కొంత గ్యాప్ కూడా ఏర్పడింది. ఇదిలా ఉంటే మరోవైపు రమేష్ రాథోడ్ చేరికతో ఆమె మెడపై కత్తిపెట్టినంత పనైంది. దీంతో తాను దూకుడుగా వ్యవహరించకపోతే మొదటికే మోసం వస్తుందని భావించిన రేఖానాయక్, తనపై జరుగుతున్న వ్యతిరేక ప్రచారాన్ని తిప్పికొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఇద్దరు నేతల మధ్య గొడవలు చిలికి చిలికి గాలివానలా మారి రచ్చకెక్కుతున్నాయి. జిల్లాలోని టీఆర్ఎస్‌లో ఇప్పటి వరకు గ్రూపు రాజకీయాలు గుట్టుగా సాగాగ, రమేష్ రాథోడ్ చేరిక అనంతరం అవి బహిర్గతమయ్యాయని పార్టీ వర్గాలంటున్నాయి. మరి ఈ ఇద్దరు నేతల మధ్య కొనసాగుతున్న ఆధిపత్యపోరుకు నాయకత్వం ఎలా ఫుల్‌స్టాప్ పెడుతుందో చూడాలి అంటున్నారు.

'కాంగ్రెస్ హయాంలో స్కాంలు టీఆర్ఎస్ హయాంలో స్కీంలు'



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ పాలలో అన్నీ కుంభకుణాలే తప్ప అభివృద్ధి అన్నది జరుగలేదని మల్కాజ్‌గిరి ఎంపీ మల్లారెడ్డి విమర్శించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, పథకాలతో విపక్షాలకు దిమ్మతిరిగిపోతుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతీ స్కీమ్ బంగారంలాంటి స్కీమేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో స్కామ్‌లు జరిగితే, టీఆర్ఎస్ ప్రభుత్వం స్కీములతో ముందుకు వెళుతోందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పేదల ఇళ్లలో సంతోషాన్ని నింపుతున్నాయన్నారు. కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై టీఆర్ఎస్‌లో చేరామని మల్లారెడ్డి తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ డిపాజిట్ కూడా గల్లంతవ్వడం ఖాయమని జోస్యం చెప్పారు. బీజేపీ ఉన్న ఐదు సీట్లను కూడా గెలిచే పరిస్థితి లేదన్నారు. వందకు వంద సీట్లు టీఆర్ఎస్‌వేనంటూ ఆయన ధీమా వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో యథేచ్ఛగా మానవ హక్కుల ఉల్లంఘన



హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యథేచ్ఛగా మానవ హక్కులు ఉల్లంఘన కొనసాగుతోందని టీ-పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంగారెడ్డిలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆమరణ దీక్షకుదిగితే పోలీసులు ఆయన్ని అరెస్టు చేసి నాలుగైదు పోలీసు స్టేషన్లు తిప్పారని చెప్పారు. పోలీసుల వ్యవహారశైలి పూర్తిగా అప్రజాస్వామికమని ఉందని విమర్శించారు. రాష్ట్రంలో మాట్లాడితే అరెస్టు, నిరసన తెలియజేస్తే అరెస్టు, పోరాటం చేస్తే అరెస్టు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున అణచివేత కొనసాగుతుందని మల్లురవి అన్నారు. లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ సభకు పోలీసులు అనుమతి ఇవ్వలేదన్న ఆయన, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ దీక్ష చేస్తానంటే అనుమతి ఇవ్వలేదని గుర్తు చేశారు. టీ-జాక్ చైర్మన్ కోదండ రామ్ అమరవీరుల స్ఫూర్తి యాత్ర చేస్తుంటే ఆయన్ని అరెస్టులు చేశారన్నారు. రాష్ట్రంలో పరిపాలన పూర్తిగా పోలీసుల చేతుల్లోకి వెళ్లిపోయిందని, పరిస్థితులు ఇలాగే కొనసాగితే పాలకులపై ప్రజలు తిరగబడే రోజులు వస్తాయంటూ మల్లు రవి హెచ్చరించారు.

జగ్గారెడ్డి దీక్షభగ్నం : అరెస్టు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి గురువారం చేయతలపెట్టిన ఆమరణ నిరాహారదీక్షను పోలీసులు భగ్నం చేశారు. ఆయన్ని అరెస్టు చేసి జోగిపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కలెక్టరేట్ ముందు ఆమరణ నిరాహార దీక్ష చేసేందుకు ఆయన తన ఇంటినుంచి కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరగా పోలీసులు ర్యాలీకి అనుమతి లేదంటూ మధ్యలోనే అడ్డుకున్నారు. జగ్గారెడ్డి అరెస్టుతో సంగారెడ్డి పట్టణంలో ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది. ఈసందర్భంగా జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ మంజూరు చేసే వర కు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. సంగారెడ్డికి ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తే మెడికల్ కాలేజీ కోసం నిలదీస్తామని చెప్పారు. ఆరు నెలలుగా మెడికల్ కాలేజీ కోసం ఉద్యమాలు చేసున్నా, ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోవడం బాధాక రమని జగ్గారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.


గంగుల రాకతో మాకు ఇబ్బందిలేదు



కర్నూలు, మేజర్‌న్యూస్: టీడీపీలోకి గంగుల ప్రతాప్‌రెడ్డి రాకతో తమకు ఇబ్బందిలేదని మంత్రి అఖిలప్రియ అన్నారు. నంద్యాల ప్రచారంలో ఉన్న ఆమె గురువారం మీడియాతో మాట్లాడుతూ నంద్యాల, ఆళ్లగడ్డలో భూమా వర్గం బలంగా ఉందని అన్నారు. భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం గంగుల ప్రతాప్‌రెడ్డి కృషి చేస్తారని అనుకోవడం లేదని అన్నారు. వైసీపీ ఎమ్మెల్యే రోజా వ్యక్తిగత విమర్శల కంటే నంద్యాల అభివృద్ధిపై మాట్లాడాలని అఖిలప్రియ సూచించారు. నంద్యాల మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి నిన్న టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. ఆయన తన కుమారులు, సోదరుడు, సన్నిహితులతో కలిసి వెలగపూడిలోని సచివాలయానికి వచ్చి సీఎంతో భేటీ అయ్యారు. మంత్రి అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప రెడ్డి వారిని సీఎం వద్దకు తీసుకొచ్చారు. మరో వారం రోజుల్లో నంద్యాల ఉప ఎన్నిక జరుగనుండగా గంగుల నిష్క్రమించడం వైసీపీకి షాక్‌గా భావిస్తున్నారు. ప్రతాపరెడ్డి గతంలో నంద్యాల ఎంపీగా, ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా పనిచేశారు. పీవీ నరసింహారావు ప్రధాని అయ్యాక ఆయన ఎన్నిక కోసం తన ఎంపీ పదవిని త్యాగం చేయడం ద్వారా అప్పట్లో వార్తల్లోకి వచ్చారు.

జనసేన వైపు వామపక్షాల చూపు

- నంద్యాల ఉప ఎన్నికలకు దూరంతో జనసేనానిపై వామపక్షాల నమ్మకం ?
- పవన్‌తో సై అన్న సిపిఐ
- అదే బాటలో సిపిఎం ?
- అయితే స్పష్టత వచ్చాకేనంటున్న సుత్తి, కొడవలి
- హోదా విషయంలో కేంద్ర, రాష్ట్రాలపై పవన్ ధ్వజం
- కొత్త రాజకీయ వేదిక ఏర్పడుతుందన్న ఆలోచనలు వామపక్షాలు
- పవన్ నిలకడగా నిలబడేనా ?



హైదరాబాద్, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా ఉద్దం కిడ్నీ బాధితుల సమస్యలపై ప్రభుత్వంతో చర్చించిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాన్ నంద్యాల ఉప ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతు ప్రకటించకుండా దూరంగా ఉండటంతో ఆయనతో జట్టు కట్టే విషయంలో రాష్ట్రంలోని వామపక్ష పార్టీలు అసక్తిని కనబర్చుతున్నాయి. సీఎం చంద్రబాబుతో భేటీ తరువాత పవన్ కళ్యాణ్ నంద్యాల ఉప ఎన్నికల్లోనూ వచ్చే సాధారణ ఎన్నికలలోనూ టీడీపీతో కలసి పనిచేసే అవకాశముందన్న దిశగా రాజకీయ వర్గాల్లో చర్చ సాగింది. కానీ అందుకు భిన్నంగా ఏ పార్టీకి మద్దతు ప్రకటించకుండా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తటస్థ వైఖరిని ప్రదర్శించడంతో వామపక్షాలు ఆయనతో కలసి ప్రత్యేక కూటమి ఏర్పడితే బాగుంటుందన్న ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో కేంద్ర, రాష్ట్ర సర్కార్లపై జనసేన పార్టీ అధ్యక్షుడు సినీ హీరో పవన్ కళ్యాణ్ తీవ్రంగా ధ్వజమెత్తడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త రాజకీయ వేదికకు బీజం పడుతుందా అన్న చర్చ మొదలైంది. మరోవైపు రాష్ట్రంలో కొత్త రాజకీయ వేదికకోసం పరితపిస్తున్న వామపక్షాలకు జనసేన పార్టీ అధినేత వైఖరి కొంత ఉత్సాహాన్ని కలిగిస్తోంది. గత కొన్ని రోజులగా నెలకొన్న పరిణామాల నేపథ్యంలో జనసేన పార్టీతో కలసి పనిచేసేందుకు సిపిఐ రాష్ట్రసమితి కార్యదర్శి కె.నారాయణ ఇప్పటికే సై అన్న విషయం తెలిసిందే. వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ ఒంటరిగా రంగంలోకి దిగితే ఆ పార్టీతో కలసి పయనించాలని సిపిఐ నాయకత్వం ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. మరోవైపు సిపిఎం నాయకత్వం కూడా ఇదే బాటలో పయనించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అయితే జనసేన పార్టీ అధినేత వైఖరిపై ఇంకా పూర్తిస్తాయి స్పష్టతతోలేని సిపిఎం నాయకత్వం ఆ పార్టీతో కలసి పయనించే విషయంలో ఇంకొంత వేచిచూసే ధోరణీని అవలంభించాలని యోచిస్తోంది. వచ్చే ఎన్నికల్లో ఏదో ఒక పార్టీతో కలసివెళ్లే యోచనలో ఉన్న వామపక్షాలకు జనసేన ఓ అవకాశ వేదికగా కనిపిస్తున్నట్లు సమాచారం. మరోవైపు వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేసేది లేనిది అన్నది జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఓ స్పష్టత ఇస్తే మాత్రం ఏపీలో ఏ పార్టీ ఎవరితో జతకడుతుందన్న రాజకీయ ముఖచిత్రం వెల్లడయ్యే అవకాశాలున్నాయి. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో గర్జిస్తున్న పవన్ కళ్యాన్ మున్ముందు తన దూకుడును అదే రీతిలో కొనసాగిస్తారా లేక రూటు మార్చుతారా అన్నది ఆసక్తిగా మారింది.

జనసేన...ఒంటరి బాటేనా...?

జల్లికట్టు తరహాలో ఏపీకి ప్రత్యేకహోదా ఉద్యమం చేపడదామని కాంగ్రెస్ సీనియర్‌నేత, రాజ్యసభసభ్యులు కేవీపీ రామచంద్రరావు సీఎంకు రాసిన లేఖతో ఏపీలో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం మారింది. ఈ వాతావరణ మార్పు రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే అవకాశాలున్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ విషయాన్ని సైతం అన్ని రాజకీయ పార్టీలూ ధృవీకరిస్తున్నాయి. గత సాధారణ ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం గతంలో చేసిన లోపాలను అధిగమించి అధికారం చేపట్టాలని ఉవ్విళ్లూగుతుంది. దీంతో వచ్చే ఎన్నికల్లో వామపక్షాలతో దోస్తీ చేస్తే మేలన్న భావనలో ఆ పార్టీ నాయకత్వమున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే పెండింగ్ కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్‌వస్తే మాత్రం వామపక్షాలకు స్నేహహస్తం ఇవ్వాలని యోచిస్తోంది. కానీ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొన్న వామపక్షాలు సైతం ఇతర పార్టీలతో చేసుకొన్న పొత్తుల వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చుకొనే వ్యూహాలను పదునుపెడుతున్నాయి. ఇందుకోసం రాష్ట్రంలో కొత్త రాజకీయ వేదిక కోసం వామపక్ష పార్టీలో ఎదురుచూస్తున్నాయి. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో కేంద్ర, రాష్ట్ర సర్కార్ వైఖరిని ఎండగట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అటు బిజెపి నేతలు, ఇటు టిడిపి నేతలు సైతం పవన్ కళ్యాణ్‌పై ఎదురుదాడిని ప్రారంభించిన విషయం కూడా విధితమే. ఈ రాజకీయ విమర్శలు పరస్పరం కొనసాగడంతో జనసేన వచ్చే ఎన్నికల్లో ఒంటరి బాట పట్టనున్నదన్న సంకేతాలున్నాయని వామపక్ష పార్టీలు భావిస్తున్నాయి. గతంలో ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో కేవలం బిజెపిని టార్గెట్ చేసినపవన్ కళ్యాణ్ ఆ తరహా దూకుడు టిడిపిపై ప్రదర్శించలేదు. దీంతో వచ్చే ఎన్నికల నాటికి టిడిపితో జనసేన జతకట్టే అవకాశాలులేకపోలేదని రాజకీయ వర్గాల్లో చర్చసాగింది. అయితే ఇటీవల ఏపీకి ప్రత్యేకహోదా విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పవన్ కళ్యాణ్ తీవ్రంగా స్పందించారు. దీంతో వచ్చే ఎన్నికల్లో జనసేన ఇక బంటరిబాటేనన్న చర్చ రాజకీయవర్గాల్లో సాగుతోంది. దీంతో సిపిఐ రాష్ట్రసమితి నాయకత్వం పవన్‌తో జతకట్టేందుకు సై అని ప్రకటించింది. కానీ సిపిఎం నాయకత్వం మాత్రం అదే బాటలో పయనించాలని ఉన్నా పవన్ వైఖరిపై కొంత అనుమానంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఓ వ్యూహం ప్రకారం బిజెపితోపాటు టిడిపిపైనా పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చేస్తున్నారా...? ఎన్నికలు సమీపించేకొద్ది కేంద్రంతో రాష్ట్రంలోని అధికార పార్టీ విభేధించి బయటకు వచ్చి జనసేనతో కలసి పయనిస్తుందా అన్న అనుమానంను సిపిఎం నాయకత్వం వ్యక్తంచేస్తోంది. హోదా విషయంలో గర్జిస్తున్న పవన్ కళ్యాన్ వచ్చే ఎన్నికల నాటికి బిజెపితో టిడిపి దూరమైతే ఆ పార్టీతో జతకట్టిన ఆశ్చర్యపోనక్కర్లేదన్న చర్చ కూడా సాగుతోంది. ఈ విషయంలో స్పష్టతవస్తేనే జనసేనతో కలిసేందుకు సై అన్నాలన్న యోచనలో సిపిఎం నాయకత్వం ఉన్నట్లు సమాచారం.

జనసేన విద్యార్థి మహిళా విభాగాలు

ఇక పూర్తిస్థాయిలో రాజకీయాలపై దృష్టి


పవన్ కళ్యాణ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ నుంచి త్వరలో రెండు విభాగాలను తీసుకురానున్నట్లు ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ తరపు నుంచి జనసేన విద్యార్థి విభాగం, జనసేన మహిళా విభాగాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ విభాగాల కోసం ఇప్పటికే విధి విధానాలు రూపొందించే పనిలో నిమగ్నమయ్యామని, అక్టోబరులోనే వీటిని ఆచరణలోకి తీసుకువచ్చేందుకు యత్నిస్తున్నట్లు చెప్పారు. అక్టోబరులో వీలు కాకపోతే ఈ ఏడాది ఆఖరికి అమల్లోకి తీసుకువస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేన సేవాదళ్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పవన్ తెలిపారు. ఇక నుంచి పవన్ రాజకీయాల్పై పూర్తిస్థాయిలో దృష్టిపెట్టనున్నారు. 2019 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, పాదయాత్ర యాత్ర చేయడానికి కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సమాచారం. పాదయాత్ర ద్వారా ప్రభుత్వంపై వత్తిడి పెంచడానికి పవన్ కల్యాణ్ ప్రయత్నిస్తున్నట్లుగా వినికిడి. ఇదిలావుంటే నంద్యాల ఉపపోరు, కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో తటస్థంగా ఉంటామని పవన్ కళ్యాణ్ ప్రకటించిన విషయం తెలిసిందే. బుధవారం ఈ మేరకు ఒక వీడియో సందేశాన్ని మీడియాకు విడుదల చేశారు. నంద్యాల ఉప ఎన్నికే కాబట్టి తాము దూరంగా ఉంటున్నామని, 2019 సాధారణ ఎన్నికల వరకూ ఇదే వైఖరితో ఉంటామని వెల్లడించారు. మా పార్టీకి ప్రజల్లో మద్దతు ఉన్నా వ్యవస్థాపరంగా ఇంకా నిర్మాణ దశలోనే ఉంది. 2019 నాటికి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని అనుకుంటున్నాం అని పవన్ స్పష్టం చేశారు.

239 అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి సుప్రీం కోర్టు గ్రీన్‌సిగ్నల్

ఢిల్లీ: ట్రాన్స్‌కో, తెలంగాణ డిస్కమ్‌లో 239 అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టుల భర్తీకి సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నలిచ్చింది. మెరిట్ లిస్ట్ ప్రకారం కాకుండా కొత్తగా పరీక్ష పెట్టాలన్న హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. మెరిట్ లిస్టు ఆధారంగా పోస్టులు భర్తీ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

రోజాకు ప్రొఫెషన్‌లో ట్రెడిషన్ అవసరం లేదా?



నంద్యాల, మేజర్‌న్యూస్: డ్రెస్ గురించి మాట్లాడుతున్న రోజాకు ప్రొపెషన్‌లో ట్రెడేషన్ అవసరం లేదా అని టీడీపీ ఎమ్మెల్యే అనిత ప్రశ్నించారు. డ్రెస్ విషయంలో అసెంబ్లీ, ఎన్నికల ప్రచారానికి గుర్తుపెట్టుకున్న రోజా మరి ప్రొఫెషన్‌లో ట్రెడేషన్ ఎందుకు మర్చిపోతున్నారని అనిత ప్రశ్నించారు. రోజా మాట్లాడు తున్న భాష మహిళ లోకం తలదించుకునే విధంగా ఉందని ఆమె ఆరోపిం చారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో జగన్, రోజా వ్యాఖ్యలు అసభ్యకరం గా ఉన్నాయని విమర్శించారు. రోజాకు జగన్ స్క్రిప్ట్ రాసిచ్చారా? అని అనిత ప్రశ్నించారు. జగన్, రోజా కారణంగానే నంద్యాలలో వైసీపీ అభ్యర్థి ఒడిపోతా రని, రోజా ఎక్కడ ఉంటే అక్కడ ఓటమేనని, ఆమె ఐరన్ లెగ్ అని అందరికీ తెలిసిన విషయమేనని అనిత అన్నారు. ఇక జగన్ తీరు ఎలా ఉందంటే దొంగే దొంగ అన్నట్టుందని అనిత విమర్శించారు. ఏ అర్హతతో జగన్ ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడుగుతున్నారని ఆమె ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న జగన్ ఇవాళ నంద్యాలలో ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అడుగుతున్నారంటే ఓటమి భయంతోనే అని అనిత ఎద్దేవా చేశారు. ఏ-1ముద్దాయిగా ఉన్న జగన్16 నెలలు జైల్లో ఉండి, ఏ అర్హతతో ఇంటింకి తిరుగుతున్నారని ఆమె ప్రశ్నించారు. జగన్ ఒక దొంగని, ఇంటింటికి వెళ్లి ఓటు వేయండని అడుగు తుంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. నంద్యాలలో టీడీపీ విజయం ఖాయమని, భుమా బ్రహ్మానందరెడ్డి భారీ ఓట్ల మెజారిటీతో గెలుస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు తమకు విలువలతో కూడిన రాజకీయం నేర్పించారని అనిత అన్నారు

నంద్యాల ఉప ఎన్నికను రద్దు చేయాలి

ఎన్.రఘువీరారెడ్డి డిమాండ్

విజయవాడ, మేజర్‌న్యూస్: నంద్యాల ఉపఎన్నికను రద్దుచేయాలని పీసీసీ అధ్యక్షుడు ఎన్. రఘువీరారెడ్డి అన్నారు. గురువారం విజయవాడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నంద్యాలలో టీడీపీ, వైసీపీ విచ్చలవిడిగా డబ్బు ఖర్చుచేస్తున్నాయని, అంతేగాక ప్రభుత్వ యంత్రాంగమంతా నంద్యాలలో మకాం వేసిందని ఆయన అన్నారు. దళితులపై మంత్రి ఆదినారాయణ రెడ్డి వ్యాఖ్యలు దురదృష్టకరమని, ఈ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎందుకు స్పందించడం లేదని రఘువీరారెడ్డి ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం అఖిలపక్ష నేతలను ఢిల్లీకి తీసుకెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు నంద్యాల ఉప ఎన్నికతో రాష్ట్రంలో పాలన పడకేసిందని విమర్శించారు. ప్రభుత్వ యంత్రాంగమంతా నంద్యాలలోనే మకాం వేసిందన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. నంద్యాల ఉప ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు ఓటమి భయం పట్టుకుందని ఆయన వ్యాఖ్యానించారు. నంద్యాలలో ఎన్నికలు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సొంత లాభం కోసమే చంద్రబాబు, జగన్ ప్రధాని నరేంద్ర మోదీని కలుస్తున్నారని ఆరోపించారు. దళితులపై మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని పేర్కొన్నారు. మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు నంద్యాల ఉపఎన్నిక దేశంలోనే అత్యంత ఖరీదైనదిగా మారిందన్నారు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ ప్రేక్షకపాత్ర పోషించడం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రజాసమస్యలను గాలికొదిలేసి నంద్యాలలోనే తిష్ట వేశారని విమర్శించారు. అధికార పక్షానికి తామేమీ తీసిపోమన్నట్లుగా ప్రతిపక్ష నేత కూడా పదిరోజులుగా నంద్యాలలో తిష్టవేసి ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి మరణంతో ఖాళీ అయిన ఆర్కేనగర్ స్థానంలో ఉపఎన్నిక సందర్భంగా డబ్బులు భారీగా ఖర్చు పెడుతున్నారన్న కారణంగా ఎన్నికల కమిషన్ ఆ ఎన్నికను రద్దుచేసిందని అదేవిధంగా నంద్యాల ఉప ఎన్నికను రద్దు చేయాలని రఘువీరా సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రతిపక్ష నేత జగన్ స్వప్రయోజనాల కోసమే ప్రధానిని కలుస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారని పేర్కొన్నారు

ఎన్నికల వేళ శిల్పాపై భూ ఆక్రమణ ఆరోపణలు

- వైసీపీకి ఇది మైనస్ కానున్నదా ?
- శిల్పాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుకు మాల మహానాడు డిమాండ్

కర్నూలు, మేజర్‌న్యూస్: శిల్పా మోహన్ రెడ్డి మెడకు వివాదం చుట్టుకుంది. నంద్యాల ఆర్డీవో కార్యాలయం వద్ద దళితులు ఆందోళనకు దిగారు. శిల్పా మోహన్ రెడ్డి దళితుల భూములు ఆక్రమించారని వారు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. చాబోలు గ్రామంలో దళితులకు సంబంధించిన రెండున్నర ఎకరాల భూమిని శిల్పా మోహన్ రెడ్డి ఆక్రమించారని, ఆ భూములు తిరిగి తమకు అప్పగించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా బాధితురాలు మాల మార్తమ్మ ఓమీడియాతో మాట్లాడుతూ తన భూమి తనకు తిరిగి ఇవ్వాలని, తన భూమిని తన కొడుకులను మోసం చేసి ఆయన రాయించుకున్నారని, అది చెల్లదని, తన పేరుమీద భూమి ఉందని ఆమె అన్నారు. చెరువు కుంటకని తన కొడుకుల ద్వారా బలవంతంగా భూమి తీసుకున్నారని, ఆ విషయం తనకు తెలియదని, ఆ పత్రాలపై తన సంతకం కూడా లేదని మార్తమ్మ తెలిపారు. తన భూమి కావాలని, అందరూ కలిసి తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఎస్టీ కార్పొరేషన్ ఛైర్మన్ జూపూడి ప్రభాకరరావు మాట్లాడుతూ శిల్పా మోహన్ రెడ్డి చాబోలు అనే గ్రామానికి చెరువు కుంటకోసం దళితుల భూమిని తీసుకున్నారని, మార్తమ్మకు చెందిన రెండున్నర ఎకరాల భూమిని చెరువుకుంట పేరుతో తీసుకున్నారని, వెంటనే నేషనల్ హైవే రావడం, దానికి ఆ భూమిని శిల్ప అమ్మడం జరిగిందని ఆయన అన్నారు. మార్తమ్మకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆయన తెలిపారు. భూమి వారు 15 ఏళ్లుగా పోరాటం చేస్తున్నారని, ఇంతవరకు పరిష్కారం కాలేదని ఆయన అన్నారు. ఇతరులకు చెందిన ఏడున్నర ఎకరాల భూమిని కూడా శిల్పా తీసుకున్నారని ఛైర్మన్ వెల్లడించారు. దీనిపై ప్రభుత్వం స్పందించి మార్తకు న్యాయం చేయాలని కోరారు.

శిల్పామోహన్‌రెడ్డిపై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టాలి

నంద్యాల అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉపఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న శిల్పా మోహన్ రెడ్డిపై ఎస్సీఎస్టీ కేసు పెట్టాలని మాల మహానాడు డిమాండ్ చేసింది. ఈమేరకు మాల మహానాడు కార్యకర్తలు గురువారం నంద్యాల ఆర్డీవో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా



పలువురు నాయకులు మాట్లాడుతూ చాబోలులో దళితుల భూములను శిల్పా మోహన్‌రెడ్డి ఆక్రమించారని, వాటిని తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. ఆయనపై ఎట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు.

చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన గంగుల ప్రతాప్ రెడ్డి



విజయవా, మేజర్‌న్యూస్: మాజీ ఎంపీ గంగుల ప్రతాప్‌రెడ్డి ఏపీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడి సమక్షంలో టీడీపీలో చేరారు. గురువారం నాడు విజయవాడలో నిర్వహజంచిన హార్టికల్చర్ ఎక్స్‌పో ఎగ్జిబిషన్‌లో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన గంగుల ప్రతాప్‌రెడ్డి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయన్ని టీడీపీ కండువా కప్పి చంద్రబాబు నాయుడు సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గంగుల ప్రతాప్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాను, చంద్రబాబు నాయుడు ఒకేసారి రాజకీయాల్లోకి వచ్చామన్నారు. పార్టీలు వేరైనా తామిద్దరం మంచి స్నేహితులమని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు చేస్తోన్న అభివృద్ధి పనులు తను టీడీపీలోకి వచ్చేలా ఆకర్షించాయనానరు.

వైసీపీ వికృత చేష్టలు చేస్తోంది



కర్నూలు, మేజర్‌న్యూస్: నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల పోరులో వైసీపీ వికృత చేష్టలకు దిగుతోందని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. ఆ పార్టీ తీరుపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని ఆయన చెప్పారు. గురువారంనాడు ఆయన మీడియాతో మాట్లాడారు. ఉప ఎన్నికలను వాయిదా వేయించేందుకు వైసీపీ కుట్ర పన్నుతోందన్నారు.

అంబేద్కర్ (ఓవర్సీస్) విదేశీ విద్య కోసం 31 మంది విద్యార్థుల ఎంపిక

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంబేద్కర్ (ఓవర్సీస్) విదేశీ విద్యా నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్ పి.కరుణాకర్ తెలిపారు. విదేశాలలో విద్యనభ్యసించగోరే విద్యార్థుల కోసం ప్రవేశ పెట్టిన ఈ పథకానికి 37 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. ఎంపిక కోసం గురువారం మాసాబ్‌ట్యాంక్‌లోని దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్‌లో విద్యార్థుల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌తో పాటు ఇంటర్వ్యూలు జరిగాయి. ఈ ఇంటర్వ్యూలకు 31 మంది విద్యార్థులు హాజరైనట్లు కమిషనర్ తెలిపారు. ఎస్సీ అభివృద్ది శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ మిశ్రా అధ్యక్షతన కమిటీ ఈ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఇంటర్వ్యూల్లో మొత్తం 31 మంది ఎంపికైన విద్యార్థులు అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్ తదితర దే శాలలో ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, అగ్రికల్చరల్ సైన్సెస్, మెడిసిన్, నర్సింగ్, సోషల్ సైన్సెస్, హ్యూమనిటీస్‌లలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఆపై కోర్సులు చదవడానికి తెలంగాణ ప్రభుత్వం రూ.20లక్షల ఆర్థిక సహాయాన్ని అందించనుంది. విమాన ప్రయాణానికి, విసా ఖర్చులు మంజూరు చేయబడతాయి.

జగన్ రోడ్‌షో సాగిందిలా....



నంద్యాల, మేజర్‌న్యూస్: నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం తొమ్మిదో రోజు రోడ్‌షోను పెద్దాసుపత్రి వద్ద నుంచి ప్రారంభించి అనంతరం ఏకలవ్యనగర్, సుంకు లమ్మ గుడి, మారుతీనగర్, మంచినీళ్ల బావి దగ్గర హరిజనపేట, చెన్నకేశ వస్వామి గుడిసెంటర్, జిలేబీ సెంటర్ కొలిమిపేట, షాదిక్‌నగర్, 21, 22 వార్డుల వరకు కొనసాగింది.

ఏపీ ఐఐసీకి 220 ఎకరాల కేటాయింపు

అమరావతి, మేజర్‌న్యూస్: విశాఖ జిల్లాలో ఏపీఐఐసీకి భూములు కేటాయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. పారిశ్రామిక పార్కు ఏర్పాటుతో పాటు పరిశ్రమల కోసం ప్రభుత్వం 220 ఎకరాల భూమిని కేటాయించింది. పద్మనాభం మండలం పెంట గ్రామంలో 200 ఎకరాల భూమిని పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఉచితంగా కేటాయించింది. ఈ ప్రాంతంలో పెద్దఎత్తున పరిశ్రమలు ఏర్పాటుచేయడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగయ్యేందుకు వీలు ఏర్పడనుంది. రాంబిల్లి మండలం పూడి గ్రామంలో 21.89 ఎకరాలను కూడా ప్రభుత్వం ఏపీఐఐసీకి కేటాయించింది

తెలంగాణ నుంచి ప్రాణాంతక వ్యాధిలను తరిమికొట్టాలి

- 90 లక్షల మంది పిల్లలకు ఉచితంగా టీకాలు
- నేటి నుంచి ఐదు నెలల పాటు వ్యాక్సిన్ దోసులు
- 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ టీకాలు
- మీజిల్స్- రూబెల్లా వ్యాక్సినేషన్‌ను ప్రారంభించిన
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రాణాంతక వ్యాధి నుంచి పిల్లలను రక్షించేందుకు మీసల్స్-రూబెల్లా టీకాలను 9 నెలల నుంచి 15 ఏళ్ళలోపు వారందరికీ వేయించాలని, గతంలో టీకాలు వేయించిన పిల్లలకు కూడా ఈ సారి తప్పకుండా వేయించాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి తెలిపారు. ఐదు వారాల పాటు రాష్ట్ర వ్యాప్తంగా వేయనున్న మీసల్స్-రూబెల్లా టీకాలను రాజ్ భవన్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం అక్షిత అనే అమ్మాయికి స్వయంగా టీకాలు వేసి మంత్రి టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో 90 లక్షల వెయ్యి 117 మంది పిల్లలకు టీకాలు వేయడానికి కోటి వ్యాక్సిన్ దోసులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. 60లక్షల మంది పిల్లలు బడిలో, 10లక్షల మంది పిల్లలు బడి బయట, 20లక్షల మంది పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్నారన్నారు. 839 యూనిట్ల ద్వారా, 43,523 సెషన్స్ వారీగా, టీకాలు వేస్తామన్నారు. అంగన్ వాడీ కేంద్రాల్లో 30,213 సెషన్లు, దవాఖానాల్లో 13,674, మొబాయిల్ 1,500 సేషన్లు సిద్ధంగా ఉన్నాయని, 88,909 మంది సిబ్బంది టీకాలు వేయడానికి సంసిద్ధంగా సుశిక్షితులై ఉన్నారని మంత్రి వివరించారు. టీకాల ద్వారా ఎలాంటి సమస్యలుండబోవని, ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ టీకాలు వేస్తున్నారని మంత్రి చెప్పారు. ఈ టీకాలు వేయించుకోవడం వల్ల పిల్లల్లో బుద్ధి మాంద్యం, అవకరం లక్షణాలు పూర్తిగా రాకుండా ఉంటాయని మంత్రి చెప్పారు. టీకాల గురించి ఇప్పటికే విస్తృతంగా ప్రచారం కల్పించామని, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించామని మంత్రి చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుని కోరుకుంటారని, వాళ్ళంతా తప్పకుండా వారి పిల్లలకు టీకాలు వేయిస్తారని మంత్రి చెప్పారు. ఇప్పటికే దేశంలో పోలియోని నివారించామని, అదే తరహాలో ఈ టీకాలు వేయించుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన పిల్లలను దేశానికి ఇచ్చిన వారమవుతామని మంత్రి పేర్కొన్నారు. ఐదు వారాల వ్యవధిలో వేసే ఈ టీకాలు మొదటి నాలుగు నెలల పాటు వేస్తారని, మిగతా నెలలో అప్పటికీ ఇంకా మిగిలి ఉన్న పిల్లలకు వేస్తారన్నారు. అయితే, ఐదు వారాల లక్ష్యాన్ని మూడు వారాల్లోనే చేరుకునే విధంగా అధికారులు పని చేయాలని సూచించారు. మీసల్స్, రూబెల్లా టీకాల ప్రచారం, చైతన్యం కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న అధికారుల బృందానికి మంత్రి అభినందనలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో లక్ష్యాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజేశ్వర్ తివారి, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వాకాటి కరుణ, హైదరాబాద్ ఇంచార్జీ కలెక్టర్ ప్రశాంతి, స్థానిక కార్పొరేటర్ విజయారెడ్డి, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధులు, ఇండియన్ పెడియాట్రిషియన్స్ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

21న ఉపరాష్ట్రపతి
హైదరాబాద్ నగరానికి రాక

- రాజ్ భవన్‌లో పౌర సన్మానం నిర్వహించనున్న ప్రభుత్వం
- పౌర సన్మాననానికి ఏర్పాట్లుపై సీఎస్ సమీక్ష

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఉపరాష్ట్రపతిగా పదవీ భాద్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా హైదరాబాద్ కు విచ్చేస్తున్న యం. వెంకయ్య నాయుడు గౌరవార్థం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పౌర సన్మానా నికి పకడ్బంది ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఉపరాష్ట్రపతికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ నెల 21 న రాజ్ భవన్ లో పౌర సన్మాన కార్య క్రమం నిర్వహించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయిం చడం జరిగిందన్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా అవసరమైన బందో బస్తు, ట్రాఫిక్ నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత, రహదారుల మరమత్తులు, బేగంపేట ఎయిర్ పోర్టులో ఏర్పాట్లు, నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు, త్రాగునీటి సరఫరా, వైద్య, ఆరోగ్య, అగ్నిమాపక సేవలు, ఉద్యాన, సమాచార పౌర సంబంధాలు, సిఎస్ఎన్ఎల్, తెలంగాణ స్టేట్ టెక్నాలజికల్ సర్వీసులు తదితర శాఖల ద్వారా నిర్వహించే పనులను చేపట్టాలని సూచించారు. ఆనాటి ఉదయం బేగంపేట ఎయిర్ పోర్టులో భారత ఉపరాష్ట్రపతికి స్వాగత కార్యక్రమం ఉంటుందని, ఆయన ఎయిర్ పోర్టు చేరుకున్న అనంతరం ఎయిర్



పోర్టు నుండి నేరుగా రాజ్ భవన్ కు వెళతారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. అనంతరం రాజ్ భవన్ లో ఏర్పాటు చేసిన పౌర సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. ఈ సమావేశంలో ముఖ్య కార్యద ర్శులు అధర్ సిన్హా, సునీల్ శర్మ, ఫైర్ సర్వీసెస్ డిజిపి రాజీవ్ రతన్, ఇంటలి జెన్స్ ఐజి. ఎం.కె.సింగ్, ప్రొటోకాల్ డైరెక్టర్ అర్విందర్ సింగ్, ప్రొటోకాల్ డిఐజి అంజనీ కుమార్, హైదరాబాద్ ఇంచార్జ్ కలెక్టర్ ప్రశాంతి, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, సమాచార శాఖ ప్రధాన సమాచార ఇంజనీర్ ఎల్.ఎల్.ఆర్ కిశోర్ బాబు, డిప్యూటి డైరెక్టర్ పి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కౌలురైతుల్ని ఆదుకోవడంలో...
సర్కార్ విఫలం

- రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో ప్రజా దర్బార్
- జేఏసీ ఛైర్మన్ కోదండరామ్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రాష్ట్రంలో వ్యవసాయ సంక్షోభం, రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న తరుణంలో కౌలు రైతు రక్షణ చట్టం అమలులో సర్కారు విఫలమైందని తెలంగాణ జాయింట్ యాక్షన్‌కమిటీ ఛైర్మన్ ఆచార్య కోదండరామ్ ఆక్షేపించారు. చట్టం సరిగా అమలుకు నోచుకోక పోవడంతో కౌలు రైతు రుణ అర్హత కార్డులు, వ్యవసాయ రుణాలు, పంట నష్టప రిహారాలు అందకపోవడంతో కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేద్న వ్యక్తంచేశారు. సేద్యం గిట్టుబాటు కాక అప్పుల ఊబిలో కూరుకుపోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడితే.. ఆ తర్వాత బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపుల్లో సైతం తీవ్ర అన్యాయం జరుగుతుందని ధ్వజమెత్తారు. నేడు హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రైతు స్వరాజ్య వేదిక





ఆధ్వర్యంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి కోదండరామ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి గోపాలరావు, ప్రజా సంఘాల నేతలు సీతామహాలక్ష్మి, జీవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో కౌలు రైతులే కాకుండా దేవాదాయ భూముల సాగుదారులు, పోడు భూములు సాగు చేస్తున్న ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై బాధితులు ప్రజా దర్బార్ దృష్టికి తీసుకొచ్చారు. క్షేత్రస్థాయిలో విస్తరణ వ్యవస్థలు, బ్యాంకు రుణాలు పంపిణీ, బీమా, వ్యవసాయ, రాయితీలు, రెవెన్యూ శాఖల నుంచి ఇబ్బందులు వంటి పలు అంశాలను ఏకరవు పెట్టారు. ఆయా సమస్యలన్నింటినీ క్రోడీక్రించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని కోదండరామ్ కౌలు రైతులకు హామీ ఇచ్చారు. అంతకు ముందు కౌలు, దేవాదాయశాఖ భూముల్లో సేద్యం నిర్వహిస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురు రైతులు ప్రజాదర్బార్‌కు విచ్చేసి తమ కష్టాలు వెళ్లబోసుకున్నారు.

నెల్లూరు కోర్టు సంచలన తీర్పు

- మహిళ హత్య, దోపిడీ కేసులో నిందితుడికి మరణశిక్ష
- హత్యానేరం కింద కేసు నమోదు చేశారు
- హిందూపురంలో ఉంటున్న అత్తగారి వద్ద ఉండి 7 ఏళ్లు హోటల్‌లో పని చేశాడు

నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్: వరుస దోపిడీ, హత్యలకు పాల్పడుతూ సంచలనం సృష్టించిన నిందితుడికి మరణశిక్ష విధిస్తూ నెల్లూరు నాలుగో అదనపు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి సంచలన తీర్పు చెప్పారు. మహిళ హత్యకేసులో నేరం రుజువు కావడంతో నిందితుడు నెల్లూరు జిల్లా కొండావురం మండలం ఎర్ర బొట్లపల్లి గ్రామానికి చెందిన కుక్కపల్లి వెంకటేశ్వర్లు అలియాస్ వెంకటేష్‌కు న్యాయమూర్తి బి. శ్రీనివాసరావు గురువారం ఈ శిక్ష ఖరారు చేశారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం నిందితుడు వెంకటేశ్వర్లు 9వ తరగతి వరకు చదివాడు. చదువు సరిగా రాకపోవడంతో హిందూపురంలో ఉంటున్న అత్తగారి వద్ద ఉండి 7 ఏళ్లు హోటల్లో పని నేర్చుకున్నాడు. అక్కడ దురలవాట్లు, విలాస జీవితానికి అలవాటుపడ్డాడు. పెళ్లి అనంతరం కావలిలో ఉండి న్యూడిల్స్ వ్యాపారం చేస్తూ అప్పులపాలయ్యాడు. దీంతో సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో దొంగతనాలకు, దోపిడీలకు పాల్పడేవాడు. ఈ క్రమంలో ఇంట్లో ఒంటరిగా ఉండే మహిళలను లక్ష్యంగా చేసుకొని వారి నుంచి బంగారం, డబ్బు దోచుకునేవాడు. ఈ నేపథ్యంలో హత్యలు కూడా చేసేవాడు. 2016 జులై 9న నెల్లూరు చిల్డ్రన్స్ పార్కు ప్రాంతంలోని ఆడిటర్ నాగేశ్వరరావు ఇంట్లోకి ప్రవేశించి ఆయన భార్య ప్రభావతిని దారుణంగా హత్యచేసి ఆమె నగలను దోచుకెళ్లే ప్రయత్నం చేశాడు. ఇంట్లోనే ఉన్న ఆమె కుమారుడు అనంతకృష్ణ, కుమార్తె మాధురీలు అడ్డుపడటంతో వారిపై దాడిచేసి గాయపరిచాడు. అనంతరం బయటకు పారిపోతుండగా అప్పుడే ఇంట్లోకి వస్తున్న నాగేశ్వరరావుకు దొరికాడు.

వీరి కేకలు విన్న చుట్టుపక్కల వారు వచ్చి నిందితుణ్ని పట్టుకొని బాలాజీనగర్



పోలీసులకు అప్పగించారు. పోలీసులు నిందితుణ్ని అదుపులోకి తీసుకుని హత్యానేరం కింద కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం చార్జిషీటు దాఖలు చేసి కోర్టుకు హాజరుపరిచారు. వారి విచారణలో గతంలో చేసిన మూడు దోపిడీ హత్య కేసులు బయటకు వచ్చాయి. వాటిలో ఒకటైన అల్లీపురం గ్రామంలో వృద్ధ దంపతులను హత్యచేసి నగలు దోచుకున్న కేసులో నిందితు నికి యావజీవ శిక్ష పడింది. ఇప్పుడు పద్మావతి హత్య కేసులో నేరం రుజువు కావడంతో ఇది అత్యంత హేయమైన చర్యగా భావించిన న్యాయమూర్తి నిందితునికి మరణశిక్ష విధించారు. మరో రెండు కేసులు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నాయి.

సంపాదకీయం

editpage@suryaa.com

"ఇక మధ్య ప్రదేశ్‌లో ఫలితాలు కాంగ్రెస్‌కు ఊపిరులూదాయనవచ్చు. మధ్య ప్రదేశ్‌లో జరిగిన పురపాలక, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి ఆధిక్యంలో ఉన్నప్పటికీ, కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకుంది. ఎన్నికలకు ముందు పోలీసుల కాల్పుల్లో ఐదుగురు రైతులు మరణించడం, తమకు గిట్టుబాటు ధర లభించడం లేదని రైతుల ఆందోళన మొదలైన ఉదంతాల నేపథ్యంలో, తాజా ఎన్నికల ఫలితాలు మార్పునకు సంకేతమని కాంగ్రెస్ వర్గాలు వ్యాఖ్యానించాయి. మొత్తం స్థానాల్లో బిజెపి 25 స్థానాల్లో విజయం సాధించగా, కాంగ్రెస్ 15 చోట్ల విజయ భేరీ మోగించింది. జ్యోతిరాదిత్య సింధియా సొంత ప్రాంతమైన దర్భాను మాత్రం కాంగ్రెస్ పోగొట్టుకుంది. కాంగ్రెస్ వల్ల బిజెపికి నష్టమేమీ జరగలేదు. గతంలో ఇండిపెండెంట్లు గెలుచుకున్న కొన్ని స్థానాలు కాంగ్రెస్ పరమయ్యాయి. కాగా, ఎన్నికల ఫలితాలపై స్పందించిన ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బిజెపిపై ప్రజలకు నమ్మకం సడలలేదని అన్నారు. తమ సిట్టింగ్ స్థానాలను తాము గెలుచుకు న్నామని చౌహాన్ తెలిపారు. రైతుల ఆందోళనలు ఏమీ ప్రభావం చూపలేదని ఆయన అన్నారు."

బిజెపికి పెరగని జనాదరణ

దేశమంతటా విస్తరించిన పార్టీగా గుర్తింపు సాధించాలన్న భారతీయ జనతా పార్టీ ఆశలు దింపుడు కల్లంలా మారుతున్నాయా? పార్లమెంట్, శాసనసభల ఎన్నికల మాట అలా ఉంచితే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ నడక ఆశించిన స్థాయిలో సాగడం లేదు. తాజాగా రెండు రాష్ట్రాలలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు ఇదే విషయాన్ని సూచిస్తున్నాయి. దేశం తూర్పు రాష్ట్రాలలో ఉనికి పెంచుకునేందుకు బిజెపి చాలా ప్రయత్నాలు చేస్తున్న సంగతి విదితమే. ఈశాన్య ప్రాంతంలోని అరుణాచల్ ప్రదేశ్, అసోం, మణిపూర్‌లలో ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన బిజెపి తూర్పున బీహార్‌లో ప్రభుత్వంలో భాగస్వామి అయింది. అవినీతిపై పోరులో భాగంగా మహా కూటమితో తెగతెంపులు చేసుకున్న జనతా దళ్ (యు) అధినేత నితీశ్ కుమార్ బిజెపి భాగస్వామ్యంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. తూర్పున కీలకమైన పశ్చిమ బెంగాల్‌లో మాత్రం బిజెపి అప్పుడప్పుడు మాత్రమే ఒకటి రెండు సీట్లు మాత్రమే దక్కుతున్నాయి. తాజాగా గత ఆదివారం బెంగాల్‌లో జరిగిన పురపాలిక ఎన్నికలలో బిజెపి ఒకింత మెరుగైన ఫలితాలనే సాధించింది. ఎన్నికలు జరిగిన ఏడు పురపాలికలనూ రాష్ట్రంలోని అధికార తృణమూల్ కాంగ్రెస్ కైవసం చేసుకున్నది. బిజెపి చాలా చోట్ల ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇంతకు ముందు పలు సంవత్సరాలు రాష్ట్రంలో అధికార పీఠాన్ని అధిష్ఠించిన లెఫ్ట్ మూడవ స్థానానికి దిగజారిపోవడం విశేషం. ఇక జాతీయ వృద్ధ పార్టీ కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కకపోవడం గమనార్హం. ఏడు పురపాలికలలో మొత్తం 148 వార్డులకు 140 వార్డులు తృణమూల్ కాంగ్రెస్ పరమయ్యాయి. బిజెపి మూడు మునిసిపాలిటీలలో ఆరు సీట్లను గెలుచుకున్నది. వాటిలో నాలుగు ఉత్తర బెంగాల్‌లోని ధుప్‌గురిలో ఉండగా, బునియాద్‌పూర్, పన్స్‌కురాలలో ఒక్కొక్కటి ఉన్నాయి. వామపక్షాలలో ఫార్వర్డ్ బ్లాక్‌కు ఒక సీటు లభించగా మరొక సీటును ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుచుకున్నారు. ఈ ఎన్నికలు వామపక్షాలలో ముఖ్యంగా సిపిఐ (ఎం) పరిస్థితి ఎంతగా దిగజారిపోతోందో సూచిస్తున్నాయి. బిజెపి పరిస్థితి మెరుగుదలపై టిఎంసి నేత ఒకరు వ్యాఖ్యానిస్తూ, లెఫ్ట్ ఫ్రంట్ తమ వోటును బిజెపికి బదలాయించిందని ఆరోపించారు. తమ వోటు వాటాయథాతథంగా ఉందని ఆయన చెప్పారు. బిజెపితో లెఫ్ట్ లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకుందని కూడా ఆయన ఆరోపించారు. సిపిఐ (ఎం) సీనియర్ నేత ఒకరు ఈ ఫలితాలు ప్రజల తీర్పును ప్రతిబింబించడం లేదని అన్నారు. వాస్తవానికి ఈ ఎన్నికలు జరిగిన తరువాత వీటి రద్దును తాము కోరామని, ఎందుకంటే ఇవి నిష్పాక్షికంగా, న్యాయమైన రీతిలో జరగలేదని ఆయన అన్నారు.

ఇక మధ్య ప్రదేశ్‌లో ఫలితాలు కాంగ్రెస్‌కు ఊపిరులూదాయనవచ్చు. మధ్య ప్రదేశ్‌లో జరిగిన పురపాలక, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి ఆధిక్యంలో ఉన్నప్పటికీ, కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకుంది. ఎన్నికలకు ముందు పోలీసుల కాల్పుల్లో ఐదుగురు రైతులు మరణించడం, తమకు గిట్టుబాటు ధర లభించడం లేదని రైతుల ఆందోళన మొదలైన ఉదంతాల నేపథ్యంలో, తాజా ఎన్నికల ఫలితాలు మార్పునకు సంకేతమని కాంగ్రెస్ వర్గాలు వ్యాఖ్యానించాయి. మొత్తం స్థానాల్లో బిజెపి 25 స్థానాల్లో విజయం సాధించగా, కాంగ్రెస్ 15 చోట్ల విజయ భేరీ మోగించింది. జ్యోతిరాదిత్య సింధియా సొంత ప్రాంతమైన దర్భాను మాత్రం కాంగ్రెస్ పోగొట్టుకుంది. కాంగ్రెస్ వల్ల బిజెపికి నష్టమేమీ జరగలేదు. గతంలో ఇండిపెండెంట్లు గెలుచుకున్న కొన్ని స్థానాలు కాంగ్రెస్ పరమయ్యాయి. కాగా, ఎన్నికల ఫలితాలపై స్పందించిన ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బిజెపిపై ప్రజలకు నమ్మకం సడలలేదని అన్నారు. తమ సిట్టింగ్ స్థానాలను తాము గెలుచుకున్నామని చౌహాన్ తెలిపారు. రైతుల ఆందోళనలు ఏమీ ప్రభావం చూపలేదని ఆయన అన్నారు. కాగా, 2012లో జరిగిన స్థానిక ఎన్నికల్లో 37 పురపాలికల్లో బిజెపి 25 చోట్ల గెలవగా, కాంగ్రెస్‌కు, ఇండిపెండెంట్లకు ఆరేసి స్థానాల్లో విజయం లభించింది. ఇక ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 14 చోట్ల గెలిచింది. ఈ ఫలితాలు తమకు అమిత ఆనందాన్ని కలిగించాయని కాంగ్రెస్ అధికార ప్రతినిధి కెకె మిశ్రా తెలిపారు. నాలుగు చోట్ల కేవలం వందల వోట్ల తేడాతో తాము ఓడిపోయామని, బిజెపి పాలన ప్రజలకు నచ్చడం లేదని ఈ ఎన్నికలతో అర్థమైందని మిశ్రా వ్యాఖ్యానించారు.

బిజెపికి కార్యకర్తల బలం ఉన్నా ప్రజల నుంచి మద్దతు లభించకపోతే ఫలితం ఉండదు. ఇంత వరకు తమకు అధికారం దక్కకపోవడం మాట అటు ఉంచి గణనీయమైన రీతిలో స్థానాలు లభించని రాష్ట్రాలలో ప్రజల మనస్సులను చూరగొనడం లక్ష్యంగా బిజెపి ముందుకు సాగవలసి ఉంటుంది. ప్రాంతీయ పార్టీల ఏలుబడిలో ఉన్న పశ్చిమ బెంగాల్, ఒడిశాల విషయంలో కూడా బిజెపి తగిన ప్రణాళికలు ఉన్నాయి. అక్కడ క్రమంగా బలం పెంచుకోవడం బిజెపి ముందుగా చేయవలసిన పని. ఇక దక్షిణాదిలో ఒక్క కర్నాటకలోనే బిజెపి అధికారాన్ని చవి చూసింది. అక్కడ తిరిగి గద్దె ఎక్కడానికి బిజెపి ప్రయత్నిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాలలోకి తెలంగాణలోనే ఒంటరిగా ఏవో కొన్ని సీట్లు గెలుచుకునే బలం బిజెపికి ఉన్నది. కాని ఆంధ్ర ప్రదేశ్‌లో తెలుగు దేశం పార్టీతో కలసి పోటీ చేయడం వల్ల బిజెపికి కొన్ని సీట్లు లభించాయి. అమిత్ షా దృష్టి ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలపై కూడా పడింది. అందుకే రెండు రాష్ట్రాలలో పర్యటనలకు ఆయన దిగుతున్నారు. కార్యకర్తల బలం చెప్పుకోదగిన రీతిలో ఉన్న బిజెపి ఇతర పార్టీల నుంచి వలసలను ప్రోత్సహించకుండా సొంతంగా బలం పెంచుకునే ప్రయత్నం చేయాలి. అదే సమయంలో ఇప్పటి వరకు తనకు మిత్ర పక్షంగా ఉన్న టిడిపిపై విమర్శలకు దూరంగా ఉండడం కూడా శ్రేయస్కరం. తమ పథకాల గురించి ప్రచారంతో బిజెపి ముందుకు సాగి జనం మనస్సులు గెలుచుకోవాలి. బెంగాల్, త్రిపుర వలె తమిళనాడు, కేరళ కూడా బిజెపికి కొరకరాని కొయ్యలుగా ఉంటున్నాయి. కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలతో పొత్తుతో గతంలో ఒక్కొక్క ఎంపి సీటు గెలుచుకున్న బిజెపికి ఆ తరువాత ఎదురుదెబ్బ తగిలింది.


దేశమంతటా విస్తరించిన పార్టీగా ఖ్యాతి లభించాలంటే బిజెపి ఈ రెండు చోట్ల బలం పెంచుకోవాలి. తమిళనాడులో అధికారంలో ఉన్న ఎఐఎడిఎంకెలోని రెండు వర్గాలు బిజెపితో చెలిమి కోసం ప్రయత్నిస్తుండడం పార్టీ అధ్యక్షుడు అమిత్ షాకు సంతోషం కలిగించే అంశమే.

వర్తమానం రాజకీయాలకు రాజ్‌భవన్ వేదికవుతుందా ?

కప్పర ప్రసాదరావు, 9676776622



- పవన్ కల్యాణ్‌ను ఎట్‌హోంకు ఎందుకు పిలిచినట్లు ?
- ఇరువురు ముఖ్యమంత్రులకు మధ్యవర్తిగా గవర్నర్
- పవన్‌తో అంతరంగిక చర్చలెందుకు ?
- బిజెపి సూచనతోనే పవన్‌కు ఆహ్వానం
- ఎట్‌హోంలో రాజకీయాలపై సర్వత్రా చర్చ



ఎప్పుడో ఓ సారి ఎవరితోనో ఒకరితో పనిపడుతుంది. గుడిసెలో ఉన్న మూడుకాళ్ళ ముసలితో కూడా పనిపడొచ్చు. అందుకే ఎవరినీ ఎప్పుడూ మాట్లాడలేనంతగా కించపరచొద్దు. ఎలాంటి సందర్భంలోనైనా గతంలో ఎప్పుడూ కలుసుకోని వారినైనా, కలుసుకుని విడిపోయిన వారినైనా కలిపేందుకు ఎవరో ఒకరు కృషి చేస్తునే ఉంటారు. వీరిని మా మూలుగా అయితే మధ్యవర్తులు అంటుంటాం. ఒకరితో ఒకరికి అవసరమున్నపుడు గతంలో అనుకున్న మాటలన్నింటినీ పక్కన పెట్టి ఒకరితో ఒకరు కలిసిపోవగలరు. అయితే ఇందుకు కలిపేవారుండాలి. ఎందుకంటే ఒకరంటే ఒకరికి పడనప్పుడు ఎవరు ముందుమాట్లాడాలనే ఇగో ఉంటుంది. ఈ ఇగోను పోగొట్టి వారి మధ్యసఖ్యతను కుదిర్చేందుకు ఎవరో ఒకరు ముందుకు రావాలి. ఏం అనుకోక పోయినా ఓ ఇద్దరిని కలపాలంటే ఓ మధ్యవర్తి ఉండాల్సిందే అలాకలిసారో ఇక గతంలో అనుకున్న మాటల తూటాలేవీ వారి స్నేహానికి అడ్డురావు. ప్రపంచంలో వీరిదే అత్యుత్తమ స్నేహం అన్నట్లుగా వీరి ప్రవర్తన ఉంటుంది. ఇలాంటివి రాజకీయాల్లో మరీ సహజం. ఓటర్లు విస్తుపోయేలా నేతల మాటలుంటాయి. మరింత విస్తుపోయేలా వారి కలయికా ఉంటుంది. గ్రామాలలో ఎవరైనా కలవాలంటే పెద్దమనుషులు చొరవతీసుకుని కలుపుతూ ఉంటారు.మంచిగా ఉండమని బుద్ధి చెపుతూ ఉంటారు.

కానీ రాజకీయ పార్టీలు కలవాలంటే ఎన్నికల సమయంలో వారివారి అవసరాల మేరకు మధ్యవర్తులు (వీరిలో ఎక్కువమంది జర్నలిస్టులే ఉంటారు) చొరవ తీసుకుని కలుపుతూ ఉంటారు. ఇప్పుడు ట్రెండ్ మారింది. ఏకంగా గవర్నర్‌లే మధ్యవర్తులుగా ఉండి నేతలను కలిపేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు విడిపోయాక ఇద్దరు ముఖ్యమంత్రుల మధ్యన ఎన్నో పొరపొచ్చాలొచ్చాయి. వారిరువురు ఒకరి ఒకరు పలకరించుకోవడం కూడా కష్టంగా మారింది. దీంతో అనేక సమస్యలొచ్చాయి. అనేక చిక్కులు పరిష్కారం కాకుండా మిగిలిపోయాయి. ఈ సందర్భంలో కేంద్రం ఆదేశాలతో మన గవర్నర్ నర్సింహ్మన్ ముందుకొచ్చి ఇద్దరు ముఖ్యమంత్రులను కలిపారు. వారితో చర్చలు జరిపి ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా చూశారు. అనంతర పరిణామాలు గమనిస్తే తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ అమరావతికి వెళ్ళి చంద్రబాబును ఆకాశానికి ఎత్తారు. అలాగే కేంద్రమంత్రిగా ఉన్న బండారు దత్తాత్రేయ తన అలయ్, భలయ్ కార్యక్రమంలో ఇద్దరు ముఖ్యమంత్రులు కలుసుకునేలా చూశారు. ఇలా ఇద్దరు కలిసి మాట్లాడుకునేందుకు అవకాశం కలిగింది. తర్వాతి కాలంలో అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇది రెండు రాష్ట్రాలకు సంబంధించిన సమస్య, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన విషయం కాబట్టి రెండు రాష్ట్రాలకు ఉమ్మడి గవర్నర్‌గా ఉన్న నర్సింహ్మన్ గారు ఇలాంటి చొరవ తీసుకోవడం అందరు అభినందించారు. ఆయన చొరవ మంచిదే రెండు రాష్ట్రాలలో సంక్షోభాలు తలెత్తకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోగలిగారు. ఇలా మన గవర్నర్ గారికి మంచి పేరే వచ్చింది. ఆయన మంచి మధ్యవర్తిగా పేరు తెచ్చుకున్నారు.

పవన్ కళ్యాణ్ ను ఎందుకు పిలిచినట్లు అలాంటి మధ్యవర్తి పాత్రను ఇప్పుడు మన గవర్నర్ నెత్తికెత్తుకున్నారేమో అనిపిస్తుంది.

ఎందుకంటే ఎప్పుడూ లేనిది, ఎన్నడూ ఎవ్వరూ ఊహించనిది మన గవర్నర్ ఎట్‌హోం కార్యక్రమానికి సినీ నటుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ను ఆహ్వానించడం.ఆహ్వానించడమేకాదు ఆయనతో ఏకంగా అరగంట పాటు అంతరంగిక చర్చలు జరిపినట్లు వార్తలొచ్చాయి. గవర్నర్ సమక్షంలో ఇద్దరు చంద్రులతో పవన్ మాట్లాడారు. పవన్ కళ్యాణ్ సెంటర్‌ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచారు. మన పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి అయితే ఆయనతో ఐయామ్ ఉత్తమ్ అంటూ పరిచయం చేసుకున్నట్లు వార్త లొచ్చాయి. ఉత్తమ్ కుమార్ రెడ్డిని పవన్ కళ్యాణ్ గుర్తు పట్టడా.. ఒకవేళ పరిచయం లేకున్నా ఆయన్ను రోజు పత్రికల్లో, టివి ల్లో చూస్తూనే ఉంటాడుగా ఆ మాత్రం పోల్చుకోలేడా.. కానీ ఉత్సుకతను ఆపుకోలేకే ఉత్తమ్ ఆయన వద్దకు వెళ్ళి పేరు చెప్పుకుని మరీ పరిచయం చేసుకున్నట్లు అర్థమవుతుంది. కేటీఆర్ కు పవన్ ను పరిచయం చేయడం, పవన్ నేను మంచి స్నేహితులమని కేటీఆర్ చెప్పడం , చాలా ఉత్సాహంగా గవర్నర్ గాను ఇతర నేతలకు పవన్ గురించి గొప్పగా చెప్పడం లాంటివి చేస్తున్నప్పుడు అది ఎట్‌హోం కార్యక్రమమా పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రమోషన్ కోసం చేపట్టిన కార్యక్రమమా అన్న అనుమానం కలిగింది. ఇదంతా ఎందుకు చెపుతున్నానంటే బిజెపి నేతలకు, పవన్ కళ్యాణ్ కు మధ్యన చర్చల కోసం ఎట్‌హోం వేదికైందన్న విమర్శలు చాలానే వచ్చాయి.

అనుకోకుండా జరిగిందో.. కాకతాళీయమో కానీ ఈ ఆగస్టు 15 ఎట్‌హోం కు పవన్ కళ్యాణ్ రావడమే పెద్ద చర్చకు కారణమైంది. గవర్నర్ తనకు ఇష్టులందరినీ ఈ కార్యక్రమానికి ఆహ్వానించవచ్చు. అందులో చర్చించాల్సింది ఏమీ లేదు. కానీ పవన్‌కళ్యాణ్ గవర్నర్‌కు మిత్రుడేమీ కాదు, అలాగే ఈ ఏడు ఆయన కొత్తగా అవార్డులేమీ స్వీకరించలేదు. కొత్త పదవుల్లోకి కూడా రాలేదు. కానీ కొత్తగా రాజ్ భవన్‌లోకి అడుగుపెట్టారు. అదీ గవర్నర్ దగ్గరుండి ఆయన్ను అందరికీ పరిచయం చేశారు. అలాగే అందరు టీ తీసుకునే ప్రదేశంలో కాకుండా ఆయనతో పాటు మరి కొందరితో గవర్నర్ ప్రత్యేకంగా సమావేశమయ్యాడన్న వార్తలొచ్చాయి. ఈ సమావేశానికి గల కారణాలపై ఎవరికి వారు ఊహాగానాలు చేస్తూనే ఉన్నారు. బిజెపి అగ్రనేతల నుంచి కేంద్ర ప్రభుత్వంలోని పెద్దల ద్వారా అందిన సూచన మేరకే గవర్నర్ గారు పవన్ కళ్యాణ్ ను ఎట్‌హోం కు ఆహ్వానించి చర్చలు జరిపారన్న వార్తలు వస్తున్నాయి.

అంటే ఏ హోదాలో పవన్‌కళ్యాణ్ ఎట్‌హోం లో పాల్గొన్నాడన్న దే అన్ని అనుమానాలకు మూల కారణం.

మధ్యవర్తిత్వం మంచిదే...కానీ...మధ్యవర్తిత్వం మంచిదే పైన చెప్పుకున్నట్లు రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న సంక్షోభాన్ని తొలగించడం కోసం ప్రజల ఇబ్బందులను పోగొట్టడం కోసం మధ్యవర్తిత్వం చేయడం మంచిదే కానీ అప్పట్లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గవర్నర్ రాంలాల్ తీరు దేశవ్యాప్తంగా మారు మోగింది. ఆయన రాజ్‌భవన్‌ను కాంగ్రెస్‌పార్టీ కార్యాల యంగా మార్చేసారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. గవర్నర్ గిరీ అంటేనే కేంద్రం చెప్పినట్లు వింటూ రాష్ట్ర ప్రభుత్వాలను ఇరుకున పెట్టే వ్యవస్థగా అప్పట్లో పేరుండేది. అయితే ఇప్పుడు అలాంటి పరిస్థితులేమీ లేవు. గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వాలతో సఖ్యతగానే ఉంటున్నారు. కేంద్రానికి రాష్ట్రానికి మధ్య వారధిగానే ఉంటున్నారు. అభివృద్ధిలో కూడా ఆయన చొరవతీసుకుని సూచన లు,సలహాలు ఇస్తూనే ఉన్నారు. రాష్ట్రాలు విడిపోయాక నెలకొన ఇబ్బందికర పరిస్థితుల్లో ఇద్దరు చంద్రులతోను సంప్రదింపులు జరిపి అనేక సమస్యలకు పరిష్కారాలు కనుగొన్నారు. ఇవన్నీ అభినందించదగ్గ అంశాలే... అయితే ఇప్పు డు బిజెపి కి పవన్ కళ్యాణ్‌కు, చంద్రబాబు నాయుడుకు మధ్యన అభిప్రాయ బేదాలున్నాయి. ఇటీవలి కాలంలో పవన్ బహిరంగంగానే బిజెపి ని, చంద్ర బాబు నాయుడ్ని విమర్శిస్తూ ఉన్నారు. పవన్ స్వరం పెంచితే ఇటు బిజెపి, అటు టిడిపి ఇబ్బందుల్లో పడటం ఖాయం. అందుకే పవన్ ను కొంత మచ్చిక చేసుకునేందుకు బిజెపి కేంద్ర నాయకత్వం గవర్నర్ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తున్నది. ఇదే నిజమైతే గవర్నర్ నర్సింహ్మన్ పార్టీ రాజకీయాల్లో జోక్యం చేసుకున్నట్లే అవుతుంది. ఇలాంటి విషయాలకు రాజ్‌భవన్ వేదికవడం సరైందికాదు. ఆయన పవన్‌తో రాజకీయ అంశాలు చర్చించారు, బిజెపి చెప్పడం తోనే ఇలా జరిగిందన్న ఆరోపణలున్నాయి. ఇవి వాస్తవమా కాదా అన్నది తేలడం కష్టమే.. అయితే అలా కాకుండా ఉంటేనే మంచిది. రాజ్యాంగ పరిరక్షకునిగా గవర్నర్‌కు ఉన్న హోదాను కాపాడుకుంటేనే మంచిది. అలా కాకుండా రాజకీయాలకు తావిస్తే , బిజెపి కూడా గవర్నర్‌లను తన రాజకీయ స్వార్థం కోసం వాడుకుంటే రాష్ట్ర ప్రజలకు మళ్ళీ,మళ్ళీ రాంలాల్ లాంటి వారు గుర్తుకు వస్తూనే ఉంటారు. అలా జరగ కూడదనే ఆశిద్దాం.

ప్రజారాజ్య నిర్మాత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

వెంకటకిషన్ ఇట్యాల 9908198484

- ఆగస్టు 18 , సర్దార్ సర్వాయి పాపన్న జయంతి
- బహుజనులకు అధికారమే లక్షమని చాటిండు
- దొరలపై తిరుగుబాటు చేసి బహుజన రాజ్యాన్ని తెచ్చిండు
- అమ్మకొరకు కుల వృత్తి ప్రజల కోసం పోరుబాట
- మూఢాచారాలపై, కట్టుబాట్లపై కత్తికట్టిండు



ఉత్తర భారతములో శివాజీ విదేశీ శక్తుల నుండి దేశాన్ని కాపాడి సాంప్రదాయ , బూజు పట్టిన వ్యవస్థపై తిరుగుబాటు చేసి నిజమైన స్వరాజ్యాన్ని సాధిస్తున్న సందర్భములో , అదే కాలములో దక్షిణాదిన భూస్వామ్య , బూర్జువా దోపిడి వ్యవస్థపై తిరుగుబాటు చేసి తెలంగాణ గడ్డపై దళిత , బహుజన , మైనార్టీలతో కలిసి బహుజన ప్రజారాజ్యాన్ని నిర్మించిన వాడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ . నిత్యం యుద్ధరంగం లాంటి జీవన్మరణమైన , సాహసోపేతమైన కులవృత్తితో కొట్లాడిన గాని కడుపు నిండని బ్రతుకులు. నిజాయితీగా బ్రతికిన దొరకని ఆత్మగౌరవం. అకారణమైన అణచివేత ,విచ్చలవిడి దోపిడి లాంటి పరిస్థితులు. వీటన్నింటి గురించి ఆలోచించిన ఆత్మాభిమానం గల పాపన్నని అనివార్యంగా తిరుగుబాటు బావుటా ఎత్తిండు. పుట్టిన ఊరి నుండి తాటివనాన్ని వదిలి రాజ్యం దిశగా బహుజనం లోకి దూకేలా చేశాయి. గొర్రెల్ని పశువులని కాసిన పాపన్న స్వంత గెరిల్లా పోరాటాలతో గోల్కొండ కోటపై బహుజన రాజ్యాధికార జెండా ఎగరవేసేలా చేసినయి. సర్వాయి పాపన్న , ధూల్మిట్ట శాసనం ప్రకారం ఆగష్టు 18, 1650 న నేటి జనగాం జిల్లా ఖిలాషాపూర్ గ్రామంలో గౌడ కులంలో జన్మించిండు. పాపన్న తండ్రి చిన్న తనంలోనే చనిపోతే తల్లి సర్వమ్మ అన్నీ తానై గారాబంగా సాదింది. పాపన్న చిన్నతనము నుండే మూఢ సాంప్రదాయాలనీ,కట్టుబాట్లని ఎప్పటికప్పుడు ఎదిరించి స్వేచ్ఛాజీవిగా పెరిగిండు. తల్లి ఒత్తిడి మేరకు గౌడ వృత్తిని స్వీకరించినప్పటికి నాటి సమాజములో జరుగుతున్నా శ్రమదోపిడి ,దొరల, జమీంధారుల, నైజాం సైనికుల అరాచకాలు పాపన్నని తిరుగుబాటుకి ప్రేరేపించినయి. అణగారిన కులాలకి చెందిన సోపతులు చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్లు, దూదేకుల పీరు, కొత్వాల్ మీర్ సాహెబ్ పాపన్న ప్రధాన అనుచరు లు. తల్లి సర్వమ్మ కోరిక మేరకు తాటిచెట్లు ఎక్కి (కలాలి) కల్లుగీయడం కులం పని చేస్తున్నప్పటికి స్నేహితులతో పాపన్న చుట్టూ జరుగుచున్న విషయాల గురించి గంటల తరబడి దోస్తులతో చర్చించే వాడు.వాళ్ళకి తన మార్గం , భవిష్యత్తు కార్యాచరణని వివరించిండు. తన సోపతులతోనే గెరిల్ల సైన్యాన్ని తయారు చేసుకొని తల్లి దగ్గర తెలియకుండా తీసుకున్న డబ్బుతోని సాంప్రదాయ ఆయుధాలు సమకూర్చుకొని మొదట ధనవంతులు ,జమీంధారులపై రహస్య దాడులు చేస్తూ ధనాన్ని సమకూర్చుకొని మెరుగైన ఆయుధాలని సమకూర్చుకుంటూ ,సైన్యాన్ని పెంచుకుంటూ దొరల భూస్వాముల వల్ల బాధలు పడుతున్న వారికి విముక్తి కలిగించి వారికి రక్షణ ,నమ్మకం కలిగించి తన సైన్యములో చేర్చుకున్నడు. ఈ క్రమంలోనే తెలంగాణ లోని అగ్రకుల భూస్వాములు, వ్యాపారుల గడీలపై, కోటలపై దాడి చేయడం ప్రారంభించాడు. ఆ గడీలను కోటలను స్వాధీనం పర్చుకున్నాడు. కోటలలో దాచుకున్న సంపదను బహుజన పేదలకు పంచాడు. బందీలుగా మగ్గుతున్న అణగారిన కులాల వర్గాల ప్రజలను విడిపించాడు. ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషాపూర్ ని రాజధానిగా చేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించిండు. పాపన్న గెరిల్ల సైన్యంతో మొగల్ సైన్యం పై దాడి చేస్తున్నాడని ఔరంగజేబుకు తెలిసింది. అతడు రుస్తుం దిల్ ఖాన్ కు బాధ్యతలు అప్పగించిండు. రుస్తుం దిల్ ఖాన్ యుద్ధానికి ఖాసింఖాన్ ను పంపించిండు.కిలాషాపుర వద్ద ఇరు సైన్యాలు తలపడ్డాయి. ఖాసింఖాన్ ని పాపన్న సంహరించిండు. చివరికి రుస్తుం దిల్ ఖాన్ రంగం లోకి దిగిండు. సుమారు 3 నెలలపాటు యుద్ధం జరిగింది. పాపన్న తన ప్రాణ స్నేహితుడు సర్వన్న ని కోల్పోయిండు. రుస్తుం దిల్ ఖాన్ పాపన్న చేతిలో ఓడిపోయిండు. 1678వరకు తాటికొండ, వేములకొండ లను తన ఆధీనం లోకి తెచ్చుకొని విజయ దుర్గాలను నిర్మించిండు. అతని సామ్రాజ్యం భువనగిరి , కొలనుపాక ,వరంగల్ , జఫర్ ఘడ్ , చేర్యాల్ ,బైరానుపల్లి , కరీంనగర్ ,హుస్నాబాద్,హుజూరాబాద్ మొదలు మెదక్ జిల్లా పాపన్న పేట వరకు మొన్నటి పాత నల్లగొండ , వరంగల్ , కరీంనగర్ మరియు మెదక్ జిల్లాల ప్రాంతాలని పాలించిండు. సర్వాయిపేట కోటతో మొదలుపెట్టి తన అధీనంలోకి వచ్చిన ప్రాంతాల్లో 20 కోటలని నిర్మించిండు. 1700 – 1705 మధ్యకాలంలో ఖిలా షాపురలో మరొక దుర్గం నిర్మించాడు. 1708 ఏప్రిల్ 1 వ తేదీన పాపన్న వరంగల్ కోటని ముట్టడించిండు. పెద్ద మొత్తములో ధనం పాపన్న కి దక్కింది. మొఘలుల ఆధీనములో బంధీలుగా ఉన్న వేలాది మందిని విడుదల చేయడముతో అణగారిన కులాలకి చెందిన వేలాది మంది యువత పాపన్న సైన్యములో చేరింద్రు. దాదాపు 12 వేల సైనికులను సమకూర్చుకొని ఆధునిక ఆయుధాలు , మరఫిరంగుల వాడకములో శిక్షణని పొందిన పాపన్న సైన్యం 1709 లో చివరకు గోల్కొండకోటను స్వాధీనపర్చుకొని 7 నెలలపాటు గోల్కొండ రాజధానిగా పాపన్న పరిపాలన సాగించిండు.చక్కని పాలన సంస్కరణలు ప్రవేశపెట్టిండు. తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకుని 30 సంవత్సరాలు తెలంగాణ గడ్డని పాలించిన పాపన్న. పాపన్న ఆలోచనలకు, విజయాలకు బెదిరిపోయిన దొరలు , మొగలాయి తొత్తులైన భూస్వాములు కుట్రలు పన్ని మూకుమ్మడిగా దాడి చేయడముతో చివరిదాకా పోరాడిన పాపన్న శత్రువు చేతికి చిక్కి మరణించడం ఇష్టం లేక తన కత్తితో పొడుచుకుని మరణించిండు . మొఘలాయి సైన్యం పాపన్న తల తీసి గోల్కొండ కోట ముఖ ద్వారానికి వేలాడదీసింది. ప్రజలచే సర్దార్ సర్వాయి పాపన్న గా ప్రజల రాజుగా పిలుచుకోబడ్డ పాపన్నఒక మామూలు గౌడ కుటుంబం నుండి వచ్చిన వాడు కనుక అతనికి ప్రజల కష్టానష్టాలన్నీ తెలుసు .అందుకే ప్రజల శ్రమని దోపిడి చేసి దాచుకున్న ధనవంతుల , భూస్వాముల ఆస్తులని కొల్లగొట్టి పేద ప్రజలకు పంచిపెట్టి , పేద ప్రజలకు పన్నులు వేయని గొప్ప ప్రజల రాజు పాపన్న. బ్రాహ్మణులకు ప్రత్యేక స్థానం ఇవ్వకుండా , అగ్రహారాలు ,గుడులు కట్టించకుండా సాంప్రదాయ పూజారి వర్గాన్ని నిరాకరించినా ఏకైక రాజు పాపన్న.ఆ స్థానములో బహుజన కులాలకి చెందిన బైండ్ల, ముదిరాజ్ , గౌడ తదితర కులాల వారినే పూజారులుగా నియమించి బహుజన సంస్కృతిని ప్రోత్సహించిండు. హుస్నాబాద్ లో పాపన్న కట్టించిన ఎల్లమ్మ గుడికి ఇప్పటికీ ప్రతి ఏడు పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహించబడుతాయి.తాటికొండ లాంటి ప్రాంతాల్లో వ్యవసాయ అభివద్దికి చెక్ డ్యామ్ లని కట్టించిండు.సర్వాయి పేట ఉదాహరణగా మన్నెపు(మాల) కులస్తులకి సుంకరి వృత్తిని అప్పచెప్పిండు. తెలంగాణ ఉద్యమ ఉపాధ్యాయుడు , ఆకుల భూమన్న గారి మాటల్లో బ్రాహ్మణీయ సంప్రదాయాలను త్రోసి రాజని సామాన్యుల, బహుజనుల సంస్కృతి సాంప్రదాయాలకు పెద్ద పీటవేసి తరతరాల ఛాదసవాదాన్ని దెబ్బగొట్టిన తొలి సంఘ సంస్కర్తగా పేర్కొనడం అతిశయోక్తికాబోదు . ఆనాటికి బ్రాహ్మణీయ భావజాలాన్ని , సాంప్రదాయలను దెబ్బ తీస్తున్న కబీర్, గురునానక్ , సంత్ తుకారాం, నామ్ దేవ్,సంత్ రోహిదాస్ , లాటి వారి సాంఘీక మత తిరుగు బాట్లకు పరాకాష్టగా, కొనసాగింపుగా సర్వాయి పాపన్న సంస్కరణోద్యమాన్ని అర్ధచేసుకోవాలి. వాల్ల భక్తి ఉద్యమ రాజ స్థానాల ఆశ్రయం లేక అనేక పరిమితులకు నెట్టబడిన సందర్భంలో , అన్ని రకాల దోపిడీ పీడనలకు , బ్రాహ్మణీయ భావజాలంతో పాటు రాజ్యాధికార , సామాజిక నిర్ణయాధికారం లేక పోవడం ప్రధాన కారణం అనే అశాన్ని సర్వాయి పాపన్న అర్ధ చేసుకొని ఉంటాడని అంచనా వేసుకోవచ్చును . మత వ్యాప్తికైనా,ఆత్మగౌరవం కోసమైన , రాజకీయ ఆధికార, స్వయం నిర్ణయాధికారం తప్పనిసరి అవసరంగా గుర్తించి ,సామాన్యులకు హక్కులు కావాలంటే వాల్లకు రాజకీయ అధికారం కావాలనే మౌలిక అంశాన్ని సరియైన రీతిలో అర్ధ చేసుకొన్నవాడు పాపన్న.

సర్దార్ సర్వాయి పాపన్న గురించి ఒక్క మాటల్లో చెప్పాలంటే భారత దేశ చరిత్రలో ముఖ్యంగా తెలుగు ప్రాంతములో దళిత బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని మొట్టమొదటిసారిగా నిరూపించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న .

చరిత్రలో ఈరోజు

ఆగస్టు 18

జననాలు

1650: సర్వాయి పాపన్న, గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసినవాడు.

1700: పేష్వా బాజీరావ్ మరాఠా సామ్రాజ్యానికి చెందిన 6వ పేష్వా.

మరణాలు

1227: చెంఘిజ్ ఖాన్, మంగోలియాకి చెందినవాడు.

1945: సుభాష్ చంద్రబోస్, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు.

1953: మహారాణి ఆదిలక్ష్మిదేవమ్మ, మహబూబ్ నగర్ జిల్లాలోని ఒకనాటి గద్వాల సంస్థానాన్ని పాలించిన మహారాణి.

సర్వాయి పాపన్న

సర్వాయి పాపన్న ధూల్మిట్ట శాసనం ప్రకారం ఆగష్టు 18, 1650 నాడు పాపయ్య వరంగల్ జిల్లాలో గౌడ్ కులంలో జన్మించాడు. నైజాం సైనికులు భూమి పన్నుల (రకాలు, శిస్తు) వసూలు విధానం ప్రజలను చాలా హింసాత్మకంగా, ఇబ్బందులకు గురిచేస్తూ పీడించి రకరకల పేర్లతో శిస్తులు వసూలు చేసేవారు. గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యంపై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషా పూర్‌ని రాజధానిగా చేసుకొని, 1675లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు. పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడు. శివాజీ ముస్లింల పాలనా అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణాలో ముస్లింల పాలనా అంతానికి పోరాడారు. 1687 – 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు.

మహారాణి ఆదిలక్ష్మిదేవమ్మ



మహారాణి ఆదిలక్ష్మిదేవమ్మ మహబూబ్ నగర్ జిల్లా లోని ఒకనాటి గద్వాల సంస్థానాన్ని పాలించిన మహారాణి. రాజా చిన సీతారామ భూపాలుని భార్య. ఆయన అనంతరం పాలనచేశారు. 1946 నుండి 1949 వరకు పాలించారు. ఈమె ఈ సంస్థానవు చివరి పాలకురాలు కూడా. నిజాం నవాబును ఎదురించిన వీరవనిత. గద్వాల సంస్థానాన్ని స్వతంత్ర సంస్థానంగా ప్రకటించి పాలించింది. సీతారామభూపాలునికి సంతానం లేకపోవడంచే నిజాం నవాబు మిర్ ఉస్మాన్ అలీఖాన్ తమ రాజ్యంలో గద్వాల సంస్థానాన్ని కలువుకుంటే, రాణి న్యాయ పోరాటం చేసి సంస్థానాన్ని తిరిగి చేజిక్కించుకుంది. సంస్థానంలో సంప్రదాయంగా వస్తున్న సాహిత్య పోషణను కొనసాగిస్తూ, ఎందరో కవులను ఆదరించి గద్వాలకు విద్వద్గద్వాలగా కీర్తి రావడానికి కారకులయ్యారు. ఎంతోమంది కవుల పుస్తకాలను ముద్రింపజేశారు.

నేతాజీ



'నేతాజీ' సుభాష్ చంద్రబోస్ (జనవరి 23, 1897) అతను గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తుంటే బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన మహనీయుడు. ఇతని మరణం పై పలువురు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. బోసు రెండు సార్లు భారత జాతీయ కాంగ్రెస్కు అధ్యక్షుడిగా ఎన్నికైనా గాంధీతో సిద్ధాంత పరమైన అభిప్రాయ భేదాల వలన ఆ పదవికి రాజీనామా చేశాడు. 1939లో రెండవ ప్రపంచ యుద్ధం మొదలైంది. ఆంగ్లేయులను దెబ్బతీయటానికి దీన్ని ఒక సువర్ణవ కాశంగా బోసు భావించాడు. యుద్ధం ప్రారంభం కాగానే అతను ఆంగ్లేయుల పై పోరాడేందుకు కూటమి ఏర్పాటుచేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ మరియు జపాను దేశాలలో పర్యటించాడు. జపాను సహాయంతో భారత యుద్ధ ఖైదీలతో భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేశాడు. జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని సింగపూర్‌లో ఏర్పరచాడు.



చైనా ఫోన్ వినియోగదారులకు కేంద్రం హెచ్చరిక

న్యూఢిల్లీ: చైనా ఫోన్లకు భారత్ లో మంచి గిరాకీ...బ్రాండ్ ఎదైన ఫర్వాలేదు చైనా ఫోన్ ఇవ్వండి అనే వారు పెరిగిపోతున్నారు. ఎందుకంటే తక్కువధరకే ఎక్కువ ఫీచర్లతో చైనా ఫోన్లు ఆట్టుకుంటున్నాయి. యూజ్ అండ్ త్రో తరహాలో ఉండే చైనా ఫోన్లు మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలకు ఎక్కువ ఫీచర్లతో అందుబాటులో ఉండడంతో వాటి పట్ల భారతీయులు విశేషమైన అభిమానం చూపుతున్నారు. అన్ బ్రాండ్ తో పాటు బ్రాండెడ్ చైనా ఫోన్లు కూడా భారతీయ విపణిని ఆక్రమించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కొన్ని ఫోన్ కంపెనీలకు జారీ చేసిన నోటీసులు వినియోగదారులను ఆందోళనలోకి నెట్టేస్తున్నాయి.

దిగ్గజ మొబైల్ సంస్థ యాపిల్ సహా షియోమీ, వివో, ఒప్పో, జియోనీ, శాంసంగ్, మైక్రోమ్యాక్స్ వంటి 21 స్మార్ట్ ఫోన్ సంస్థలకు కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ నోటీసులు జారీ చేసింది. ఆ నోటీసుల్లో ఈ నెల 28 లోవు మీ సంస్థ తయారు చేసిన స్మార్ట్ ఫోన్ వినియోగిస్తున్న వారి సమాచార భద్రతకు మీరు తీసుకుంటున్న చర్యలను వెల్లడించాలి అని పేర్కొంది. నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్టు తేలితే కఠిన చర్యలు తప్పవని నోటీసుల్లో స్పష్టం చేశారు. కాగా, చైనా ఫోన్ల కంపెనీలో తమ ఫోన్లలోని కాంటాక్ట్స్ వివరాలను లీక్ చేస్తున్నాయని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సమీక్షా సమావేశం నిర్వహించిన కేంద్ర ప్రభుత్వం ఈ నోటీసులు జారీ చేసింది. కాగా, డోక్లాం సమస్య నేపథ్యంలో ఈ నిర్ణయం మరింత ఆసక్తి రేవుతోంది.



17-8-2017 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	31,187.25
గరిష్ఠం	31,494.61
కనిష్ఠం	31,121.63
ముగింపు	**31,795.46**
మార్పు (పా)	24.57
మార్పు (శా)	0.06

నిఫ్టీ	
ఆరంభం	9,945.55
గరిష్ఠం	9,947.80
కనిష్ఠం	9,883.75
ముగింపు	**9,904.15**
మార్పు (పా)	6.85
మార్పు (శా)	0.07

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,282.26	+9.39	+0.09
S&P BSE SENSEX Next 50	33,447.79	-92.70	-0.28
S&P BSE 100	10,276.54	+3.32	+0.03
S&P BSE MidCap	15,228.52	-53.82	-0.35

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
ABAN	185.05	+22.20	+13.63
GMRINFRA	18.60	+2.20	+13.41
GSFC	136.90	+10.60	+8.39
INTELLECT	111.85	+8.65	+8.38
BEML	1859.85	+142.50	+8.30

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
APOLLOHOSP	1100.30	-58.85	-5.08
UNITECH	7.73	-0.32	-3.98
AJANTPHARM	1213.55	-37.65	-3.01
CENTRALBK	72.45	-2.20	-2.95
RELIGARE	67.75	-2.00	-2.87

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
PAPERPROD	236.10	103.80	4495636
BEML	1859.85	76.68	413570
SPICEJET	131.80	62.87	4763915
VEDL	303.80	56.86	1858934
INFY	1021.15	53.97	532195

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	**63.7382**	యూరో	**75.2876**
యన్	**57.6300**	పౌండ్	**83.1465**

2018లో 30 లక్షల ఉద్యోగాలివ్వనున్న టెలికం

● రోజురోజుకూ పెరుగుతున్న స్మార్ట్‌ఫోన్ల వాడకం ● ఇండస్ట్రీలో తగ్గుతున్న నిపుణుల సంఖ్య ● నైపుణ్యముంటే ఉపాధి అవకాశాలకు కొదవ లేదంటున్న విశ్లేషకులు ● వచ్చే రెండేళ్లూ టెలికం రంగంలో ఉద్యోగ సృష్టి ● మరో నాలుగేళ్లలో 8.70 లక్షల కొత్త ఉద్యోగాలకు అవకాశాలు



న్యూఢిల్లీ: ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్ యుగం నడుస్తోంది. సినిమా టికెట్లు బుక్ చేసుకోవాలన్నా, ఏవైనా వస్తువులు కొని డబ్బులు చెల్లించాలన్నా, డబ్బులు బదిలీ చేయాలన్నా అంతా స్మార్ట్‌ఫోన్‌ను విరివిగా వాడేస్తున్నారు. ప్రస్తుత కాలంలో స్మార్ట్‌ఫోన్ లేని వారి సంఖ్య తక్కువగానే ఉంది. దీంతో టెలికాం రంగంలో వచ్చే ఏడాది కొత్త ఉద్యోగావకాశాలు భారీగా పెరిగే అవకాశాలు ఉన్నాయని ఓ సర్వే తెలిపింది. వచ్చే ఏడాది 30 లక్షల ఉద్యోగావకాశాలు వస్తాయని చెప్పింది. ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్లలో వినియోగదారులు డేటాను అధికంగా వాడుతున్న విషయం తెలిసిందే. 4జీ టెక్నాలజీ ఆవిష్కరణ, కొత్త ఆపరేటర్లు మార్కెట్లోకి రావడం, డిజిటల్ వాలెట్ల ప్రవేశం, స్మార్ట్‌ఫోన్‌లు విరివిగా ఉపయోగిస్తుండడంతో టెక్నాలజీకి విపరీతమైన డిమాండ్ వచ్చింది.

దీంతో ఈ రంగంలో కొత్త ఉద్యోగావకాశాలు ఏర్పడుతున్నాయని అసోచామ్-కేపీఎంజీ సంయుక్త అధ్యయనం స్పష్టం చేసింది. రానున్న రోజుల్లో 5జీ రావడం, ఎం2ఎం, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీ గురించి అందరికీ అవగాహన ఏర్పడుతుండడంతో 2021 నాటికి వీటిలో కూడా 8,70,000 ఉద్యోగాలు వస్తాయని సర్వే నివేదికలో పేర్కొన్నారు. టెక్నాలజీకి తగ్గ నైపుణ్యాలు సంపాదించిన వారు ఇన్‌ఫ్రా సైబర్ భద్రత నిపుణులుగా రాణించవచ్చని వీరికి ఉద్యోగావకాశాలు మెండుగా ఉంటాయని సర్వే చెబుతోంది.

అప్లికేషన్ డెవలపర్లు, సేల్స్ ఎగ్జిక్యూటివ్లు, హ్యాండ్సెట్ టెక్నీషియన్స్ వంటి విభాగాల్లో నైపుణ్యాలు ఉన్న వారి అవసరం అధికంగా ఉంటుందట. ప్రస్తుత టెక్నాలజీలో పనిచేస్తున్న వారు మారుతోన్న టెక్నాలజీని అందివుచ్చుకోవాల్సిందేనని సర్వేలో పేర్కొన్నారు. టెలికాం రంగంలో అవసరమయ్యే నైపుణ్యాలతో పాటు అందులో ఉన్న డిమాండ్ కోసం టెలికాం సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ను ఏర్పాటు చేశారని చెప్పారు. వినియోగదారుల పరంగా సమ్మేళన వార్షిక వృద్ధి రేటులో ఈ రంగం 19.6 శాతం వృద్ధిని నమోదుచేయగా, రెవెన్యూ పరంగా గత కొన్నేళ్లలో ఈ వృద్ధి 7.07 శాతంగా ఉంది.

ఆఫర్ల వాన కురిపిస్తున్న పేమెంట్ పోర్టళ్లు: న్యూఢిల్లీ: రిలయన్స్ జియో వినియోగదారులు రీచార్జ్ బాట పడుతుండడంతో పేమెంట్ పోర్టళ్లు ముందుకొచ్చాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే పనిలో పడ్డాయి. ఫలితంగా వినియోదారులకు బంపర్ ఆఫర్లు ప్రకటించాయి. జియో రీచార్జ్‌పై క్యాష్‌బ్యాక్ ఆఫర్లు ప్రకటిస్తూ ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఏయే సంస్థలు ఎటువంటి ఆఫర్‌ను ప్రకటించాయంటే..

పేటీఎంలో రూ.300 అంతకంటే ఎక్కువ మొత్తంలో రీచార్జ్ చేసుకుంటే రూ.76 క్యాష్ బ్యాక్ ప్రకటించింది. అయితే ఇందుకోసం పేటీఎంజియో ప్రోమో కోడ్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది. రీచార్జ్ చేసుకున్న 24 గంటల తర్వాత క్యాష్‌బ్యాక్ పేటీఎం వ్యాలెట్‌లో జమ అవుతుంది. ఫోన్‌పే ద్వారా అయితే ఎటువంటి ప్రోమో కోడ్ ఉపయోగించకుండానే రూ.300 ఆపై మొత్తాలలోని రీచార్జ్‌లపై రూ.75 క్యాష్‌బ్యాక్ పొందవచ్చు. ఈనెల 21 వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉంది.

మొబిక్విక్‌లో జియోఎంబీకే ప్రోమో కోడ్‌తో రూ.399 రీచార్జ్ చేసుకుంటే రూ.59 క్యాష్ బ్యాక్ పొందవచ్చు. మొబిక్విక్‌లో తొలిసారి రీచార్జ్ చేసుకుంటున్నవారు న్యూజియో కోడ్‌ను ఉపయోగించడం ద్వారా రూ.159 క్యాష్ బ్యాక్ పొందవచ్చు. అమెజాన్ పే అయితే రూ.99 క్యాష్‌బ్యాక్ అందిస్తోంది. ఈ ఆఫర్ ఈనెల 19 వరకే ఉండగా ఆ తర్వాతి రీచార్జ్‌లపై నవంబరు 30 వరకు రూ.20 చొప్పున వినియోగదారులు క్యాష్‌బ్యాక్ పొందవచ్చు.

బంగారం ఎగుమతులపై కేంద్రం నిషేధం

ప్రభావం ఉండబోదన్న ఎగుమతిదారులు



న్యూఢిల్లీ: 22 క్యారెట్ల కంటే ఎక్కువ స్వచ్ఛత కలిగిన బంగారు ఆభరణాలు, ఇతర రూపంలో ఉన్న బంగారం ఎగుమతులపై కేంద్రం తాజాగా నిషేధం విధించింది. 8 నుంచి 22 క్యారెట్ల లోవు స్వచ్ఛత కలిగిన బంగారాన్ని మాత్రమే ఎగుమతి చేసేందుకు అనుమతి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఆంక్షలకు అనుగుణంగా ఎగుమతులు చేసే వారికి మాత్రమే ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు అందుతాయని స్పష్టం చేసింది. ప్రభుత్వ నిర్ణయంపై కొందరు పెదవి విరుస్తున్నారు. విదేశీ వాణిజ్య విధానాన్ని (2015-20) సవరించి అమలు పరచడం అయ్యే పనికాదని పేర్కొంటున్నారు. బంగారం ప్రధాన దిగుమతిదారుగా ఉన్న భారత్‌లో ఇది అమలయ్యేది అంతంత మాత్రమేనని తేల్చి చెబుతున్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల వ్యాపారులు 22 క్యారెట్ల కంటే ఎక్కువ ఉన్న స్వచ్ఛత ఉన్న బంగారాన్ని దిగుమతి చేసుకునే అవకాశం లేదని చెబుతున్నారు. మరోవైపు ప్రభుత్వ నిర్ణయంతో ఎగుమతి, దిగుమతులపై పెద్దగా ప్రభావమేమీ ఉండదని భారత ఎగుమతిదారుల సమాఖ్య పేర్కొంది. కాగా, ఉత్తర కొరియా నుంచి పెద్ద ఎత్తున బంగారం దిగుమతులు పెరగడంతో దేశంలోని ఆభరణాల వ్యాపారులు ఆందోళన చేస్తున్న సమయంలో ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

మరింత పెరిగిన బంగారం ధర: బంగారం ధర మళ్లీ పైపైకి వెళుతోంది. ఈ రోజు 10 గ్రాముల పసిడి ధర మరో రూ. 300 పెరిగి రూ. 30,000 మార్కును దాటి రూ. 30,050గా నమోదైంది. మరోవైపు వెండి ధర కూడా బంగారం బాటలోనే పయనించింది. గురువారం నాడు మార్కెట్లో కిలో బంగారం ధర రూ. 900 పెరిగి, 40,000 మార్కును దాటి రూ. 40, 200గా నమోదైంది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీ దారుల నుంచి డిమాండ్ పెరగడంతో వెండి ధర భారీగా పెరిగిందని విశ్లేషకులు చెబుతున్నారు. పసిడి ధర అంతర్జాతీయంగా 0.43 శాతం పెరిగి సింగపూర్ మార్కెట్లో ఔన్సు ధర 1,288.30 అమెరికన్ డాలర్లుగా నమోదైంది.

ఇండియన్ ఆర్మీకి ఆరు ఫైటర్ హెలికాప్టర్లు



న్యూఢిలీ:ఇండియన్ ఆర్మీ కోసం రూ. 4,168 కోట్ల వ్యయంతో అదనంగా 6 బోయింగ్ కో అపాచీ అటాక్ హెలీకాప్టర్ల కొనుగోలుకు సంబంధించిన ప్రతిపాదనకు డిఫెన్స్ అక్విజేషన్ కౌన్సిల్ గురువారం అనుమతినిచ్చింది. ఎహెచ్ -64 ఇ అపాచీ హెలీకాప్టర్లు స్పేర్స్, ట్రైనింగ్‌తో పాటు అందించనున్నారు. 2015లో బోయింగ్ నుంచి 22 అపాచీ, చినాక్ హెలీకాప్టర్ల కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చింది. వీటికి తోడు డిఎసి రెండు సెట్ల గ్యాస్ టర్బయిన్లను ఉక్రెయిన్ నుంచి, రష్యాలో రూపొందించిన రెండు గ్రిగోరోవిచ్ క్లాస్ షిప్ప్ కొనుగోలుకు సంబంధించిన ప్రతిపాదనకు డిఎసి అనుమతినిచ్చింది. వీటి వ్యయం రూ. 490 కోట్లు కానుంది.

తెలంగాణ పోలీస్‌తో హీరో మోటో భాగస్వామ్యం



హైదరాబాద్: ప్రపంచంలో అతిపెద్ద ద్విచక్రవాహన తయారీదారు హీరో మోటోకార్ప్ లిమిటెడ్ గురువారం 150కు పైగా నూతన హీరో స్కూటర్లను తెలంగాణా పోలీస్‌శాఖకు చెందిన మహిళా పోలీస్ అధికారులకు అందజేసింది. మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన షీ టీంల సభ్యులైన మహిళా పోలీస్ అధికారులకు ఈ హీరో స్కూటర్లను అందజేశారు. నగరంలో మహిళల భద్రతకు పూర్తి భరోసా కల్పించేందుకు షీ టీం ఏర్పాటైంది. ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నతాధికారులు, హీరో మోటోకార్ప్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో మోటోకార్ప్ సీఐఓ అండ్ హెడ్ - సీఎస్ఆర్ విజయ్‌సేథీ మాట్లాడుతూ మార్కెట్లలో అగ్రగామిగా ఉండటంతో పాటు హీరో మోటోకార్ప్ రోడ్డు భద్రత, మహిళా సాధికారితను ప్రోత్సహిస్తుందన్నారు.

అత్యాధునిక 4జి స్మార్ట్ ఫోన్‌ను ఆవిష్కరించిన స్వైప్



హైదరాబాద్: ప్రముఖ ఫోన్ ఉత్పత్తుల సంస్థ స్వైప్ తాజాగా ఎలైట్ 4జి స్మార్ట్ ఫోన్‌ను ఆవిష్కరించింది. దేశంలోని యువతను ఆకట్టుకునేలా ఈ ఫోన్‌ను రూపొందించినట్లు స్వైప్ వెల్లడించింది.1 జిబి ర్యామ్‌తో కూడిన ఈ ఫోన్ ధర రూ. 3,999గా స్వైప్ పేర్కొంది. ఈ ఫోన్‌కు గొరిల్లా గ్లాస్‌ను అమర్చారు. ఈ ఎలైట్ 4జి ఫోన్ బ్లాక్, గ్రే, గోల్డ్ కలర్‌లలో లభ్యంకానుంది. దీనిని వినియోగించేవారికి అద్భుతమైన అనుభూతి కలుగుతుందని సంస్థ తెలిపింది. అత్యద్భుతమైన డిజైన్‌తో దీనిని రూపొందించినట్లు సంస్థ పేర్కొంది.

పొదుపుపై వడ్డీ రేటు తగ్గించిన ఎస్ బ్యాంక్

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ బ్యాంకుల బాటలో ప్రైవేటు బ్యాంకులు నడుస్తున్నాయి. ప్రభుత్వ బ్యాంకులు వడ్డీని తగ్గించిన కొన్ని రోజులకే ప్రైవేటు రంగ బ్యాంకులు కూడా వడ్డీలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంటున్నాయి. తాజాగా 'ఎస్' బ్యాంకు లక్ష రూపాయలలోవు డిపాజిట్లపై వడ్డీని ఐదు శాతానికి పరిమితం చేసింది. రూ. లక్ష నుంచి రూ.కోటి వరకు 6 శాతం వడ్డీ కొనసాగుతుందని పేర్కొంది. కోటి రూపాయల పైబడిన డిపాజిట్లను 6.25 శాతానికి తగ్గించినట్టు ప్రకటించింది. వచ్చే నెల 1 నుంచి తగ్గించిన వడ్డీరేట్లు అమల్లోకి వస్తాయని తెలిపింది.

నోకియా 8 ధర రూ. 45 వేలు

న్యూఢిల్లీ: లండన్ వేదికగా జరిగిన ఓ కార్యక్రమంలో స్మార్ట్ ఫోన్ అభిమానులు ఎదురు చూస్తున్న తమ కొత్త ఫోన్ నోకియా 8ను హెచ్ఎండీ గ్లోబల్ విడుదల చేసింది. త్వరలో ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి రానున్న శాంసంగ్ గెలాక్సీ నోట్ 8, ఐఫోన్ 8 మోడల్స్ కు గట్టి పోటీ ఇస్తుందని టెలికం వర్గాలు అంచనా వేస్తున్న ఈ ఫోన్ అక్టోబర్ లో ఇండియాకు రానుంది. దీని ధర రూ. 45 వేల వరకూ ఉంటుంది. ఇక దీని ఫీచర్ల విషయానికి వస్తే, ముందు, వెనుక 13 ఎంపీ కెమెరాలు ఫోన్ ను ఆకర్షణీయం చేశాయి. 4 జీబీ ర్యామ్, 64 జీబీ ఇంటర్నల్ మెమొరీ, 5.3 అంగుళాల డిస్ ప్లే, నోగట్ ఆపరేటింగ్ సిస్టమ్, 3090 ఎంఏహెచ్ బ్యాటరీ వంటి సదుపాయాలున్నాయి.

సరికొత్త ఆడి ఏ6 కారు ఆవిష్కరణ



ముంబై: జర్మన్‌కు చెందిన ప్రముఖ కార్ల ఉత్పత్తుల సంస్థ ఆడి తాజాగా ఆడి ఎ6 డిజైన్ అడిషన్‌ను ఆవిష్కరించింది. ఈ నూతన కార్‌లో మరిన్ని నూతన ఫీచర్లను జత చేర్చింది. ఆడీ స్మార్ట్ ఫోన్ ఇంటర్‌ఫేస్, రేస్ సీట్ ఎంటర్‌టైన్‌మెంట్, ఆడి లోగోతో కూడిన డోర్ పుడెల్ ప్రొజెక్షన్ ల్యాంప్స్ తదితర నూతన హంగులను ఈ కారులో పొందుపరిచింది. ఈ కారువిలువ రూ. 65, 78,000 గా సంస్థ ప్రకటించింది. ఆడి ఏ6 కారు ఆవిష్కరణకు ముందే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుపొందింది. భారత్ లో ఆడి ప్రవేశించి 10 సంవత్సరాలు పూర్తిచేసుకుంది. ఈ సందర్భంగా నూతన కారును ఆవిష్కరించినట్లు సంస్థ తెలిపింది.

టూ వీలర్ సెక్యూరిటైజేషన్ లావాదేవీలను పూర్తి చేసిన హోమ్ క్రెడిట్స్

గురుగావ్: అగ్రగామి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ(ఎన్‌బిఎఫ్‌సి) హోమ్ క్రెడిట్స్ తాజాగా టూవీలర్ లోన్ సెక్యూరిటైజేషన్ లావాదేవీలను పూర్తి చేయడంతోపాటు వీటిని ద్వారా 413 మిలియన్లు సమకూరినట్లు వెల్లడించింది. తొలిసారిగా ఇటువంటి ప్రక్రియ పూర్తిచేసినట్లు హోమ్ క్రెడిట్స్ వెల్లడించింది. ట్రాన్జాక్షన్‌లో భాగంగా ఈ ఇష్యూను డిసిబి బ్యాంక్, ఐఎఫ్ఎంఆర్ సబ్‌స్క్రైబ్ చేశాయి. ఈ సందర్భంగా హోమ్ క్రెడిట్స్ చీఫ్ ఫైనాన్షియల్ అధికారి మరియుస్జ్ మాట్లాడుతూ భవిష్యత్‌లో మేము చేపట్టబోయే లావాదేవీలకు ఇది నాందిలాంటిదని పేర్కొన్నారు.

గణేశ్ చతుర్థి సందర్భంగా డెల్ ఆఫర్లు

న్యూఢిల్లీ: వినాయక చవితి సందర్భంగా భారత్‌లోని ఖాతాదారులకు డెల్ అదరగొట్టే ఆఫర్లను ప్రకటించింది. డెల్ పీసీలు, డెస్క్ టాప్‌లపై ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నట్లు ప్రకటించింది. ఈ ఆఫర్లు ఆగస్టు 18 నుంచి 29 వరకూ ఉంటాయని సంస్థ తెలిపింది. రూ. 499 చెల్లింపుతో రూ. 2,000 విలువ చేసే టైటాన్ లేదా బుక్ మై షో, యాత్ర షాపింగ్ వోచర్లను గెలుచుకునే అవకాశం కల్పిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. అలాగే బజాజ్ ఫైనాన్స్ ద్వారా జీరో పర్సంట్ వడ్డీతో లోన్ సదుపాయం కల్పిస్తున్నట్లు ప్రకటించింది.

రూ. 2.5 లక్షలిస్తే రాజకీయ నాయకుడిగా మారుస్తారట

ఎగబడిన ఎంబీఏలు, ఐఐటీయన్లు

న్యూఢిల్లీ: రాజకీయాల్లోకి ప్రవేశించి రాణించాలని భావించే వారి కోసం ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ డొమొక్రెటిక్ లీడర్ షిప్(ఐఐడీపీఎల్) ఓ ప్రత్యేక కోర్సును 'పోస్టు గ్రాడ్యుయేషన్ ఇన్ పొలిటికల్ లీడర్ షిప్' పేరిట ప్రారంభించింది. ఈ కోర్సులో చేరేందుకు రూ. 2.5 లక్షలు చెల్లించాలని, 9 నెలల్లో కోర్సు పూర్తవుతుందని, ఆపై ఉత్తమ నేతగా ఎదగవచ్చని ప్రచారం చేసింది. ఇండియాలోనే ఈ తరహా కాలేజీల్లో ఇదే మొదటిదని ఆర్ఎస్ఎస్ తెలిపింది. ఇక తొలి బ్యాచ్ క్లాసులు బుధవారం నాడు ప్రారంభం కాగా, ఎంబీఏ చదివిన వారు, ఐఐటీయన్లు సహా 32 మంది చేరారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, బీహార్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల యువకులు తొలి బ్యాచ్ శిక్షణ తీసుకుంటున్నారు. హైదరాబాద్ కు చెందిన ప్రవీణ్ చంద్ర అనే రాజకీయ నేపథ్యమున్న కుటుంబానికి చెందిన వ్యక్తి, తన వారసత్వాన్ని కొనసాగించేందుకు అవసరమైన శిక్షణ కోసం ఇక్కడ చేరాడు.

ఎల్ఈడి బ్యాటెన్‌పై ఓరియంట్ ఎలక్ట్రిక్ దృష్టి



న్యూఢిల్లీ: సికె బిర్లా గ్రూప్‌కు చెందినా ఓరియంట్ ఎలక్ట్రిక్ తన ఎల్ఈడి పోర్ట్ ఫోలియోను ఎల్ఈడి బ్యాటేన్స్ ఉత్పత్తుల వైపునకు మళ్ళించింది. ప్రస్తుతం మనం ఉపయోగిస్తున్న సాధారణ ట్యూబ్ లైట్లతో పోలిస్తే ఈ ఎల్ఈడి బ్యాటేన్స్ ఉపయోగం వల్ల 80% విద్యుత్ ఆదా అవుతుంది. కొత్తగా రానున్న ఈ ఎల్ఈడి బ్యాటేన్స్‌లో అత్యంత కాంతివంతమైన హై ల్యూమెన్ పరిజ్ఞాన్ని ఉపయోగిస్తుండడం వల్ల ఇబ్బందిపెట్టే చౌకులు, స్టార్టర్‌ల అవసరం వీటికి ఉండదు. అంతేగాక ఎంతో సన్నగా నాజూగ్గా చూడడానికి అందంగా కూడా ఉంటాయి. మనం ఇళ్ళలో, వ్యాపార సంస్థలలో ఉపయోగిస్తున్న సాంప్రదాయిక ట్యూబ్ లైట్ల స్థానంలో ఈ ఎల్ఈడి బ్యాటేన్స్‌ను రీప్లేస్ చేయడం చాలా తేలికని సంస్థ పేర్కొంది.

క్రికెటర్స్ బాటలో కబడ్డీ స్టార్స్



న్యూఢిల్లీ: ప్రముఖ క్రికటర్లు రవీంద్ర జడేజా, హార్దిక్ పాండ్యా, సురేష్ రైనా స్టయిల్స్‌ను అనుసరిస్తూ ప్రోకబడ్డీ స్టార్స్ అనూప్ కుమార్, రాకేష్ సర్వాల్ మొదలైనవారు ప్రొకబడ్డీ లీగ్ సీజన్5లో కొత్త ట్రెండ్ సృష్టించారు. బ్రేక్ ది బియర్డ్ ఛాలెంజ్ ఫీవర్‌లో వీరంతా తమ గెడ్డాలను స్టయిలిష్‌గా తీర్చిదిద్దుకున్నారు. అలాగే ప్రొకబడ్డీలో కొత్తగా చేరిన ఉమేష్ మాత్రే, రోహిత్ కుమార్ చౌదరి, ధర్మరాజ్ చర్లతన్ రవికుమార్‌లు తమ గెడ్డాలను పెంచారు. కబడ్డీ ఆటగాడు అనూప్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రికెటర్ల మాదిరిగానే కబడ్డీ ఆటగాళ్లు కూడా చక్కని ఆహార్యంతో ఆటకు కొత్త హంగులను తీసుకువచ్చారని పేర్కొన్నాడు.

జీవించేందుకు అత్యంత అనువైన నగరంగా మెల్‌బోర్న్

న్యూఢిల్లీ: ఎకనామిస్ట్ ఇంటలిజెన్స్ యూనిట్స్ యాన్యువల్ లివబులిటీ ఇండెక్స్‌లో వరుసగా ఏడవసారి మెల్ బోర్న్ జీవించేందుకు అత్యంత అనువైన నగరంగా ఎన్నికైంది. 140 నగరాల జాబితాగల ఈ సూచీలో మెల్‌బోర్న్ మరోమారు ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సూచీ 2006లో ప్రారంభమైంది. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ అటు సాంస్కృతిరంగంలోనూ, క్రీడా రంగంలోనూ అత్యుత్తమ స్థానంలో ఉంది. మెల్‌బోర్న్‌లోని ప్రజల జీవన ప్రమాణాలు అత్యుత్తమంగా ఉన్నాయని ఈ సూచీ వెల్లడించింది.

ప్రమాద ఘంటికలు మోగిస్తున్న విటమిన్ డి లోపం




హైదరాబాద్: దేశంలో విటమిన్ డి లోపం కారణంగా బాధపడుతున్న వారి సంఖ్య పెరిగిపోతున్నదని ప్రముఖ అమెరికన్ ఎండోక్రినాలజిస్ట్, విటమిన్ డి థెరపీలో గ్లోబల్ అథారిటీ ప్రముఖులు, డాక్టర్ బ్రూస్ హోలిస్ హెచ్చరించారు. విటమిన్ డి లోపం కారణంగా రికెట్స్, ఆస్టియోపోరోసిస్, కార్డియోవాస్క్యులర్ డీసీజెస్, డయాబెటీస్, కాన్సర్ తదితర ప్రాణాంతక వ్యాధులకు దారి తీస్తోందని తెలిపారు. రీసెంట్ అడ్వాన్స్ మెంట్స్ ఇన్ విటమిన్ డి థెరపీ అనే అంశంపై జరిగిన సదస్సులో డాక్టర్ బ్రూస్ ఈ వివరాలను వెల్లడించారు.

భారత విద్యా వ్యవస్థపై ఫిక్కీ నివేదిక

హైదరాబాద్: దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 71 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా దేశంలోని విద్యావ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లపై వివరాలను ప్రముఖ ఫిక్కీ సంస్థ వెల్లడించింది.గడచిన 71 సంవత్సరాల్లో ప్రభుత్వం విద్యావ్యవస్థపై నిధుల కేటాయింపును 75శాతానికి పెంచినట్లు నివేదికలో వెల్లడించింది. ఈ సందర్భంగా ఫిక్కీ చైర్మన్ ప్రతిభా జైన్ మాట్లాడుతూ దేశాభివృద్ధికి విద్యావ్యవస్థ వెన్నెముక వంటిది. 21వ శతాబ్ధంలో దేశంలో ఆర్థికాభివృద్ధి తగిన స్థాయిలో వృద్ధి చెందడంతో విద్యావ్యవస్థకు ప్రోత్సాహం అందిందని ఫిక్కీ పేర్కొంది.

ఎరిక్సన్‌లో 25 వేల మంది ఉద్యోగులపై వేటు



న్యూఢిల్లీ: ఇటీవల కంపెనీలు భారీ ఎత్తున్న ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి. టెక్నాలజీ కంపెనీల్లో చూసిన ఉద్యోగాల కోతను తాజాగా అంతర్జాతీయ మొబైల్ టెలికాం కంపెనీలోనూ కూడా చూడబోతున్నాం. మొబైల్ టెలికాం గేర్ మేకర్ ఎరిక్సన్, సుమారు 25వేల మంది ఉద్యోగులపై వేటు వేయబోతుంది. సేవింగ్స్ ప్రోగ్రామ్‌లో భాగంగా స్వీడన్‌కు బయట ఈ ఉద్యోగాల కోతను చేపట్టబోతున్నట్టు కంపెనీకి చెందిన వర్గాలు చెప్పాయి. ఈ విషయాన్ని స్వీడిష్ డైలీ ఒకటి రిపోర్టు చేసింది. ముఖ్యంగా సర్వీసు డెలివరీలో ఈ ఉద్యోగాల కోత ఉండబోతుంది.

రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌లలో దీని ప్రభావం తక్కువగా ఉండబోతుంది. చైనాకు చెందిన హువాయి, ఫిన్లాండ్‌కు చెందిన నోకియా నుంచి పెద్ద ఎత్తున పోటీ పెరగడంతోపాటు మార్కెట్లు ఆశాజనకంగా లేకపోవడం, తర్వాతి తరం 5జీ టెక్నాలజీపై టెలికాం కంపెనీలు తక్కువగా ఖర్చు చేయడం వంటి కారణాలతో ఎరిక్సన్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. అయితే ఏయే దేశాల్లోని ఉద్యోగులపై వేటు వేస్తారన్నది ఇంకా తెలియరాలేదు. మీడియా ఆపరేషన్లు కూడా ఈ కోతలో భాగమై ఉన్నాయా? లేదా? అన్నది ఇంకా స్పష్టత లేదు. కాగా, ఎరిక్సన్‌లో ప్రపంచవ్యాప్తంగా మొత్తం 1.09 లక్షల మంది ఉద్యోగులున్నారు.

క్యాన్సర్ వ్యాధిపై పోరాటంలో కొత్త ఆశ



విజయవాడ: క్యాన్సర్ అవయవాలను, కణజాలాన్ని దెబ్బతీసే ఈ వ్యాధి. మొదట్లో ఏమాత్రం పైకి కనపడకుండా శరీరంలోకి చొరబడి ప్రాణాంతక కణాలను, కణుతులను అభివృద్ధి చేస్తుంది. మొదట్లోనే దీనిని కనిపెట్టటం ఒక పెద్ద సవాల్. అయితే బయటపడిన తర్వాత, రోగులు ఆ వ్యాధి సోకిన విషయాన్ని అంగీకరించలేక, ప్రత్యామ్నాయలను వెతకటంలో కాలాన్ని వృథా చేస్తారు. దీనితో శస్త్రచికిత్స, మందులు, రేడియో-కెమోథెరపీ కాంబినేషన్ తప్పనిసరి అవుతాయి. అయితే ఈ వ్యాధి తీవ్ర దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్న రోగులకు ఒక ఆశాకిరణం గోచరిస్తోంది. దెబ్బతిన్న కణాలను పెద్దవిగా చూడటానికి, అతిసూక్ష్మ, సునిశిత పరికరాల ద్వారా శరీరంలో ఉన్న వ్యాధి కణాలవద్దకు చేరటానికి రోబోటిక్ సర్జరీ పద్ధతులవలన వీలు కలుగుతుంది. తద్వారా ఈ చికిత్సలో పురోగతికి తోడ్పాటు అందుతుంది.

కాకినాడ మునిసిపల్ ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

కాకినాడ, మేజర్‌న్యూస్ : వచ్చే 2019 సాధారణ ఎన్నికలకు ప్రస్తుతంజరిగే నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల పోరు రెఫరాండంగా భావిస్తూ టీడీపీ, వైసీపీలు రంగంలోకి దిగగా ఈ పార్టీలకు కాకినాడ మున్సిపల్ ఎన్నికలు కూడా ఇదే తరహా సవాల్ విసురబోతోంది. నంద్యాలలో ఉపఎన్నికల వేడి ముగిసేలోపే కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల హడావుడి మొదలు కానుంది. ఇప్పటికే బీఫార్మ్ ప్రక్రియ పూర్తవడంతో అభ్యర్థులంతా ప్రచారానికి సిద్ధమవుతున్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ పొత్తు కొనసాగుతుండగా, వైసీపీ మాత్రం ఒంటరిగా పోటీ చేస్తోంది. కాంగ్రెస్ కూడా ఎన్నికల బరిలో ఉండటంతో పోరు రసవత్తరంగా మారనుంది. ఇదిలా ఉండగా ఈ ఎన్నికల నిర్వాహణపై నేడు హైకోర్టు కీలక తీర్పు వెలవరించనుంది. మొత్తం 48 డివిజన్లకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కొందరు కోర్టును ఆశ్రయించడంతో కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు వివాదాస్పదమయ్యాయి. కోర్టు తీర్పును బట్టి ఎన్నికలు ఉంటాయా? వాయిదా పడతాయా? అన్నది మొన్నటి వరకు సస్పెన్స్‌గా ఉండేది. కానీ ఈ ఎన్నికలకు రాష్ట్ర హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఇక మరో మినీ పోరుకు తెరలేచిందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. అటు ఎన్నికల సంఘం మాత్రం ఎన్నికల నిర్వాహణకు కావాల్సిన ఏర్పాట్లను చకచకా పూర్తి చేస్తోంది. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ తన మిత్రపక్షం బీజేపీకి 9 డివిజన్లు ఇచ్చింది. మిగిలిన 39డివిజన్లలో ఆ పార్టీ అభ్యర్థులు నామినేషన్ వేశారు. ఇక వైసీపీ నుంచి 48మంది బరిలో ఉన్నారు. అయితే మేయర్ అభ్యర్థి ఎవరనేది అటు టీడీపీ గానీ, ఇటు వైసీపీ గానీ ఇంకా ప్రకటించలేదు. టీడీపీలో ముగ్గురు, వైసీపీలో ఇద్దరు మేయర్ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. నంద్యాల ఉపఎన్నికలు ఎంత ప్రతిష్టాత్మకమో, కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు కూడా టీడీపీ, వైసీపీలకు అంతే ప్రతిష్టాత్మకం. టీడీపీ తరపున జిల్లా మంత్రి యనమల రామకృష్ణుడు, హోంమంత్రి చినరాజప్ప వ్యవహారాలు చక్కబెడుతుండగా, వైసీపీ తరపున బొత్ససత్యనారాయణ, విజయసాయి, ధర్మాన ప్రసాద్ రావు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి రంగంలోకి దిగారు.

పీఆర్సీ కమిషన్ నియమించేందుకు టీ-సర్కార్ సన్నాహాలు

- ఇన్నాళ్లూ కేంద్రంపై ఆధారపడ్డ రాష్ట్ర ప్రభుత్వం
- తొలి పీఆర్సీ కమిషన్ ఏర్పాటుకు కసరత్తు
- ఛైర్మన్‌గా మాజీ సీఎస్ ప్రదీప్‌చంద్రని నియమించే ఛాన్స్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఉద్యోగులు, వేతనాలకు సంబంధిత విషయాల్లో ఇప్పటి వరకు కేంద్రంపై ఆధారపడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తొలిసారిగా పీఆర్సీ కమిషన్ నియమించేందుకు సన్నాహాలు చేస్తోంది. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 ఏళ్లకు పెంచాలన్న ప్రతిపాదననూ ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తోంది.

రాష్ట్రం ఏర్పాటైన అనంతరం తొలి వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. అన్ని అనుకున్నట్లుగా జరిగితే వచ్చే ఏడాది జూలై నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల పెంపును అమల్లోకి తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 ఏళ్లకు పెంచాలన్న ప్రతిపాదనపై



సానుకూల నిర్ణయం తీసుకునే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న తొలి పీఆర్సీ ఛైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధానకార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రదీప్ చంద్రను నియమించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. పదవ పీఆర్సీ అమలు సమయంలో, తెలంగాణ ఉద్యోగుల సర్వీస్ రూల్స్ రూపకల్పనలోనూ ఆయన కీలకపాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు, వేతన సంబంధిత వ్యవహారాల్లో ఆయనకి ఉన్న అనుభవాన్ని ఉపయోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో 1998 జూలై నుంచి ప్రతి ఐదేళ్లకోసారి ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణను అమలు చేస్తున్న విషయం తెలిసిందే. దాని ప్రకారం పదవ పీఆర్సీ కాల పరిమితి 2018 జూలై ఒకటితో ముగుస్తుంది. దాంతో ఆ తేదీ కంటే ఏడాది ముందుగానే ప్రభుత్వం పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం తొలి పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేస్తే, ఆరునెలల పాటు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు, ప్రతిపాదనలను తీసుకోనుంది. వాటన్నింటినీ అధ్యయనం చేసిన అనంతరం సిఫార్సులతో కూడిన నివేదికను ప్రభుత్వానికి అందజేస్తుంది. వీటిపై ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోనుంది. అన్ని అంశాల్లో తనదైన ముద్రతో ముందుకు పోతున్న ప్రభుత్వం, పీఆర్సీ కమిషన్ నియామకంలోను తమదైన ముద్రవేయాలని భావిస్తోంది.

చంద్రబాబును కలిసిన మృత్యుంజయ బాలుడు

అమరావతి, మేజర్‌న్యూస్: గుంటూరు జిల్లా వినుకొండ మండలం ఉమ్మిడివరంలో బోరుబావిలో నుంచి క్షేమంగా బయటపడిన బాలుడుతో పాటు తల్లిదండ్రులు ఈ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా సీఎం ఆ బాలుడి పేరిట రూ.2లక్షలు డిపాజిట్ చేస్తున్నట్టు ప్రకటించారు. మరోవైపు సుమారు 10 గంటలపాటు తీవ్రంగా శ్రమించి చిన్నారిని క్షేమంగా రక్షించిన జిల్లా ఎస్పీ, కలెక్టర్, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని సీఎం అభినందించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్లే బాలుడిని బోరుబావి నుంచి క్షేమంగా బయటకు తేగలిగారని సీఎం అన్నారు. ఈ ఘటనపై ఓ నివేదిక తయారుచేసి భవిష్యత్ సమాచారం కోసం పొందుపరచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో నిరుపయోగంగా ఉన్న బోరుబావులను పూడ్చని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. నిరుపయోగంగా ఉండి, తెరిచి ఉంచిన బోరు బావులు ఎక్కడైనా ఉంటే సోషల్ మీడియాలో పెట్టడంతో పాటు స్థానిక అధికారులకు కూడా ఫొటోలు పంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గుంటూరు జిల్లాలోని వినుకొండ మండలంలో మంగళవారం సాయంత్రం రెండేళ్ల చంద్రశేఖర్ అనే చిన్నారి బోరు బావిలో పడిపోయిన ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. అప్రమత్తమైన అధికారులు స్థానికుల సహాయంతో సుమారు పది గంటలపాటు శ్రమించి బాలుడిని సురక్షితంగా బయటకు తీసిన విషయం తెలిసిందే.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : ప్రవీణ్ ప్రకాష్ పిలుపు

(న్యూఢిల్లీ నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి) : పచ్చదనం పరిశుభ్రతలో ప్రతిఒక్కరు భాగస్వాము లై పర్యావరణ పరిరక్షణకు కషి చే యాలని ఆంధ్ర ప్రదేశ్ భవన్ రెసిడెంట్ కొమ్మీస నర్ ప్రవీణ్ ప్రకాష్ పిలువునిచ్చారు. స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కార్య క్రమములో భాగంగా న్యూఢిల్లీ లోని ఆంధ్ర ప్రదేశ్ భవన్ కార్యాలయ ప్రాంగణం, నర్సింగ్ హాస్టల్ క్వార్టర్స్, పటోడి హౌస్ ప్రాంగణాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ఉద్యోగులు, నివాస కుటుంబాల వారితో, స్వచ్ఛాంధ్ర సేవా కార్యకర్తలతో కలసి ఆంధ్రప్రదేశ్ భవన్ రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్ ప్రకాష్ గువారము సాయంత్రం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిసరాలపరిశుభ్రత తమ కర్తవ్యముగా భావించి తమ పరిసరాలాను, నివాస ప్రాంగణాలను పరిసుభ్రముగా ఉంచాలని అన్నారు. మహాత్మా గాంధీజీ కలలుకన్న గ్రామిణ వికాసం, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనిచ్చి ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి నార చంద్రబాబు నాయుడు స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కార్యక్రమాలను చేపట్టారు అని అన్నారు. ప్రతి కుటుంభ సభ్యులు తమ నివాస ప్రాంతాలను, పరిశుభ్రముగా ఉంచాలని సూచించారు. అపరిశుభ్రత వల్ల అంటువ్యాధులు సంభవించే ఆస్కారము ఉన్నదని అన్నారు. ప్రజలు తమ వంతు భాద్యత గా గుర్తించి ప్రతిఒక్కరు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమ నిర్వాహణ లో ఆంధ్ర ప్రదేశ్ భవన్ కు మంచి గుర్తింపు తీసుకురావాలని రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్ ప్రకాష్ విజ్ఞప్తి చేశారు.

బార్సిలోనాలో ఉగ్రదాడి

- వ్యానుతో పాదచారులను ఢీకొట్టారు
- 13 మంది మృతి
- రాంబ్లాస్ ప్రాంతంలో ఘటన

బార్సిలోనా: స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. వ్యానుతో పాదచారులను ఢీ కొన్నారు. ఈ ఘటనలో 13 మంది మృతి చెందారు. అనంతరం ఇద్దరు ఉగ్రవాదులు సమీపంలోని రెస్టారెంట్‌లోకి చొరబడినట్లు సమాచారం. ఘటనాస్థలానికి చేరుకున్న భద్రతా సిబ్బంది గాయాలపాలైన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఓ ఉగ్రవాది తెల్ల వ్యానును పాదచారులపైకి వదిలి అందులో నుంచి బయటకు దూకినట్లు స్థానిక మీడియా ఓ కథనంలో పేర్కొన్నది. కాగా పర్యటకులతో నిత్యం రద్దీగా ఉండే రాంబ్లాస్ ప్రాంతంలో జరిగిన ఈ ఘటన చోటుచేసకుంది.

పచ్చ మీడియా అసత్య కథనాలు

వైసీపీ నేత అంబటి విమర్శ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో పచ్చ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేస్తున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు నిప్పులు చెరిగారు. గురువారం ఆయన పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎల్లో మీడియా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై బురద జల్లడమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. నంద్యాలలో టీడీపీ గెలవకుంటే బతుకు లేదని భావిస్తున్నాయన్నారు. చంద్రబాబు అండ లేకుండా బతకలేమని పచ్చ మీడియా భావిస్తోందని అంబటి మండిపడ్డారు. గంగుల ప్రతాపరెడ్డి వైసీపీని వీడి టీడీపీలో చేరినట్లు కొన్ని చానళ్లు, పత్రికల ద్వారా జరిగిన ప్రచారం అవాస్తవమన్నారు. ఆయన తమ పార్టీలో చేరనే లేదని, అలాంటిది గంగుల ప్రతాపరెడ్డి వైసీపీని వీడటం అనేది సరికాదన్నారు. చంద్రబాబుకు పరోక్షంగా మేలు చేసేందుకు లేనిది ఉన్నట్లు చెప్పేందుకు కొన్ని చానళ్లు, పత్రికలు యత్నిస్తున్నాయి. ఎల్లో మీడియా ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని, వెయ్యిమంది చంద్రబాబులు వచ్చినా నంద్యాలలో వైసీపీ గెలుపును ఆపలేరని అన్నారు. వాస్తవాలు ప్రచురించే ధైర్యం పచ్చ పత్రికలు, ఛానల్స్ చేయడం లేదన్నారు. ఇక ఏపీకి ప్రత్యేక హోదా పొందకపోవడం వల్ల రాష్ట్రం నష్టపోయిందని, ఇప్పటికైనా హోదా కోసం చంద్రబాబు కృషి చేయాలని వైసీపీ కోరుతుందన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రచారాన్ని చూసి జనం నవ్వుకుంటున్నారని అంబటి వ్యాఖ్యానించారు. చంద్రబాబు గురించి బాలకృష్ణ వాస్తవాలు తెలుసుకోవాలి. తల్లిపాలు తాగి



రొమ్ము గుద్దడం అంటే బాలకృష్ణతో ప్రచారం చేయించుకుని లోకేశ్‌కు మంత్రి పదవి ఇవ్వడమే. హుందాతనం, చొరవ గురించి చంద్రబాబు మాట్లాడటం హాస్యాస్పదం. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఓటర్ల మనసులు మార్చలేరు. పవన్ కల్యాన్ తటస్థంగా ఉంటానని ప్రకటించడం శుభ పరిణామం. చంద్రబాబు దుష్ట పాలనను అర్థం చేసుకుని పవన్ దూరంగా ఉండాలని అనుకుని అంటారు. బాబు నిజ స్వరూపాన్ని పవన్ అర్థం చేసుకున్నందుకు సంతోషం. అని అన్నారు.

భయం వీడండి ఫిర్యాదులు చేయండీ
మహిళా పోలీసులకు స్కూటీలు పంపిణీ

హైదరాబాద్,సూర్యప్రధానప్రతినిధి: తమపై దాడులు, వేధింపులకు పాల్పడితే ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని పోలీసు ఉన్నతాధికారులు కోరారు. షీ టీం ఏర్పాటుతో మహిళలపై పోకిరీల బెడద, దాడులు, వేధింపులు భారీగా తగ్గాయన్నారు. షీ టీంను దేశంలోని పలు రాష్ట్రాల ప్రభుత్వాలు ఆదర్శంగా తీసుకొని అమలు చేస్తున్నాయన్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాజకొండ కమిషనరేట్‌లలో షీ టీంలు పకడ్బందీగా పనిచేస్తున్నాయని, దీంతో గతంలోకంటే మహిళలు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పరిధిలోని షీ టీమ్స్ మహిళా పోలీసులకు స్కూటీలను పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమంలో హీరో మోటార్స్ కంపెనీ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. మహిళా సాధికారత ప్రోత్సాహం కోసం మహిళా పోలీసులకు స్కూటీలు పంపిణీ చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 70 స్కూటీలు, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 50, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 39 స్కూటీలు పంపిణీ చేయడం జరిగింది. స్కూటీల పంపిణీ కార్యక్రమానికి షీ టీమ్స్ ఇంచార్జి స్వాతిలక్రా, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ సీపీలు హాజరయ్యారు. హైదరాబాద్‌లో భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నాం. షీ టీమ్స్ సమర్థవంతంగా పని చేస్తున్నాయి. హైదరాబాద్ నగరాన్ని దేశంలోనే సేఫెస్ట్ సిటీగా మార్చబోతున్నాం. పాయింట్ల సిస్టమ్ పెట్టిన తర్వాత హెల్మెట్లు ధరించే వారి సంఖ్య భారీగా పెరిగింది.

శబ్దకాలుష్యానికి చెక్
పరిమితికి మించి శబ్ద కాలుష్యానికి పాల్పడితే జైలుకే

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ట్రాపిక్ రూల్స్ ఉల్లంఘించిన వాహనాదారుల తాట తీస్తుమని పోలీసులు హెచ్చరిస్తున్నారు. పరిమితికి మించి శబ్ద కాలుష్యానికి పాల్పడితే జైలుకు పంపుతామని, మోత మోగిస్తే.... తాట తీస్తామంటున్న పోలీసులు వాహనదారులను హెచ్చరిస్తున్నారు. హైదరాబాద్‌లో ట్రాపిక్‌ను అతిక్రమించిన నలుగురికి రెండు రోజుల జైలు శిక్షను కోర్టు విధించింది. సీపీ ఆదేశాల మేరకు శబ్ద కాలుష్యానికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు పంపుతున్నామని పోలీసులు తెలిపారు. ఇప్పటివరకు హైదరాబాద్‌లో 49 సౌండ్ పొల్యూషన్ కేసులు నమోదు చేశామని చెప్పారు. వారాసిగూడకు చెందిన మధు తన ఇంటి ముందు కారు పార్క్ చేసి పెద్దశబ్దంతో మ్యూజిక్ పెట్టాడని, వారాసిగూడకు చెందిన గణేష్ తన సోదరుడి వివాహ బరాత్‌లో పెద్ద ఎత్తున శబ్దం వచ్చేలా మ్యూజిక్ వాడారని, ముషీరాబాద్‌లోని పటాన్‌బస్తీలో ఏకే ఫంక్షన్ హాల్ నిర్వాహకులు ఇర్ఫాన్, మహ్మద్ అస్లాం పెద్దఎత్తున డీజే పెట్టారని పోలీసులు తెలిపారు

శిల్పా మోహన్ రెడ్డి మెడకు చుట్టుకుంటున్న వివాదం

(కర్నూలు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : శిల్పా మోహన్ రెడ్డి మెడకు వివాదం చుట్టుకుంది. నంద్యాల ఆర్డీవో కార్యాలయం వద్ద దళితులు ఆందోళనకు దిగారు. శిల్పా మోహన్ రెడ్డి దళితుల భూములు ఆక్రమించారని వారు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. చాబోలు గ్రామంలో దళితులకు సంబంధించిన రెండున్నర ఎకరాల భూమిని శిల్పా మోహన్ రెడ్డి ఆక్రమించారని, ఆ భూములు తిరిగి తమకు అప్పగించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా బాధితురాలు మాల మార్తమ్మ మాట్లాడుతూ తన భూమి తనకు తిరిగి ఇవ్వాలని, తన భూమిని తన కొడుకులను మోసం చేసి ఆయన రాయించుకున్నారని, అది చెల్లదని, తన పేరుమీద భూమి ఉందని ఆమె అన్నారు. చెరువు కుంటకని తన కొడుకుల ద్వారా బలవంతంగా భూమి తీసుకున్నారని, ఆ విషయం తనకు తెలియదని, ఆ పత్రాలపై తన సంతకం కూడా లేదని మార్తమ్మ తెలిపారు. ఎస్టీ కార్పొరేషన్ ఛైర్మన్ జూపూడి ప్రభాకరరావు మాట్లాడుతూ శిల్పా మోహన్ రెడ్డి చాబోలు అనే గ్రామానికి చెరువు కుంటకోసం దళితుల భూమిని తీసుకున్నారని, మార్తమ్మకు చెందిన రెండున్నర ఎకరాల భూమిని చెరువుకుంట పేరుతో తీసుకున్నారని, వెంటనే నేషనల్ హైవే రావడం, దానికి ఆ భూమిని శిల్ప అమ్మడం జరిగిందని ఆయన అన్నారు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
వైసీసీ తీరుపై పార్టీ సమన్వయ కమిటీ భేటీలో సీఎం ఆందోళన

అమరావతి, మేజర్‌న్యూస్: వైసీపీ రెచ్చగొడుతున్న తీరుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు, సమన్వయ కమిటీ సభ్యులతో ఆయ్న సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఆయ్న మాట్లాడుతూ ప్రతిపక్ష వైసీపీ ఎన్నికలు వాయిదా వేయించాలని చూస్తోంద్ని అన్నారు. ఓటమి భయంతో శాంతిభద్రతల సమస్య సృష్టించేందుకు ఆ పార్టీ యత్నిస్తోందని, ఇందుకు సంబంధించిన పక్కా సమాచారం తన వద్ద ఉందని వ్యాఖ్యానించారు. కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం జరుగుతోందని ముఖ్యమంత్రి సమన్వయ కమిటీ సభ్యులతో అన్నట్లు తెలుస్తోంది.

ఇందుకు అనుగుణంగా పార్టీ కార్యకర్తలు పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. వైసీపీ ఎంత రెచ్చగొట్టినా సంయమనం పాటించాలని సీఎం చంద్రబాబు టీడీపీ నేతలకు సూచించారు. ఓటమి భయంతో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వైసీపీ ప్రయత్నిస్తోందని పలువురు నేతలు అభిప్రాయపడ్డారు.

తెలంగాణ నేతల్లో 'సర్వే' గుబులు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః వచ్చే ఎన్నికల్లో మరోసారి అధికారం ఛేజిక్కించుకునేందుకు గులాబిదళపతి ప్రత్యేక దృష్టి సారించారు. కొత్త రాష్ట్రంలో కొలువుదీరిన ఉద్యమపార్టీని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో విజయం దిశగా దూసుకువెళ్లేందుకు వ్యూహాన్ని రచిస్తున్నారు. ఇందులో భాగంగానే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల పనితీరుపై రెండుసార్లు సర్వే చేయించిన ముఖ్యమంత్రి కేసీఆర్ మూడో సర్వేను సైతం నిర్వహించినట్లు సమాచారం. ముఖ్యమంత్రి మూడో సర్వేను త్వరలోనే పార్టీ నేతల సమావేశం నిర్వహించి ప్రకటించబోతున్నారు. ముఖ్యమంత్రి నిర్వహించిన సర్వేలో తమ భవితవ్యం ఎంటని గుబులు చెందుతున్నారు. గతంలో నిర్వహించిన సర్వే ఫలితాలను ముఖ్యమంత్రి స్వయంగా ప్రతి ఒక్కరికి వివరించిన విషయం విధితమే!. అయితే ఈ మూడో సర్వే ఫలితాలు తమకు అనుకూలంగా ఉందా? లేదా? అన్న గుబులు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలలో పుట్టుకుంది. సర్వేలో మార్కులు పెరిగాయా? తగ్గాయా అన్న ఆందోళన నేతల్లో కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల పనితీరుపై మార్కులు వేసిన ముఖ్యమంత్రి తమ పనితీరును మెరుగుపరుచుకోవాలంటూ హెచ్చరించిన విషయం విధితమే!. దీంతో రెండో సర్వే ఫలితాలు వెల్లడించినప్పటినుంచి కొంతమంది మంత్రులు, ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ తమ పనితీరును మెరుగుపరిచేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. సర్వే పుణ్యమా అని మంత్రులు సచివాలయానికి మొక్కుబడిగా వస్తూ ఎక్కువ సమయం తమ నియోజకవర్గాలు, జిల్లాలకే కేటాయిస్తున్నారు. ఈ సమయంలోనే ముఖ్యమంత్రి మూడో సర్వేను నిర్వహించడంతో తమకు ఎన్ని మార్కులు వచ్చాయా అన్న అతృత నేతల్లో నెలకొంది. ఈనెలలో 31 జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో భేటీ కానున్నారు. ఇందులో నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనుల నిధుల విడుదలపై చర్చించనున్నారు. ఈ సమావేశంలో మరో సర్వే రిపోర్టును కూడా బయట పెట్టే అవకాశం ఉంది. ఈసారి సర్వేలో ఎమ్మెల్యేలతో పాటు ముఖ్య నాయకుల పనితీరుపై సర్వే చేపట్టినట్లు సమాచారం. అలాగే నియోజకవర్గాల పటిష్టతకు జిల్లా స్థాయి టీఆర్ఎస్ శ్రేణుల సమావేశాలను సీఎం కేసీఆర్ ఏర్పాటు చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆయా ప్రాంతాల సమస్యలపై సీఎం సమీక్షతో పాటు పరిష్కారాన్ని కూడా ఈ సమావేశంలో సూచించనున్నారు. అనంతరం పెద్ద ఎత్తున నియోజకవర్గాలకు సమస్యల పరిష్కారం కోసం, అభివృఎద్ధి కోసం నిధులను కేటాయించనున్నారు. ఆ మేరకు రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల ముఖ్య కార్యకర్తలు, నాయకులు సన్నద్ధమవుతున్నారు. రానున్న అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక ఎన్నికల కోసం పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం కోసం ఈ సమావేశాలను ఏర్పాటు



చేస్తున్నట్లు సమాచారం. మొత్తానికి అన్ని నియోజకవర్గాల నుంచి పార్టీ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులను నియోజకవర్గ మండలాల బాధ్యులను సమావేశానికి పిలిపించే అవకాశం ఉందని నాయకులు చెబుతున్నారు. నియోజకవర్గాలలో పరిష్కారం అయినా, పరిష్కారం కాని ప్రధాన సమస్యలతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రజల మనోభావాలు, అన్ని కూడా కార్యకర్తల ద్వారా తెలుసుకునే ప్రయత్నాన్ని సీఎం ఇందులో చేయనున్నారు. నియోజకవర్గాల ఇన్‌చార్జిలతో పాటు కోఆర్డినేటర్‌లను కూడా నియమిస్తున్న నేపథ్యంలో నూతనంగా స్థానిక పదవులను పొందిన నాయకుల అభిప్రాయాలను కూడా ఇందులో పరిగణలోకి తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు.

మొదటి పేజీ తరువాయి

బాలయ్యా ఇదేం గోలయ్యా?

అయిన తన అభిమాని చెంప చెల్లుమనిపించారు. బుధవారం రాత్రి కర్నూలు జిల్లా నంద్యాలలో ఈ ఘటన చోటుచేసుకుంది.నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా బుధవారం టీడీపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేసిన బాలకృష్ణ రాత్రి బస కోసం పట్టణంలోని ఓ లాడ్జి వద్దకు వచ్చారు. ఆ సమయంలో తన అభిమాన హీరోకు దండవేసి ఫొటో దిగాలని ఆశపడిన ఓ టీడీపీ కార్యకర్త ఉత్సాహంగా ఆయన వద్దకు వచ్చారు. దీంతో ఆగ్రహించిన ఆయన ఒక్కసారిగా ఆ కార్యకర్తపై దాడి చేశారు.ఆ సమయంలో అక్కడే ఉన్న ఆ పార్టీ ఎమ్మెల్యేలు తమ నాయకుడు దాడి చేసిన తీరు చూసి అవాక్కయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను టీడీపీ కార్యకర్తలు ఆన్‌లైన్‌లో పెట్టారు. విషయం బయటకు రావడంతో టీడీపీ నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల పోలింగ్ దగ్గరపడుతున్న సమయంలో బాలకృష్ణ దురుసు ప్రవర్తనతో ప్రజల్లో వ్యతిరేకత వస్తుందన్న భయంతో అధికార పార్టీ నేతలు నోరు మెదపడం లేదు. బాలకృష్ణ ఇలా పార్టీ కార్యకర్తలు, అభిమానులపై చేయిచేసుకున్న సంఘటనలు గతంలోనూ ఉన్నాయి. చిత్రపరిశ్రమలో సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ మరోసారి సహనం కోల్పోయారు. తన కొత్త సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో అసిస్టెంట్ ను కొడుతూ కెమెరాల కంటపడ్డారు. రామోజీ ఫిలిం సిటీలో జరిగిన ప్రారంభోత్స కార్యక్రమంలో షాట్ కోసం రెడీ అవుతున్న బాలయ్య అసిస్టెంట్ ను తల మీద కొట్టి షూ విప్పాల్సిందిగా ఆదేశించాడు. బాలకృష్ణ దర్శకుడు కేయస్ రవికుమార్ తో మాట్లాడుతుండగా అసిస్టెంట్ షూ విప్పటం వీడియోల్లో ఉంది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఇదిలావుండగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వియ్యంకుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ నంద్యాల ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రోడ్ షోలో డబ్బులు పంచారు. బాలకృష్ణ డబ్బులు పంపిణీ చేస్తున్న ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. ప్రభుత్వ కార్యక్రమాలను రోడ్ షోలో ఏకరువు పెట్టిన బాలకృష్ణ.. అభివృద్ధి కోసం టీడీపీకి ఓటెయ్యాలని నంద్యాల ప్రజలను కోరి.. మళ్లీ అదే వాహనం మీది నుంచి వారికి డబ్బులు పంచడం విస్మయానికి గురి చేస్తోంది. బాలకృష్ణ డబ్బులు పంచుతున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ మంత్రి భూమా అఖిల ప్రియ రోడ్ షోలో మాట్లాడుతున్నారు. కాగా, బాలకృష్ణ డబ్బులు పంపిణీ వ్యవహారం ఎన్నికల కమిషన్(ఈసీ) దృష్టికి వెళ్లింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోలను ఈసీ, పలువురు ముఖ్య అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. కాగా, రోడ్ షో అనంతరం ఓ హోటల్లో బస చేయడానికి వెళ్లిన బాలకృష్ణ.. అక్కడికి ఫొటో దిగేందుకు వచ్చిన ఓ అభిమానిపై చేయి చేసుకోవడంతో నంద్యాల టిడిపి వర్గాల్లో కలకలం రేపింది.

చేయి తగిలితే పులకరింతే

టిడిపి పార్టీ కార్యకర్తను బాలకృష్ణ కొట్టడాన్ని కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు సమర్థించారు. అంతేకాకుండా బాలకృష్ణ కొడితే ఆ అభిమాని పొంగిపోయి ఉంటాడు. ఆయన చేయి తాకడం అంటే పుణ్యం చేసుకున్నట్లు. అని వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఎమ్మెల్యే బాలకృష్ణ ఓ కార్యకర్త పట్ల దురుసుగా ప్రవర్తించడాన్ని తెలుగుదేశం పార్టీ అడ్డంగా సమర్థించుకోవడం విచారకరం. ఈ ఘటనను ఖండించాల్సిన ఆ పార్టీ పై పెచ్చు బాలకృష్ణ చేయి తాకడమే పుణ్యం చేసుకున్నట్లు అంటూ వ్యాఖ్యలు చేయడం విడ్డూరం. అసహనంతో అభిమానిపై బాలకృష్ణ చేయిచేసుకుంటే అందులో తప్పేముందంటున్నారు టిడిపి నేతలు. బాలకృష్ణ చేయి తగిలితే ఆ పులకరింతే వేరంటున్నారు.నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా బుధవారం టీడీపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేసిన బాలకృష్ణ రాత్రి బస కోసం



పట్టణంలోని ఓ లాడ్జి వద్దకు వచ్చారు. ఆ సమయంలో తన అభిమాన హీరోకు దండవేసి ఫొటో దిగాలని ఆశపడిన ఓ టీడీపీ కార్యకర్త ఉత్సాహంగా ఆయన వద్దకు వచ్చారు. దీంతో ఆగ్రహించిన ఆయన ఒక్కసారిగా ఆ కార్యకర్తపై దాడి చేశారు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఆ పార్టీ ఎమ్మెల్యేలు తమ నాయకుడు దాడి చేసిన తీరు చూసి అవాక్కయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను టీడీపీ కార్యకర్తలు ఆన్‌లైన్‌లో పెట్టారు. కాగా ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తి, అభిమానిపై చేయి చేసుకునే హక్కు బాలకృష్ణకు ఎవరిచ్చారని, ఒక ప్రజాప్రతినిధి వ్యవహరించే తీరు ఇలాగేనా? అని సొంత పార్టీ నుంచే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మొదటి పేజీ తరువాయి

మార్పునకు నంద్యాలే నాంది

నంద్యాల ప్రజలను కోరారు. జగన్ ఇంకా ఏమన్నారంటే. "ముఖ్యమంత్రి కావడానికి ఎన్నికల ముందు చంద్రబాబు ఎన్నో హామీలిచ్చారు, రైతులకు వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని మాట తప్పారు, రైతులనే కాదు, పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలను వదిలిపెట్టలేదు, రూ.14 వేల కోట్ల డ్వాక్రా రుణాలు పూర్తిగా మాఫీ చేస్తామని హామీయిచ్చి మోసం చేశారు, జాబు రావాలంటే బాబు రావాలన్నారు, నిరుద్యోగులకు 2 వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు, ఆయన ఇచ్చిన మాట ప్రకారం చూస్తే ప్రతి ఇంటికి రూ. 76 వేలు బాకీ ఉన్నారు, బెల్టు షాపులు తొలగిస్తానని చెప్పి, ఊరూరా వాటి సంఖ్యను పెంచారు, ఎన్నికలు అయిపోయిన తర్వాత ప్రతి వాగ్దానాన్ని వెన్నుపోటు పొడిచిన సంగతి అందరికీ తెలుసు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను నిర్వీర్యం చేశారు, నంద్యాలలో గతంలో 21,800 పెన్షన్లు ఉంటే బాబు పాలనలో 15 వేలకు తగ్గిపోయాయి, రేషన్ దుకాణాల్లో ఇప్పుడు బియ్యం తప్ప ఏమీ ఇవ్వడం లేదు, గతంలో రేషన్ షాపుల్లో 9 రకాల సరుకులు ఇచ్చేవారు, దివంగత నేత ప్రియతమ నేత వైఎస్సార్ ఎవరూ చెయ్యనివిధంగా ప్రతి పేదవాడికి ఫీజు రీయింబర్స్ ఇచ్చారు, ప్రత్యేక హోదా హామీని చంద్రబాబు తుంగలో తొక్కారు, ముఖ్యమంత్రి హోదాలోనూ ఆయన ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోలేకపోయారు, నంద్యాల ఉప ఎన్నిక వచ్చేసరికి చంద్రబాబుకు ప్రజలు గుర్తుకు వచ్చారు, పాత టేప్ రికార్డర్ ఆన్ చేస్తారు, చెవుల్లో కాలిఫ్లవర్లు పెట్టడానికి ప్రయత్నిస్తారు, రాజకీయ వ్యవస్థ మారాలి, దీనికి నంద్యాల నాంది కావాలి, రాజకీయ నాయకులు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకపోతే కాలర్ పట్టుకుని అడిగే రోజు రావాలి, అప్పుడే వ్యవస్థలోకి నిజాయితీ వస్తుంది, మాట తప్పడం చంద్రబాబు నైజం, నాయకుడు అనే వాడికి విశ్వసనీయత చాలా ముఖ్యం, చంద్రబాబు మాదిరిగా మాట తప్పే నేతలకు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలి, తన అవినీతితో చంద్రబాబు రూ.3.50 లక్షల కోట్లు సంపాదించారు, ఇప్పుడు ప్రతి ఓటరుకు రూ.5 వేలు ఇచ్చి దేవుడిపై ప్రమాణం చేయించుకుంటున్నారు, ఇలాంటి సందర్భంలో దేవుడిని స్మరించుకుని లౌక్యంగా ఓటు వేయండి, మీరు వేసే ప్రతి ఓటు చంద్రబాబు దుర్మార్గపు పాలనకు వ్యతిరేకంగా వేసే ఓటుగా గుర్తించండి, ధర్మానికి ఓటు వేయండి, న్యాయాన్ని గెలిపించండి." అని జగన్ పిలుపునిచ్చారు.



ఓడిఎఫ్‌లో జిల్లాను ముందుంచాలి

- అక్టోబర్ 2 నాటికి 100 శాతం ఓడిఎఫ్‌గా ప్రకటించాలి
- 'స్వచ్ఛభారత్ మిషన్' అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్

సూర్యాపేటప్రతినిధి, మేజర్‌న్యూస్: హరితహారం స్ఫూర్తితో జిల్లాలో వ్యక్తిగత మరుగు దొడ్లను నిర్మించేందుకు అదికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. సురేంద్రమోహన్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్ నందు జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ, ఎఫ్ ఆర్ఓ, ఏపిఓ, ఎఎఫ్ఓ, ఏపిఎం, సిసి, ఈసి, టిలతో స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంపై అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మాట్లాడుతూ ప్రతి మండలాలలో, గ్రామాలలో అధికా రులు సర్వే నిర్వహించి వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారికి మరుగు దొడ్లను నిర్మించాలని తెలిపారు. గ్రామాలలో సభలు, సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మండల అధికారులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ వారిచే 15 మంది సభ్యులతో కూడిన బ్యాచ్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో సమస్యలు తలెత్తితే వెంటనే సంబందిత అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. పారదర్శకంగా ఓడిఎఫ్ ప్రక్రియ జరగాలని ఎవరైనా అధికారులు అవకతవకలకు పాల్పడితే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చారించారు. అదేవిధంగా ఓడిఎఫ్ పనుల పురోగతి సంబంధిత ఫోటోలను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని తెలిపారు. అవార్డు అందుకున్నాక వచ్చే మొదటి శుక్రవారం నిర్వహించే గ్రీన్ డే రోజున 10 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణబూళికలు సిద్దం చేశామని, అదేవిధంగా సెప్టెంబర్ 1న నిర్వహించే గ్రీన్ డే లో బాగంగా ఎన్‌హెచ్-65 పై జిల్లా వ్యాప్తంగా అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినధులు, స్వచ్ఛంద సంస్థలు, మున్సిపాల్టీ సిబ్బంది, జిఎంఆర్ అధికారులతో మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు.

ఈ సమావేశంలో డిఎఫ్ఓ ప్రవీణ, డిఆర్‌డిఏ కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారిని జ్యోతిర్మయి, ఎంపిడివోలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆ ముగ్గురు టిడిపి నేతలపై టిఆర్ఎస్ గురి?

- ఇటీవలే టిఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎంపి రమేశ్ రాథోడ్
- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణరావుతో చర్చలు
- భూపాలపల్లిలో గండ్ర సత్యనారాయణరావుపై ఫోకస్
- ములుగు నియోజకవర్గంపై కన్నేసిన మాజీ ఎమ్మెల్యే సీతక్క
- ఓ వైపు ఎర్రబెల్లి, మరోవైపు తుమ్మలతో రాయబారం
- సీటు గ్యారంటీ ఇస్తే ఆలోచిస్తామంటున్న నేతలు

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : తెలంగాణలో టిడిపిని నామరూపాలు లేకుండా చేసేందుకు టిఆర్ఎస్ పెద్దలు సరికొత్త ప్రణాళికలు సిద్దం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలకు బలమైన టీమ్‌తో వెళ్లాలని సిఎం కెసిఆర్ యోచిస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజనపై క్లారిటీ వచ్చింది. ఇప్పట్లో చేపట్టలేమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇక టిఆర్ఎస్‌కు ప్రస్తుతం తొంబయి మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో కొంత మంది పనితీరుపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ముఖ్యమంత్రిగా కెసిఆర్ పనితీరు పట్ల సానుకూలంగా ఉన్నప్పటికి స్థానిక నేతలు, ఎమ్మెల్యేల పనితీరుపై ఆగ్రహా ం వ్యక్తం చేస్తున్నారు. ఆరు నెలలకోసారి కెసిఆర్ తన సొంత టీమ్‌తో పాటు ఇంటలిజెన్సు పోలీసుల ద్వారా సర్వే నిర్వహిస్తున్నారు. ఇందులో వచ్చిన రిపోర్టుల ఆధారంగా ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలను ప్రత్యేకంగా పిలిపించుకుని మాట్లాడుతున్నారు. పనితీరును మెరుగుపరుచుకోవాలని హెచ్చరిస్తున్నారు. అయినా వారి పనితీరులో ఎలాంటి మార్పులు రావడం లేదని గ్రహించిన సిఎం మరో విడత టిడిపి నాయకుల చేరికపై దృష్టి కేంద్రీకరించారు. అందులో బాగంగా ఇప్పటికే ఆదిలాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ నేత రమేశ్‌రాథోడ్‌ను టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు. తద్వారా ఆ జిల్లాలో టిడిపి ఉనికి ప్రశ్నార్ధకంగా మారింది. ఖానాపూర్ అసెంబ్లీ తో పాటు ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిదిలో ఆయన బలమైన నేతగా ఉన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నిలలో ఆయనకు ఖానాపూర్ టికెట్ కానీ ఆదిలాబాద్ పార్లమెంటు టికెట్ కానీ కెటాయించే అవకాశం ఉంది. అదే హామీ పొంది రాథోడ్ టిఆర్ఎస్‌లో చేరారు. కెసిఆర్ సర్కార్‌లో కీలక మంత్రిగా విధులు నిర్వహిస్తున్న తుమ్మల నాగేశ్వరరావు ద్వారా ఆయన టిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. మాజీ మంత్రి బోడ జనార్దన్ మినహ టిడిపికి పూర్వపు ఆదిలాబాద్ జిల్లాలో పెద్ద నాయకులు లేకుండా పోయారు. ఇప్పటికే జోగు రామన్న, వేణుగోపాలాచారి వంటి నేతలు టిఆర్ఎస్‌లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. తాజాగా రాథోడ్ చేరికతో పార్టీ బలం జిల్లాలో రెట్టింపయిందని టిఆర్ఎస్ నేతలు విశ్వసిస్తున్నారు.



పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణరావును ఒప్పించే యత్నాలు

పెద్దపల్లి జిల్లాకు చెందిన టిడిపి సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావును టిఆర్ఎస్‌లో చేర్పించేందుకు టిఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే ఏనుగు మనోహర్‌రెడ్డి అనారోగ్యంతో ఉన్నారు. విద్యాసంస్థల అధినేతగా ఆయనకు మంచి పేరు ఉండడంతో గత సార్వత్రిక ఎన్నికలలో విజయం సాదించారు. ఎమ్మెల్యేగా ఎన్నికయిన నాటి నుండి ఆయన నియోజకవర్గ ప్రజలకు దూరమయ్యారనే అపప్రదను మూట గట్టుకున్నారు. దీనికితోడు ఆయనకు అనారోగ్య సమస్యలు వెంటాడు తుండ డం కూడ మైనస్‌గా మారింది. రాష్ట్రపతి ఎన్నికలలో కూడ ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు. దీంతో ఆ నియోజకవర్గంలో ప్రత్యామ్నాయ అవకాశాలపై టిఆర్ఎస్ ఫోకస్ చేసింది. ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నప్పటికి ప్రజలలో ఆశించిన పేరు ప్రఖ్యాతులు లేవు. మనోహర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఎవ్వరు కూడా రాజకీయంగా క్రియాశీల కంగా లేక పోవడం, విజయరమణారావు టిడిపిని పటిష్టం చేసే పనిని సమర్ధ వంతంగా నిర్వహిస్తుండడంతో ఆయనను టిఆర్ఎస్‌లోకి రప్పించాలని పార్టీ అధిష్టానం ప్రాథమికంగా ఓ నిర్ణయానికి వచ్చింది. దీంతో ఆ బాధ్యతను మంత్రి కెటిఆర్‌కు అప్పగించారని సమాచారం.

భూపాలపల్లి జయశంకర్ జిల్లాపై కన్నేసిన హరీశ్‌రావు

ఆచార్య జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో టిడిపి పటిష్టంగా ఉంది. భూపాలపల్లి నియోజకవర్గ ఇంఛార్జీగా ఉన్న గండ్ర సత్యనారాయణరావు నిత్యం ప్రజలతో మమేకమవుతూ ఉద్యమాలు నిర్వహిస్తున్నారు. నెలలో ఇరవై ఐదు రోజులు ఆయన తన నియోజకవర్గంలోనే కలియ తిరుగుతున్నారు. పార్టీ కార్యకర్తలు ఇతర పార్టీలలోకి వెళ్లకుండా జాగ్రత్తపడుతున్నారు. ఇదే నియోజకవర్గం నుండి మధుసూదనాచారి ప్రాతినిథ్యం వహిస్తున్నప్పటికి ఎక్కడ బెదరడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీగా గండ్ర వెంకటరమణారెడ్డి వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో టిఆర్ఎస్‌కు ఇక్కడ కాస్తా ప్రతికూల ఫలితాలు వచ్చే అవకాశాలున్నాయన్న అంచనాతో ఉన్న సిఎం కెసిఆర్ గండ్ర సత్యనారాయణరావుపై ఫోకస్ చేశారు. ఆయనను ఎలాగైనా పార్టీలోకి రప్పించాలని ప్రయత్నిస్తున్నారు. ములుగు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేగా సీతక్కకు మంచి పేరు ఉంది. దీనికి తోడు ఆమె నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో క్యాడర్ ఉంది. ఎంపి గరికపాటి మోహన్‌రావు సహయంతో పార్టీని కాపాడుకుంటున్నారు.

ఇప్పటికే జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవితతో రెండుసార్లు చర్చలు జరిపారని సమాచారం. రాబోయే ఎన్నికలలో తనకు ములుగు నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ టికెట్ ప్రకటిస్తే పార్టీలోకి వచ్చేందుకు సిద్దంగా ఉన్నట్లు ఆమె వివరించారని సమాచారం. ఇక్కడి నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న చందులాల్ కూడ అనారోగ్యంగా ఉన్నారు. మంత్రిగా పలు వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్నారు. దీంతో ఎలాగైన ఆయనను తప్పించి సీతక్కను టిఆర్ఎస్‌లోకి తీసుకురావాలని టిఆర్ఎస్ ముఖ్యులు భావిస్తున్నారని సమాచారం. అన్ని అనుకున్నట్లు జరిగితే ఈ ముగ్గురు నేతలు త్వరలోనే సైకిల్ దిగి కారెక్కడం ఖాయంగా కనిపిస్తోంది.

'కెసిఆర్ పాలనపై శ్వేతపత్రం విడుదల చేయాలి'




మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : టిఆర్ఎస్ పాలనలో సాధించిన ప్రగతిపై శ్వేతపత్రం విడుదల చేయాలని పిసిసి మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య డిమాండ్ చేశారు. హన్మకొండలోని పొన్నాల నివాసంలో ఏర్పాటు చేసిన విలకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాటల తోనే కెసిఆర్ సర్కార్ గార డీ చేస్తుందని మండిపడ్డారు. కమలాపూర్‌లోని ఎపి రేయాన్స్ ఫ్యాక్ట రీని పునరుద్దరించడంలో మంత్రు లిద్దరు విఫల మయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలసరి జీతాలు అడిగిన కార్మికులను బెదిరింపులకు గురిచేస్తున్నారని అన్నారు. వరంగల్ జిల్లా సాగునీటి అవసరాలు తీర్చే దేవాదుల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయ డంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు వైద్య సేవలందిం చేందుకు చేపట్టిన ఆరోగ్యశ్రీ వంటి పథకాలను నిర్వీర్యం చేస్తున్నారన్న పొన్నాల కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టకుండా అరచేతిలో వైకుంఠం చూపెడుతున్నారని వ్యాఖ్యానించారు. ఉద్దేశ్యపూర్వకంగానే కొంత మంది కావాలనే లారీలను తగులబెట్టి జెఎసి నాయకులపై కేసులు మోపారని ఆరోపించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్, పోడెం వీరయ్య, రాజనాల శ్రీహరి, బత్తిని శ్రీనివాసరావు, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

డ్రగ్స్ కేసులో దూసుకెళుతున్న పోలీసులు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : డ్రగ్స్ లింకులు హైదరాబాద్‌కే కాదు.. పట్టణాలకు పాకాయి. డ్రగ్స్ కేసులో అరెస్టయిన విద్యార్థి నవ్యంత్‌ది కరీంనగర్ అని తేలింది. అంతేకాదు కెల్విన్ గ్యాంగ్‌లో నవ్వంత్ కీలకంగా ఉన్నాడని పోలీసులు తేల్చారు. డ్రగ్స్ మాఫియా అంతు చూడటమే లక్ష్యంగా హైదరాబాద్ పోలీసులు దూసుకెళుతున్నారు. విచారణలో కెల్విన్ గ్యాంగ్ ఇచ్చిన సమాచారంతో నైజీరియన్లపై ఫోకస్ పెట్టిన పోలీసులు కీలక విషయాలు తెలుసుకున్నారు. డ్రగ్స్ దందాలో బాధితులుగా మారిన ఇంజనీరింగ్ విద్యార్థులే పెడ్లర్లు, స్మగర్లుగా ఉన్నారని గుర్తించారు. 15 రోజుల క్రితం సంగీత అండ్ గ్యాంగ్‌ను కస్టడీలోకి తీసుకుని విచారించిన పోలీసులు కెల్విన్ ముఠా దందాను రాబట్టారు. ఇందులో కరీంనగర్‌కు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి నవ్యంత్ విషయం బయటపడింది.

వికటించిన ఎంఆర్ వ్యాక్సిన్



ఆరుగురు విద్యార్థులకు అస్వస్థత

మందమర్రి: ఆదిలాబాద్ జిల్లా మంద మర్రిలో ఎంఆర్ వ్యాక్సిన్ వికటించింది. స్థానికంగా ఉన్న లిటిల్ ఫ్లవర్ స్కూల్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులు గురువారం అస్వస్థతకు గురయ్యారు. రూబెల్లా వాక్సిన్ ను విద్యార్థులకు ఇవ్వగానే వారికి తీవ్రమైన వాంతులు అయ్యాయి. కొందరు కళ్లు తిరిగి పడిపోయారు. దీంతో విద్యార్థులను హుటాహుటిన దగ్గరలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు. వాక్సిన్‌ను సరైన విధంగా ఇప్పించటంలో యాజమాన్యం విఫలం అయిందని విద్యార్థి సంఘాల నాయకులు స్కూలు ఎదుట ఆందోళనకు దిగారు.

ఉద్రిక్త వాతావరణంలో జగ్గారెడ్డి అరెస్ట్

- సంగారెడ్డికి ప్రభుత్వ మెడికల్ కాలేజిని ప్రకటించాలి
- రాంమందిరం నుండి బయలుదేరిన కాంగ్రెస్ కార్యకర్తలు
- కార్యకర్తల పోలీసుల మధ్య తోపులాట
- ఉద్రిక్తతల మధ్య కాంగ్రెస్ కార్యకర్తలు అరెస్టు
- అరెస్టులతో ఉద్యమాలను అణచివేయలేరు
- సమస్యలపై పోరాటం చేస్తే అరెస్టు చేస్తారా?
- తెలంగాణలో టిఆర్ఎస్ ఖాళీ
- విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

సంగారెడ్డి, (మేజర్‌న్యూస్ బ్యూరో) : మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తల పెట్టిన అమరణ నిరహార దీక్షకు ఎట్టకెలకు ఉద్రిక్తత వాతవరణం నడుమ ఆయనను పోలీసు అధికారులు అరెస్టు చేశారు. ముందె సమాచారం తెలుసుకున్న పోలీసు



అధికారులు ఉదయం నుండి జగ్గారెడ్డి నివాసంలో పోలీసులు చూట్టు ముట్టారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు జాగ్రత్త పడుతూ అమరణ నిరహార దీక్షకు కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెల్లుతున్న జగ్గారెడ్డి, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన అనంతరం జగ్గారెడ్డిని పుల్కల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ కార్యకర్తలను ఇద్రకరణ్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సంగారెడ్డి జగ్గారెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడు తుందని ప్రజా స్వామ్యాని ఖుని చేస్తుందని అరోపించారు. గత యూపిఎ సర్కార్ హాయంలో సంగారెడ్డికి మంజూరీ అయిన ప్రభుత్వ మెడికల్ కాలేజిని సిద్దిపేటకు తరలించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. మంజూరీ అయిన మెడికల్ కాలేజిని సిద్దిపేటకు తరలిస్తుంటే స్థానిక ఎమ్మెల్యే చేతులు ముద్చుకొని కూర్చున్నారని మండిపడ్డారు.

ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే టిఆర్ఎస్ సర్కార్ రాజ్యంగ విరుద్దంగా పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. సంగారెడ్డికి మంజూరైన మెడికల్ కాలేజిని సిద్దిపేటకు తరలించడంపై స్థానిక ఎమ్మెల్యే వత్తాసు పలుకడం ఎంతవరకు సమజసమన్నారు. సంగారెడ్డికి మెడి కల్ కాలేజీ మంజూరీ చేసే వరకు పోరాటం అగదని అరెస్టులతో ఉద్యమాలను అపలేరని స్పష్టం చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మంత్రి హరీశ్ రావు, సీఎం కేసిఆర్‌కు వత్తాసు పలుకూతు సిద్దిపేటకు మెడికల్ కాలేజి తీసుకేల్తే చేతులు ముద్చుకునే కూర్చున్నారే తప్పా... అపలేక పోయారని విమర్శించారు. సంగారెడ్డికి మెడికల్ కాలేజి మంజూరీ చేసి ప్రకటన వచ్చే వరకు ఉద్యమాలు అపేది లేదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలపై, తనపై దాడి చేయాలని ప్రభుత్వం యోచిస్తుందని, దాడులు చేస్తే ప్రతి దాడులు తప్పవని హెచ్చరించారు.

సీఎం కేసిఆర్ పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకొని ప్రజా స్వామ్యాన్ని కూని చేస్తున్నారని మండిపడ్డారు. 2014లో కేసిఆర్ తెలంగాణ ఉద్యమ పార్టీ పేరుతో గద్దెనెక్కిన తరువాత ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతూ, ప్రజా సంఘాలపై దాడులు చేస్తూ, సమస్యలపై దర్నాలు చేస్తే పోలీసులతో అరెస్టులు చేస్తూ రాజ్యంగానికి విరుద్దంగా పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభు త్వం స్పందించి సంగారెడ్డికి మెడికల్ కాలేజీని మంజూరీ చేయాలని డిమాండ్ చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో ప్రతి పక్షాలకు ధర్నాలకు, దీక్షల కు, ర్యాలీలకు, నిరహార దీక్షలకు ఏలాంటి అడ్డంకులు లేకుండా అనుమతు లిచ్చామని జగ్గారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలన నియంత పాలన కొనసాగిస్తు పోలీసులు అధికారులతో రాజ్యంగానికి విరుద్దంగా పాలన చేస్తు న్నారని కేసిఆర్‌పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, టిజెఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ఐదు లక్షలిచ్చి.. 16 ఏళ్ల అమ్మాయిని.. పెళ్లి చేసుకున్న దుబాయ్ షేక్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః నగరానికి చెందిన పదహారేళ్ల ముస్లిం బాలికను 65 ఏళ్ల వ్యక్తి పెళ్లి చేసుకుని ఒమన్ తీసుకెళ్లిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. బాలిక పిన్ని, బాబాయ్‌లు రూ.5 లక్షలకు తన కూతుర్ని 65 ఏళ్ల ఒమన్ దేశీయుడికి ఇచ్చి కట్టబెట్టారని బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మూడు నెలల క్రితం ఇరువురికి వివాహం జరిపించినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొంది. ఇదంతా తనకు తెలియకుండా చేశారని పోలీసుల వద్ద భోరున విలపించింది. పెళ్లికి సంబంధించిన ఫొటోలను పోలీసులకు అందజేసింది. ప్రస్తుతం బాలిక తనకు ఫోన్ చేసి తిరిగి హైదరాబాద్‌కు తీసుకురావాలని కోరుతోందని తెలిపింది. తన కూతురిని వివాహం చేసుకున్న వ్యక్తితో తాను ఫోన్‌లో మాట్లాడగా.. పెళ్లి సమయంలో అతను రూ.5 లక్షలు చెల్లించినట్లు చెప్పాడని వివరించింది. ఆ డబ్బు వెనక్కు పంపితే బాలికను తిరగి హైదరాబాద్ పంపుతానని అంటున్నాడని చెప్పింది.

బాసరలో ఘోర విషాదం

- గోదావరిలో దూకి కూతురు, కొడుకుతో సహ తల్లి ఆత్మహత్య
- మృతులు నిజామాబాద్ జిల్లా బర్దీపూర్ వాసులు
- మతిస్థిమితం లేకే ఆత్మహత్య

బాసర, మేజర్‌న్యూస్ : తల్లి. తన ఇద్దరి పిల్లలతో కలిసి గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిర్మల్ జిల్లా బాసరలో చోటుచేసుకుంది. గోదావరి పుష్కర ఘాట్ వద్ద గల ఫిల్టర్ బెడ్ పక్కన నదీ ఒడ్డున చెప్పులు వదిలేసి అర్చన(27), కూతరు దీక్షిత(7), కీర్తి రాజ(4నెలలు) నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు.ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం బర్దీపూర్ గ్రామానికి చెందిన అర్చన తన కొడుకు కీర్తిరాజ్‌ను నిజామాబాద్ నగరంలోని ఓ ప్రైవేటు దవాఖానలో చూపించడానికి తన కూతురు దీక్షిత, తల్లి సుజాతతో కలిసి బుధవారం వెల్లింది. కీర్తిరాజ్‌కు చికిత్స నిర్వహించిన అనంతరం దవాఖాన నుంచి బయటకు రాగానే అర్చన తన తల్లికి కొబ్బరిబోండాలు తీసుకురావాలని



చెప్పడంతో ఆమె వాటికోసం వెల్లింది. అర్చన తన కూతురు, కుమారుడితో సహ ఆటోలో ఎక్కి వెల్లిపోయింది.ఇంతలో తల్లి సుజాత అక్కడికి వెల్లి చూడగా.. అర్చన కనిపించకుండా పోవడంతో బంధువులకు సమాచారం అందించింది.

బంధువులు సాయంత్రం వరకు వెతికి దవాఖానలో సీసీ పుటేజీ పరిశీలించగా, ఆటోలో వెల్లినట్లు గుర్తించి.. స్థానిక పోలీసులకు సుజాత ఫిర్యాదు చేసింది. బంధువులకు అనుమానం వచ్చి బాసర ఆలయ పరిసరాల్లో వెతికారు. ఈ క్రమంలో స్థానికులు గురువారం ఉదయం గోదావరిలో మూడు మృ్యాతదేహాలు కనిపించినట్లు చర్చించుకోవడంతో అక్కడే ఉన్న అర్చన చిన్నమ్మ లత, వరుసకు అన్న అయిన అరవింద్ సంఘటన స్థలానికి వెల్లి చూడగా.. మృ్యాతదేహాలను గుర్తించారు.

విషయం తెలుసుకున్న బంధువులు కన్నీరు మున్నీరయ్యారు.ఇదిలావుండగా అర్చన భర్త రాముది స్వగ్రామం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం పిప్రి గ్రామం. అర్చనతో పదేళ్ల క్రితం వివాహం జరిగింది. ఇంటి వద్ద ఎవరూ లేకపోవడంతో రెండేళ్ల క్రితం అర్చన పుట్టిల్లు అయిన బర్దీపూర్‌కు వెళ్లి సొంతిల్లు కట్టుకున్నారు. అర్చన తల్లి సుజాత కూడా వీరితోనే ఉండేది. రాము బతుకుదెరువుకోసం ఆఫ్ఘనిస్థాన్ వెళ్లాడు. రెండేళ్లకోసారి సెలవులపై వచ్చి వెళ్తుండేవాడు. ఎలాంటి ఆర్థిక సమస్యలు కూడా లేవని, గతేడాది దీపావళికి రాము ఆఫ్ఘనిస్తాన్ వెళ్లాడని, ఆ సమయంలో అర్చన గర్భవతి అని తెలిపింది. గత ఏప్రిల్ 30న కీర్తిరాజ్ జన్మించాడని, తన కొడుకు పుట్టిన విషయం రాముకు తెలుపడంతో సంతోషం వ్యక్తం చేశాడని, ఫోన్‌లో ఫొటోలు కూడా పంపామని, తన కొడుకుని కళ్లారా చూడక ముందే గోదావరి లో కలిసిపోయాడని బంధువులు కన్నీరు మున్నీరయ్యారు.అయితే అర్చనకు ఏడాదిగా ఆరోగ్య పరిస్థితి బాగాలేదని, నిజామాబాద్‌లోని మానసిక వైద్య నిపుణుల వద్ద చికిత్స అందించామని కుటుంబీకులు తెలిపారు. కుమారుడు పుట్టిన తరువాత కూడా నెల రోజుల పాటు బాలుడిని పట్టించుకోలేదన్నారు.

బాసర అభివృద్ధి చంద్రబాబు పుణ్యమే



నిర్మల్, మేజర్‌న్యూస్ : ఉమ్మడి రాష్ట్రంలో బాసర ఆలయాన్ని చంద్రబాబు నాయుడు ఎంతో అభివృద్ధి చేశారని కేంద్రమంత్రి సుజనా చౌదరి పేర్కొన్నారు. గురువారం ఆయన కుటుంబ సమేతంగా సరస్వతీ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం తన మనమడికి జరిగిన అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాసరలో ఐఐటీ ఏర్పాటుకు చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు. కాగా... చంద్రబాబు అనంతరం వచ్చిన పాలకులు బాసర అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. బాసరను మరింతగా ప్రమోట్ చేయాలన్నారు.

ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన నేతి విద్యాసాగర్

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : సూర్యాపేట జిల్లాలోని అనంతగిరిలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఫిల్లింగ్ స్టేషన్‌ను శాసనమండలి చైర్మన్ నేతి విద్యాసాగర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు స్వచ్ఛమైన పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు అందించాలని కోరారు. మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. కొత్త మండలంలో ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటుతో రైతులకు మేలు జరుగుతుం దన్నారు.


స్వచ్ఛ భారత్‌లో భాగంగా చెత్త బుట్టలు పంపిణి

సూర్యాపేటటౌన్, మేజర్‌న్యూస్: స్వచ్ఛ భారత్-స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమములో భాగంగా తడి, పొడి చెత్త బుట్టలు పంపిణి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళికప్రకాశ్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 34వ వార్డులో ప్రతి కుటుంబానికి తడి, పొడి చెత్త బుట్టలను పంపిణి చేసిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్యులు జి. జగదీష్‌రెడ్డి సహకారంతో సూర్యాపేట పట్టణమును అభివృద్ధి పరుటకు కృషి చేస్తున్నామని అన్నారు.. ఈకార్యక్రమంలో ఆవార్డు కౌన్సిలర్ గోదల భారతమ్మ, కోఆప్షన్ సభ్యురాలు పెద్దపంగు స్వరూపారాణి, టిఆర్‌యస్ పార్టీ నాయకులు గోదాల రంగారెడ్డి, పెద్దపంగు పూర్ణశశికాంత్, టిడిపి నాయకులు బత్తుల రమేష్, శానిటరీ ఇన్‌స్పెక్టార్ సారగండ్ల శ్రీనువాస్, హెత్త్ అసిసెంట్ యస్. శంకర్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ యండి. గౌసుద్దీన్, మప్మా సిఓ రోజ, మున్సిపల్ సిబ్బంది ఆవార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేరేళ్ల ఘటనపై ప్రతిపక్షాలది అనవసర రాద్ధాంతం


ఎంపి దయాకర్, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : నేరేళ్ల ఘటనను కాంగ్రెస్ నేతలు కావాలనే రాజకీయం చేస్తున్నారని టిఆర్ఎస్ నేతలు ఫైర్ అయ్యారు. గురువారం హన్మకొండలోని టిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో ఎంపి పసునూరి దయాకర్ ఎమ్మెల్యే రాజయ్యలు విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో దళితుల అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ కట్టుబడి ఉన్నారని అన్నారు. ఇసుక లారీలను తగులబెట్టిన వారిని మాత్రమే పోలీసులు అరెస్టు చేశారన్నారు. సిరిసిల్లలో మంత్రి కెటిఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఎదుర్కోలేకే కాంగ్రెస్ కుటిల రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. దళితులకు ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు పలు రాజకీయ అవకాశాలను కల్పించారని గుర్తు చేశారు. అంతర్జాతీయ లెదర్ పార్కును స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు సిఎం కెసిఆర్ అంగీకరించారన్నారు. త్వరలోనే మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా దీనిని ప్రారంభిస్తామన్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు రావాల్సిన లెదర్ పార్కును ఆంధ్రప్రదేశ్‌కు తరలించుకుపోయారని విమర్శించారు. ఈ పార్కులో పాదరక్షలు, వస్త్రాల తయారీతో పాటు అనేక ఉప పరిశ్రమలు రానున్నాయని వెల్లడించారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ముప్పారం,



దేవునూర్ గ్రామాల మధ్య ఏర్పాటు కావా ల్సిన టెక్స్టైల్ పార్కు ను గీసుకొండ మండ లానికి తరలించుకు పోయారని ఆ ప్రాంతం లో వేరే ఇతర పరిశ్ర మల ఏర్పాటుకు ప్రయ త్నిస్తున్నామన్నారు. దళితులకు మూడెకరాల భూ పంపిణీ కార్యక్రమానికి నిధుల కొరత లేదన్న ఆయన త్వరలోనే ముఖ్యమంత్రి ప్రగతి భవన్‌లో దళిత ప్రజా ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో నాయకులు జోరిక రమేశ్, సోమిరెడ్డి, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, గుజ్జరి స్వరూప రాజు తదితరులు పాల్గొన్నారు.

'మట్టి వినాయక విగ్రహాలను పూజించాలి'



జిల్లా కలెక్టర్ సురేంద్రమోహన్

సూర్యాపేట, మేజర్‌న్యూస్: రానున్న వినాయక చవితికి మట్టి విగ్రహాలను పూజించాలని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను పూజించరాదని జిల్లా కలెక్టర్ సురేంద్రమోహన్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ వలన పర్యావరణానికి హాని కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఎంతో ఖర్చుతో మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుదరించిందని, ప్లాస్టర్ ఆఫ్ ప్యాకిస్ విగ్రహాలను చెరువులతో నిమజ్జనం చేయడం వలన చెరువులు నాశనం అవుతాయని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు పర్యావరణానికి హని చేయడంతో పాటు సమస్త ప్రాణులకు కి కూడా హని జరుగుతుందని పేర్కొన్నారు. మండల కేంద్రాలకు, ముఖ్య పట్టణాలకు ఉచితంగా 100 మట్టి విగ్రహాలను ప్రతిష్టించేందుకు విగ్రహాలను ప్రోస్థహించేందుకు ప్రభుత్వం తరుపున మట్టి విగ్రహాలను పంపిణి చేయనున్నట్లు తెలిపారు. జనహిత కాల్ సెంటర్ 9494181920 నెంబర్‌కి కాల్ చేసి పేరు. చిరునామా నమోదు చేసుకున్నా వారికి నేరుగా జనహిత సభ్యులు ఇంటికి వచ్చి మట్టి విగ్రహాలను అందిస్తారని తెలిపారు. ఈనెల 23 వరకు పేరు నమోదు చేసుకున్నా 10వేల మందికి ఉచితంగా మట్టి విగ్రహాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి కిరణ్ కుమార్, డిఎఫ్ఓ ప్రవీణ, జిల్లా వ్యవసాయ అధికారి జ్యోతిర్మయి, జనహిత కోఆర్డినేటర్ జగదీష్, గ్రీన్ క్లబ్ అధ్యక్షులు ముప్పరాపు నరేందర్‌లు పాల్గొన్నారు.


'నంద్యాల ఉప ఎన్నికను రద్దు చేయాలి'

విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్రంలో అనేకమైన సమస్యలు పట్టి పీడిస్తున్నా మొత్తం గాలికి వదిలేసి, మూడు నెలలుగా ప్రభుత్వ యంత్రాంగం మొత్తం నంద్యాలలోనే మకాం వేసిందని రాష్ట్రంలో పాలన పడకేసింది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి పేర్కొన్నారు. ఏపిసిసి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న రఘువీరారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి సంబంధించిన వారంతా నంద్యాలలో ఉన్నారని, అగ్రికల్చర్ మినిష్టర్ రెండు నెలలుగా అక్కడే ఉన్నారు. ముఖ్యమంత్రి ఇప్పటికే మూడు సార్లు పర్యటించారు అన్నారు. ప్రతిపక్ష నేత జగన్ అయితే పది రోజులుగా నంద్యాలలోనే మకాం వేసి ప్రచారం చేశారు. నంద్యాలలో ఉభయ పార్టీలు విచ్చల విడిగా డబ్బును ఖర్చుచేస్తున్నారని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నా యన్నారు. చంద్రబాబు, జగన్ ఇద్దరు పదే పదే చెబుతుంటారు. మాది ప్రజాదరణ గల పార్టీ, బలమైన పార్టీలు అని అదే నిజమైతే ఎందుకింత ఇన్ని బాధలు ఎందుకు అంత సమయం ఎందుకు అన్ని డబ్బులు ఎందుకు ఖర్చు పెడుతున్నారు అని ప్రశ్నించారు. నిన్న స్వాతంత్ర్య దినోత్సవం ప్రధాని మాట్లాడుతూ రూ.లక్షా 75 వేల కోట్లు నల్లధనం బయటకు వచ్చిందని అన్నారు. దీన్ని ఏమంటారు. అంటే చెక్కులు లేక బ్యాంక్ ట్రాన్స్‌క్షన్ మీద జరుగుతుందా ఇదంతా ప్రజస్వామ్యాన్ని మంటగడుపుతున్నారు. ఎన్నికల కమిషన్ నంద్యాలలో ఎన్నికలను సజావుగా నిర్వహిస్తే ఫలితాలు కూడా దిమ్మ తిరిగేటటువంటి ఫలితాలు ఉండబోతున్నాయి. ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ ఎం.జె.రత్నకుమార్, జనరల్ సెక్రటరిలు మీసాల రాజేశ్వరరావు, నరహరిశెట్టి నరసింహారావు, అధికార ప్రతినిధులు కొలనుకొండ శివాజీ, ఎన్.జ్యోతికా, వి.గురునాధం తదితరులు పాల్గొన్నారు.



నంద్యాలలో నాయకులకు అంతా ఉత్కంఠ

- నంద్యాల ఉప ఎన్నికకు 235 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు
- ఆయా పార్టీల అభ్యర్థులు, నాయకులు పడే అవస్థలెన్నో
- సామాజిక వర్గాల నేతలకు పెరిగిన ప్రాధాన్యత
- పట్టణంలో పోటాపోటీగా ప్రధాన పార్టీల అభ్యర్థులు



(నంద్యాల నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి) : నంద్యాల ఉప ఎన్నిక రెండో శ్రేణి నాయకుల 'లెవెల్' పెంచేసింది. నాయకులే నేరుగా ఫోన్ చేసి 'హలో బ్రదర్.. ఎక్కడున్నావ్?' అని పలకరిస్తున్నారు. ఫోన్ కనెక్ట్ కాకపోతే విలవిల్లాడి పోతున్నారు. అవతలి అభ్యర్థి ఎక్కడ ఎర వేశాడోనని ఆందోళన చెందుతున్నారు. యాభయ్యో, వందో ఓట్లు చేతిలో ఉన్న కింది స్థాయి నాయకులు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు టచ్‌లో లేకపోతే ఏకంగా వాళ్ల ఇళ్ల వద్దకు కారు పంపించి పిలిపించుకుంటున్నారు. ద్వితీయ శ్రేణి నాయకులంటే అనుచరులని అర్థం. అన్నా.. అన్నా.. అంటూ నాయకుడి వెంట తిరుగుతుంటారు. ఎప్పటికైనా ఏదో ఒక 'పని' చేసి పెట్టరా? అని ఆశిస్తుంటారు. నాయకులు కూడా వీళ్లను 'టచ్‌లో ఉండు..' అని చెబుతుంటారు. కానీ ఇప్పుడు సీన్ మారి పోయింది. ఓట్లంటే మాటలా? పోలింగ్ కేంద్రం దగ్గరికి ఓటర్లను కదిలించే రెండో స్థాయి నాయకుల ప్రభ నంద్యాలలో వెలిగిపోతోంది. నంద్యాల రైల్వే స్టేషన్ సమీపంలో ఓ మోస్తరు నాయకుడు ఉన్నాడు. ఆయనకు తన సామాజిక వర్గంలో కాస్త పట్టు ఉంది. ఓ వంద ఓటర్లను పోలింగ్ కేంద్రం దాకా తీసుకపోయి తాను చెప్పిన పార్టీకి ఓట్లు వేయించగలడు. తన పార్టీ కీలక నాయకుడు ఫోన్ చేశాడు. స్పందన లేదు. మీరు డయల్ చేస్తున్న నంబర్ స్విచ్‌ఆఫ్‌లో ఉందని సమాధానం.. మళ్లీ మళ్లీ అదే సమాధానం. దీంతో ఆ నాయకుడికి తారెత్తిపోయింది. బోలెడు టెన్షన్ పడిపో యాడు. 'ఏరా.. వాడెక్కడికెళ్లాడు..?' అని తన పక్క నున్న నాయకులతో మండిపడ్డాడు. ఇలా రెండు గంటలు గడిచింది. ఆ తర్వాత నింపాదిగా ఆ ద్వితీయశ్రేణి నాయకుడే ఫోన్ చేసి 'ఏందన్నా..! వందకు పైగా మిస్డ్ కాల్స్ పడ్డాయ్.. ఏదైనా అర్జంటు పనుందా..?' అని అడిగాడు. అప్పటికిగాని ఆ నాయకుడు కుదుటపడలేదు. ఊపిరి పీల్చుకోలేదు. 'ఆ ఏం లేదులే.. ఎక్క డున్నావ్..! సాయంత్రం ఇంటి దగ్గరికి వచ్చిపో..' అంటూ ఫోన్ పెట్టేశాడు. దీన్ని ద్వితీయశ్రేణి నాయకులకు పెరిగిన ప్రాధాన్యత అందామా? లేక వారిపై ఆయా పార్టీల కీలక నాయకుల నిఘా అందామా? నంద్యాల ఉప ఎన్నికలో ఇలాంటి ఆశ్చర్యాలెన్నో. ఇలా నంద్యాల ఉప ఎన్నికల్లో ద్వితీయశ్రేణి నాయకుల ప్రాధాన్యత పెరిగింది. ఓ వంద, పాతిక ఓట్లు ఉన్నా యంటే ఆ నాయకుడి క్రేజే వేరు. వారు తమ నుంచి చేజారిపోకుండా ఆయా పార్టీల అభ్యర్థులు, ముఖ్య నాయకులు పడే అవస్థలెన్నో. ఉదయం లేవగానే అభ్యర్థులు, వారి తరఫున ప్రధాన నాయకులు వార్డులు, గ్రామ స్థాయి నాయకులకు ఫోన్ చేసి ఎక్కడున్నారో తెలుసుకుంటున్నారు. ఆ రోజు పనులు, ప్రచార వివరాలు తెలియజేస్తున్నారు. ఏ వార్డు స్థాయి నాయకుడి ఫోన్ పని చేయక పోయినా పది నిముషాల్లో ఇంటి ముందుకు అభ్యర్థి లేదా పార్టీ ముఖ్య నాయకుడి కారు వెళుతోంది. ప్రతి పార్టీలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. పోలింగ్ దగ్గర పడే కొద్ది ద్వితీయశ్రేణి నాయకులు, పోలింగ్ కేంద్రం స్థాయి నాయకులు, ఏజెంట్లుగా ఉండగల కీలక కార్యకర్తల కోర్కెలను అభ్యర్థులు తీరుస్తున్నారు. వారికి ఎదుటి పార్టీ అభ్యర్థి వల వేయకుండా కాపాడుకుంటున్నారు.

ద్వితీయశ్రేణి నాయకుల డిమాండ్

పోటీలో ఉన్న అభ్యర్థుల గెలుపోటములను ప్రభావితం చేసే సత్తా వార్డు గ్రామ స్థాయి నాయకులకు ఉంది. అనుక్షణం ప్రజలకు వారే అందుబాటులో ఉంటారు. వారు చెప్పిందే జనం వింటారు. పోలింగ్ రోజు దొంగ ఓట్లు పడకుండా నిరోధించేది కూడా ద్వితీయశ్రేణి నాయకులు, ఏజెంట్లే. వారు ఏ మాత్రం చేజారినా ఫలితం తారుమారవుతుందని అభ్యర్థులకు తెలుసు. నంద్యాల ఉప ఎన్నికకు 235 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి అభ్యర్థి తరవున ఇద్దరు ఏజెంట్లు అవసరం. ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకు వచ్చేందుకు ఎంత తక్కువ కాదన్నా ఐదారుగురు అవసరం. పోలింగ్ కేంద్రాలకు వస్తున్న ఓటర్లను అక్కడిక్కడే ఆకట్టుకునేందుకు పోలింగ్ కేంద్రానికి కొంత దూరంలో పార్టీ గుర్తు చూపించే కార్యకర్తలు కీలకం. ఒక్కో పోలింగ్ కేంద్రానికి సగటున పది మంది కీలక కార్యకర్తలు కావాలి. ఒక్కో అభ్యర్థికి 3500 మంది ఏజెంట్లు, కార్యకర్తలు అవసరం ఉంటుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు వారిని సిద్ధం చేసుకుంటు న్నారు. ఎవరెవరు ఏజెంట్లుగా పోలింగ్ కేంద్రాల్లో ఉంటున్నారో జాబితా తయారు చేసుకున్నా ప్రత్యర్థులు వారికి గాలం వేసే అవకాశం ఉండటంతో పేర్లు బయట పెట్టకుండా జాగ్రత్త పడుతున్నారు. ఉప ఎన్నికను ఇరు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. గెలుపోటములకు ప్రతి ఓటు ఎంతో కీలకం. వార్డు, గ్రామాల్లో పట్టు ఉన్న ద్వితీయశ్రేణి నేతలకు డిమాండ్గ పెరిగింది. పార్టీ కోసం పక్కాగా పని చేస్తున్న వారు సరేసరి.. కాస్త అటుఇటుగా నాయకులకు భారీ మొత్తంలో ఎర వేస్తున్నారు. ఇప్పటికే ఓ ప్రధాన పార్టీ నాయకుడు తన వద్ద ఉండే ద్వితీయశ్రేణి నాయకులు, ప్రజాప్రతినిధులు చేజారకుండా ఒక్కొక్కరికి పాతిక లక్షలు అందజేసినట్లు విశ్వసనీయ సమాచారం. గోస్పాడు మండలంలో ప్రధానంగా రెండు, మూడు కీలక గ్రామాల్లో పట్టున్న నాయకుడికి భారీ మొత్తంలోనే నగదు అందిందని తెలుస్తోంది. సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే ఓ నాయకుడు పోటీ చేసేందుకు తహతహలా డారు. పోటీ నుంచి విరమింపజేసి మద్దతు పలికేందుకు చర్చలు జరిపితే రాష్ట్రస్థాయి పదవినే ఆశించినట్లు తెలుస్తోంది. ఇలా ఓ పక్క వారి కోర్కెలను తీరుస్తూ తమ నుంచి పక్కకు వెళ్లకుండా పక్కా నిఘా ఉం చారు. ఈనెల 23వ తేదీ వరకు వీరికి డిమాండ్గ. ఆ తర్వాత పట్టించుకునే వారే ఉండరని ఓ నాయకుడు సెలవివ్వడం గమనార్హం.

సామాజిక వర్గాల నేతలకు పెరిగిన ప్రాధాన్యత...

గ్రామ, వార్డు ద్వితీయశ్రేణి నాయకులకే కాదు ఆయా సామాజిక వర్గాల నాయకులకు ఎర వేస్తున్నారు. వారు చెప్పిన పనులను చేస్తూ తమకు అనుకూలంగా ప్రచారం చేయించుకుంటున్నారు. గోస్పాడు మండలంలో మొన్నటి దాకా ఓ పార్టీకి అనుకూలంగా ఉన్న సామాజికవర్గ నాయకుడికి మరో పార్టీ రాత్రికి రాత్రి గాలం వేసింది. తమ సామాజిక వర్గానికి ఫలానా పని కావాలని అడిగితే తక్షణమే ఆ పనిచేసి పెట్టారు. అంతే కాకుం డా ఆ నాయకుడి ఖర్చులకు కూడా కాస్తో కూస్తో డబ్బు సర్దినట్లు సమాచారం. నంద్యాల మం డల పరిధిలో ఇలాంటి సంఘటనలున్నాయి. పట్టణంలో పోటాపోటీగా ప్రధాన పార్టీల అభ్యర్థులు వివిధ సామాజికవర్గాల నాయకులకు గాలం వేస్తున్నాయి.

పాత్రికేయ రంగం ఎంతో పవిత్రమైంది



తాడేపల్లిగూడెం మేజర్ న్యూస్: పాత్రికేయ రంగంలో వత్తి ప్రమాణాలను, విలువలను పెంపొందించు కోవాలని ఏపీయుడబ్ల్యుజే రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు డీ. సోమసుందర్ పిలువునిచ్చారు. ఏపీయు డబ్ల్యుజే వజ్రోత్సవ వేడుకలు గురువారం పట్టణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక తాలూకా ఆఫీసు సెంటర్‌లో జరిగిన సభకు తాడేపల్లిగూడెం జర్నలిస్ట్ అధ్యక్షులు వై మురళీకష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా హాజైన డీ సోమసుందర్ ప్రసంగిస్తూ భారతీయ వర్కింగ్ జర్నలిస్టల ఉద్యమ పితామహుడు మానుకొండ చలపతిరావు చేతుల మీదుగా 1957 ఆగస్టు 17న 35మంది సభ్యులతో ఆవిర్భవించిన ఏపీయు డబ్ల్యుజే జర్నలిస్టల హక్కుల కోసం, సంక్షేమం కోసం, భద్రత కోసం ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. దేశంలో ఏ ఇతర రాష్ట్రంలోనూ జర్నలిస్టలు సాధించు కోలేకపోయిన సదుపాయాలను ఏపీయుడబ్ల్యుజే సాధించిందన్నారు. రాష్ట్ర విభజన జరిగిన నాటికి 16వేల మంది జర్నలిస్టల సభ్యులతో దేశంలోనే అతిపెద్ద యూనియన్‌గా రాష్ట్ర సంఘం గుర్తింపుపొందిందన్నారు. అంతర్జాతీయ జర్నలిస్టల సమాఖ్యకు అనుబంధంగా రాష్ట్రంలో వున్న ఏకైక సంఘం ఏపీయుడబ్ల్యుజే మాత్రమేనని సోమసుందర్ తెలిపారు. వత్తి ప్రమాణాలు, నైతిక విలువలను పెంపొందించుకోవడం ద్వారా జర్నలిస్టలు వత్తి గౌరవాన్ని కాపాడుకోవాలన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వై. మురళీకష్ణ మాట్లాడుతూ యూనియన్ వజ్రోత్సవ వేడుకలు సందర్భంగా ప్రజలలో చైతన్యం అవగాహన పెంపొందించే విధంగా కార్యక్రమాలు చేపట్టామన్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టడం, రక్తదానం, నేత్రదానం, అవయువదానం వంటి అంశాలను ప్రచారం చేశామన్నారు. జర్నలిస్టల సమస్యలతోపాటు, ప్రజల సమస్యలను కూడా చేపడతామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తాడేపల్లిగూడెం జర్నలిస్టలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

టిడిపికి జ్యోతుల చంటిబాబు గుడ్‌బై

త్వరలో వైసీపీ గూటిలో చేరిక



కాకినాడ, సూర్య ప్రతినిధి: గత శాసనసభ ఎన్నికల్లో జగ్గంపేట నియోజక వర్గం నుండి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి ఓటమి చవిచూసిన జ్యోతుల చంటిబాబు ప్రస్తుతం ఏలేరు ఆయకట్టు చైర్మన్‌గా కొనసాగుతున్న విషయం విదితమే. ఇటీవల మారిన రాజకీయాల్లో వైఎస్సార్ సీపీ నుండి తెలుగుదేశంలోకి ఫిరాయించిన జ్యోతుల నెహ్రూ, అతని కుమారుడు జ్యోతుల నవీన్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తెలుగుదేశంలో తనకు మనుగడ వుండదని భావించిన చంటిబాబు పార్టీ ద్వారా తనకు లభించిన ఏలేరు ఆయకట్టు చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. గతంలోనే తెలుగుదేశం పార్టీ నుండి చంటిబాబు వైసీపీలోకి మారతారని ప్రచారం జరిగినప్పటికీ, అతని తల్లి మరణించిన నేపథ్యంలో వాయిదా వేసుకున్నారు. తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసిన అనంతరం వైఎస్సార్ సీపీ గూటికి ఆయన తన అనుచరులతో చేరనున్నారు.

చింతలపూడిలో రైస్‌మిల్‌పై విజిలెన్స్ దాడులు

చింతలవూడి(మేజర్‌న్యూస్): చింతలవూడిలోని శెట్టివారిగూడెం రోడ్డులో లక్ష్మిగణపతి ట్రేడర్స్ రైస్ మిల్లులో విజి లెన్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. అక్రమంగా నిల్వఉంచిన సూమారు 250 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని అధికారులు గుర్తించారు. పట్టుబడ్డ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని రైస్ మిల్లులపై కేసు నమోదు చేశారు. పట్టుబడ్డ రేషన్ బియ్యం విలువ సుమారుగా రూ.5లక్షల పైనే ఉంటుదని అంచనా వేశారు. చింతలవూడి పరిసర ప్రాంతాల్లో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఆ బియ్యాన్నే రీసైక్లింగ్ చేసి ఇతర రాష్ట్రాలకు అధిక ధరకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం అందటంతో విజిలెన్స్ ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ కె. అనిల్‌కుమార్ సిబ్బందితో కలసి దాడి చేశారు. మిల్లులో రీ సైక్లింగ్ చేసి అక్రమంగా తరలించడానికి సిద్దంగా ఉన్న బియ్యాన్ని పట్టుకున్నారు. పక్కా సమాచారం మేరకు రైస్‌మిల్లులపై దాడిచేయడం అనిల్‌కుమార్ విలేఖరులకు తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై సమగ్ర విచారణ జరువుతా మన్నారు. రేషన్ బియ్యం తెలంగాణ నుండి కూడా చింతలవూడికి రవాణా అవు తున్నట్లు సమాచారం. చింతలవూడి రైస్ మిల్లులో అర్ధరాత్రి జరిగిన విజిలెన్స్ దాడిలో డిఎస్పీ అనిల్‌కుమార్‌తో పాటు సీఐ ఎస్. వెంకటేశ్వరరావు, ఎస్సై సీతారామ్, ఏసీటీఓ, రాజేంద్రప్రసాద్, పి.వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

అరాచకమా? అభివృద్ధికా మీ ఓట్లు


కాకినాడ ప్రజల విజ్ఞతను ప్రశ్నించిన మంత్రి కిమిడి

కాకినాడ, సూర్య ప్రతినిధి : కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో ప్రజలు అరాచకానికి ఓట్లు వేస్తారో?లేదా అభివృద్ధికి ఓట్లు వేస్తారో తేల్చుకోవాల్సిన అవసరం ఏంతైనా ఉందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, కిమిడి కళావెంకట్రావు పేర్కొన్నారు. స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకినాడ ప్రజలు శాంతికాముకులని, రౌడీయిజాన్ని, గుండాయిజాన్ని సహించరని ఆయన పేర్కొన్నారు. గతంలో కాకినాడలో జరిగిన భూకబ్జాలు, రౌడీయిజాన్ని దృష్టిలో ఉంచుకుని ఇటువంటి సంఘ విద్రోహశక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. కాకినాడ స్మార్ట్‌సిటీగా ఎంపికయిన అనంతరం కాకినాడలో రోడ్లు,డ్రయిన్లు, వీధిలైట్ల అభివృద్ధితో పాటు కాకినాడలో పచ్చదనాన్ని పెంచే విధంగా చెట్లు పెంపకాన్ని ముమ్మరంగా చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసారు. రాష్ట్రంలో అరాచక శక్తులతో ఏర్పాటు చేసిన పార్టీ వైఎస్ఆర్‌సిపి అని దీని ఏజెండా అభివృద్ధి సంక్షేమాలు ముందుకు సాగకుండా చూడటమేననిన ఆయన తెలియజేసారు.రాష్ట్ర విభజన అనంతరం కట్టుబట్టలతో వచ్చిన ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాష్ట్ర నిర్మాణంతో పాటు కొత్త సచివాలయాన్ని కార్యాలయాలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. గతంలో బిజెపి వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఏర్పాటైన 3 రాష్ట్రలతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్‌లోనే మెరుగైన అభివృద్ధిని సాధించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసారు.రూ.17వేలకోట్ల లోటుతో ఏర్పడ్డ రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు ఒక దిశానిర్దేశంతో ముందుకు తీసుకు వెళ్తూ, సంక్షేమాన్ని కూడా గతంలో ఎన్నడూలేని విధంగా కొనసాగిస్తూ వస్తున్నారని ఆయన తెలియజేసారు. ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం ద్వారా ఐదురెట్లు పింఛను పెంచి మనిషికి రూ.1000చొప్పున అందజేస్తున్నారని ఆయన వివరించారు.బియ్యం మనిషి ఒక్కంటికీ 4కేజిలకు బదులు 5కేజిలు పంపిణీ, చంద్రబాబు రక్ష ద్వారా అసంఘటిత కార్మికుల కుటుంబాలకు ఒక ధీమాను ఇస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమే అని ఆయన తెలియజేసారు. గత 3 సంవత్సరాలలో ఇరిగేషన్‌కు రూ.44వేలకోట్లు కేటాయించిందని, పంట రుణమాఫీలో దేశంలోనే అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. మన రాష్ట్రంతో పోలిస్తే అతిపెద్ద రాష్ట్రం అయిన ఉత్తరప్రదేశ్‌లో రూ. 24 వేలకోట్లు, కర్నాటకలో రూ. 8వేలకోట్లు మాఫీ జరిగిందన్నారు. ఆంధ్రపదేశ్‌లో రూ. 23 వేల కోట్లు రుణాలను మాపీ చేసారని ఆయన వివరించారు.నదుల అనుసంధానం చేసి రాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా చేసేందుకు చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు. ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి కోర్టు గురువారం ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చిందని, దానికి తాము సన్నద్ధంగా ఉన్నామని ఆయన తెలియజేసారు.టిడిపి కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో విజయం సాధించి స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలియజేసారు. విజయవాడలో రాష్ట్రంలోని కాపునాయకులు అందరూ కలిసి తమకు రాజకీయ రిజర్వేషన్లు అవసరం లేదని విద్య, ఆర్థికపరంగా మాత్రమే వీటిని కల్పించాలని కోరామని, కమిషన్ రిపోర్టును సత్వరం రప్పించుకుని కాపులకు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బి.సిలుగా చేసే ప్రక్రియ ప్రారంభం కానుందని ఆయన వివరించారు.ముద్రగడ పద్మనాభానికి రిజర్వేషన్ల పోరాటంపై చిత్తశుద్ధిలేదని చినరాజప్ప వివరించారు. పాదయాత్ర చేయాలంటే అనుమతి కోరాలని తాము చేసిన సూచనను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసారు.ఇటీవల జరిగిన ప్లీనరీలో కాపుల రిజర్వేషన్లపై వైఎస్ఆర్‌సిపి తన మ్యానిపెస్టోలో పెట్టలేదని,



గతంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కాపుల కోసం నిర్వహించాల్సిన సర్వేకు కేవలం రూ.44 లక్షల నిధులు కూడా విడుదల చేయలేదని చినరాజప్ప తెలియజేసారు. అయితే ముద్రగడ పద్మనాభం వైఎస్. జగన్ నాయకత్వంలో నడుస్తున్నారని చినరాజప్ప తెలియజేసారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో టిడిపి పోటీచేస్తున్న 39 డివిజన్లకు గాను 30 డివిజన్లలో విజయం సాధించి మేయర్ పీఠాన్ని కైవశం చేసుకుంటామన్న ధీమాను ఆయన వ్యక్తం జేసారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్షులు నామనరాంబాబు, ఎమ్మెల్సీలు చిక్కాల రామచంద్రరావు,చౌదరి, రాజానగరం ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, డిసిసిబి చైర్మన్ వరుపుల రాజా,టిడిపి కార్యాలయ కార్యదర్శి మందాల గంగసూర్యనారాయణ, బోళ్ళ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే పేదరికం నశిస్తుంది : ఎమ్మెల్యే బడేటి



ఏలూరు, బ్యూరో మేజర్ న్యూస్ : విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, రాష్ట్రంలో పేదరి కాన్ని పోగొట్టాలనే ఉద్ధేశ్యంతో తమ ప్రభుత్వం విద్యను ప్రోత్సహిస్తుందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి కోట రామారావు (బుజ్జి) తెలిపారు. స్థానిక పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో గురువారం అంగన్‌వాడీ కేంద్రం 32లోని 18 మంది చిన్నారులకు, అంగన్‌వాడీ సిబ్బంది కి ఎమ్మెల్యే యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. పేదరికాన్ని తొలగించాలనే ఉద్ధేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం విద్యను ఎంతో ప్రోత్సహిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. అంతేకాకుండా అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మూడు కేంద్రాలను కలిపి ఒకేచోట ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఇందులో నర్సరీ, ఎల్‌కెజి, యుకెజిలకు వేరువేరు గదులను కేటాయిస్తున్నామన్నారు. వీటిలో అన్నిరకాల మౌలిక సదుపాదుపా యాలు కల్పిస్తున్నామన్నారు. పవర్‌పేటలోని అంగన్‌వాడీ కేంద్రం 32లోని చిన్నారులకు తాను యూనిఫాంలను అందించానన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ వై జయలక్ష్మి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయరు నాయుడు పోతురాజు, మాజీ డిప్యూటీ మేయరు చోడే వెంకటరత్నం, కార్పొరేటర్లు జుజ్జవరపు ప్రతాప్, కోరాడ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంలోనే జగన్ నంద్యాలలో తిష్ట

- వైకాపాని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- అభివృద్ధి నిరోధకుడిగా జగన్
- 25 వేల ఓట్లతో టిడిపి అభ్యర్థి ఘన విజయం తథ్యం
- టిడిపి ప్రభుత్వంలోనే ఆర్యవైశ్యులకు గుర్తింపు
- అభివృద్ధి జరగాలంటే.. టిడిపి అభ్యర్థిని గెలుపించుకోవాలి
- కాటన్ బ్రూకర్స్ అసోసియేషన్ సభ్యులతో మంత్రి శిద్ధా బేటీ
- పాదయాత్ర చేస్తూ ప్రతిఒక్కరిని ఓట్లు అభ్యర్థిస్తున్న మంత్రి
- ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం



నంద్యాల, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని జగన్ అడుగడుగునా అడ్డుకుంటున్నాడని, అభివృద్ధి నిరోధకుడుగా జగన్ చరిత్రలో నిలిచి పోతాడని ఓటమి భయంలోనే జగన్ నంద్యాలలో మకాం వేశాడని, ఆయన ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఉప ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి ఘన విజయం సాధిస్తాడని రాష్ట్ర పర్యావరణం, అడవులు, శాస మరియు సాంకేతిక శాఖ మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల తెదేపా అభ్యర్థి తరుపున పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించిన అనంతరం ఆయన విలేఖర్లలతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి అన్నీ వర్గాల్లో లభిస్తున్న ఆదరణ, మద్దతు చూసి వైకాపా ఢీలా పడిపోయిందని అన్నారు.

నంద్యాల పట్టణంలోని వ్యాపార వర్గాలన్నీ కూడా తెదేపా అభ్యర్థికి మద్దుతు తెలిపారు. నంద్యాల ఉప ఎన్నికలను తెదేపా 25 వేల పైచిలుక ఓట్లతో గెలుస్తుందని తెలిపారు. నంద్యాల ఉప ఎన్నికలను తెదేపా 25 వేల పై చిలుక ఓట్లతో గెలుస్తుందని తెలిపారు. గత 12 సంవత్సరాలు కాంగ్రెస్ పాలనలో నంద్యాలల్లో నిరాదరణకు గురైందన్నారు. నంద్యాలలో ఎటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరగలేదన్నారు.

అభివృద్ధి అంటే చంద్రబాబు నాయుడు, చంద్రబాబు నాయుడు అంటే అభివృద్ధిని మంత్రి స్పష్టం చేశారు. దివంగత భూమా నాగిరెడ్డి కుటుంభానికి తెలుగుదేశం పార్టీ అన్నీ విధాల అండగా ఉంటుందని, నిరంతరం నంద్యాల అభివృద్ధి కోసం పరితపించిన భూమా నాగిరెడ్డి కన్న కలలను నిజం చెస్తామన్నారు. పట్టణంలోని పలువురు ఆర్యవైశ్య నాయకులతో సమావేశమై తెలుగుదేశం ప్రభుత్వానికి ఓటు వేయాల్సిన ఆవశ్యకతను గురించి వివరించారు. ఆర్యవైశ్యలకు తెదేపా ప్రభుత్వంలో వచ్చిన గుర్తింపు మరే ప్రభుత్వంలో రాలేదన్నారు. తేదేపా ప్రభుత్వం హాయంలో ఆర్యవైశ్య లకు సముచిత స్థానం ఇచ్చి ముఖ్యమంత్రి గౌరవించారన్నారు. రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తూ రోజుకు 18 గంటలు పని చేస్తున్నారన్నారు. గంగుల ప్రతాప్‌రెడ్డి చేరికతో తెదేపా మరింత బలోపేతమైయ్యిందన్నారు. నంద్యాలల్లో ప్రధానంగా పోటీ అభివృద్ధికి, అభివృద్ధి నిరోధకులకు మాత్రమేనన్నారు.

ఎసిబి వలలో విఆర్ఓ



కాకినాడ, సూర్య ప్రతినిధి : ఏలేశ్వరం తహశీల్దార్ కార్యాలయంపై గురువారం సాయంత్రం ఎసిబి అధికారులు దాడి చేసి 4వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా లింగంపర్తి 2 విఆర్ ఓ వై.రాజేంద్రప్రసాద్ పట్టుబడ్డారు. గత మే నెలలో లింగంపర్తికి చెందిన పితాని శ్రీనివాస రావు, వీర్రాజులకు గల పొలానికి ఉచిత విద్యుత్ కనెక్షన్ నిమిత్తం ఏలేశ్వరం తహశీల్దార్‌కు దరఖాస్తు చేసుకొన్నారని, దీనిపై నెలల తరబడి తిప్పుతుండగా లంచం ఇస్తే గానీ సర్టిఫికేట్ ఇవ్వనని విఆర్ఓ చెప్పడంతో రాజమండ్రి ఎసిబిని ఆశ్రయించానని డిఎస్పీ ఎం.సుధాకర్‌రావు తెలిపారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయంపై దాడి చేసి విఆర్ఓ ప్రసాద్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని విఆర్ఓను శుక్రవారం రాజమండ్రి హైకోర్టులో హాజరుపర్చడం జరుగుతుందన్నారు.

వ్యవసాయ రంగంలో కృష్ణా ఫస్ట్


విజయవాడ, సూర్య బ్యూరో : నాట్లు, ఇ-క్రాప్ బుకింగ్, సూక్ష్మపోషకాల పంపిణీ, వరి విత్తనాలు, పచ్చిరోట్ట విత్తనాలు, సాగు ధవీకరణ పత్రాలు, కౌలు రైతులకు రుణాలు, వంటి పలు అంశాలలో జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టరు బి.లక్ష్మీకాంతం తెలిపారు. జిల్లాలో 2 లక్షల 65 వేల 93 హెక్టారులలో పంట నాట్లు వేయటం పూర్తి అయిందని వీటిలో ఇప్పటికే 2 లక్షల 61వేల 671 హెక్టారులు విస్తీర్ణాన్ని ఇ-క్రాఫ్‌లో నమోదు 98.07 శాతంతో అగ్రస్థానంలో వున్నామన్నారు. సూక్ష్మపోషకాల పంపిణీలో 2252 మెట్రిక్ టన్నులు లక్ష్యాలకు గాను అత్యధికంగా 2365 మెట్రిక్ టన్నులు పంపిణీతో 105 శాతంతో మొదటి స్థానం సాధించామన్నారు. వరి విత్తనాలను నూరు శాతం పంపిణీ చేశామని, 14వేల 660 క్వింటాళ్ల పచ్చిరోట్ట విత్తనాలు పంపిణీతో అగ్రస్థానంలో వున్నామన్నారు. రైతులకు 3వేల 489 కొట్లరూపాయలు వ్యవసాయ రుణాలు,కౌలు రైతులకు 84 కొట్లరూపాయలకు పైగా రుణాలను అందించి అగ్రస్థానంలో వున్నామన్నారు. కౌలు రైతులకు 50వేలు సాగు ధవీకరణ పత్రాలు పంపిణీ లక్ష్యాలకు గాను అత్యధికంగా 51 వేల 635 సాగు ధవీకరణ పత్రాలు పంపిణీ చేశామన్నారు. వ్యవసాయ రంగంలో అన్నింటా జిల్లాను రాష్ట్రంలోనే



అగ్రస్థానంలో నిలిపిన వ్యవసాయ అధికారులను జిల్లా కలెక్టరు బి.లక్ష్మీకాంతం అభినందించారు.



విహారి









కృష్ణమ్మ ఒడిని చీల్చుకుంటూ.. ప్రకృతి రమణీయత నడుము..కొండకోనలు దాటుకుంటూ సాగే విహారయాత్ర నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం. నసాగర్ నుంచి శ్రీశైలం లాంచీ విహార యాత్ర పర్యాటకులను మైమర్పిస్తుంది. కృష్ణమ్మ అలలపై తేలుతూ 8గంటల బోటు యాత్ర చేసి శ్రీశైలం లోని మల్లిఖార్జునుడుని దర్శించుకోవటం భక్తులకు మరిచిపోలేని అనుభూతిని కల్లిస్తుంది.

ఆహ్లాదం..ఆధ్యాత్మికం.. సాగర్


శ్రీశైలం విహార యాత్ర

మైమరిపించే లాంచీ ప్రయాణం

కొండల మధ్య బోటులో ప్రయాణం అనగానే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చే పర్యాటక ప్రాంతం పాపికొండలు. అయితే ఇప్పుడు శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్‌కు కూడా బోటు ప్రయాణం చేయొచ్చు. ఈ ప్రయాణం తక్కువ సమయంలో అతి తక్కువ ఖర్చుతో అంతులేని ఆనందాన్ని అందిస్తోంది. ఆహ్లాదకరమైన దృశ్యాలతో పాటు ఆధ్యాత్మికమైన వాతావరణం మధ్య ప్రయాణం హాయిగా సాగిపోతుంది. ఈ ప్రయాణం మరవలేని మధుర స్మృతులను మూటుగట్టి ఇస్తుంది పర్యాటకులకు. నాగార్జునసాగర్ నుండి దాదావు ఏడు గంటల పాటు క్రూయిజ్ టూర్ మొదలౌతుంది. అంటే అసలు అడ్వంచర్ జర్నీ ఇక్కడి నుండి ప్రారంభం అవుతుంది. ఏడు గంటల పాటు సాగే ఈ జర్నీలో పక్షుల కిలకిలారావాలతో నీటి సవ్వడుల మధ్య ఆద్యంతం ఆసక్తిగా సాగుతూ పచ్చటి కొండల చుట్టూ తిరుగుతు ఉత్సుకతను రేకెత్తిస్తుంది. ఇక్కడ మరో ఆసక్తి కరమైన విషయం ఏంటంటే ఈ ప్రయాణం ఒకేసారి దాదావు ఐదు జిల్లాల పరిధిలో సాగుతుంది. పరవళ్ళు తొక్కుతున్న కృష్ణమ్మపై పకృతిని ఆస్వాదిస్తూ సాగే ప్రయాణం అదరహో అనిపిస్తుంది. సాగర్ నుండి మొదలై శ్రీశైలం వరకు సాగే ఈ ప్రయాణంలో మనకు తెలియని ఎన్నో కొత్త, వింతైన విషయాలను తెలిపేందుకు ఇక్కడ ఓ గైడ్ కూడా ఉంటాడు. అతను ప్రతీ ప్రదేశం ప్రత్యేకతను పర్యాటకులకు వివరిస్తుంటాడు.ఇక కృష్ణా నదిలో బోటు ప్రయాణం చేసినంత సేపూ మనకు ఇంకేం గుర్తుకు రాదు. ఏ టెన్షన్స్ కూడా మన దరిచేరదు. ఆ మనోహరమైన, ఆహ్లాదకరమైన వాతావరణానికి మనసు ఆనందతాండవం చేస్తుంది. కృష్ణమ్మ ఒడిలో దాదావు 110 కిలోమీటర్ల దూరం ప్రయాణం తర్వాత శ్రీశైలానికి బోటు చేరుకుంటుంది.

నాగార్జునకొండ మ్యూజియం

నాగార్జునసాగర్‌కు సమీపంలో కష్ణానది రిజర్వాయర్ మధ్యనున్న నాగార్జున కొండ మ్యూజియం ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి గాంచింది. ఇక్కడికొచ్చిన పర్యా టకులు బుద్ధుడి ప్రతిమకు ప్రత్యేక ప్రార్ధనలు, వూజలు నిర్వహిస్తుంటారు. ప్రపంచంలో మానవ నిర్మిత జీవి మ్యూజియంలో ఇది మూడోది. లాంచీ ప్రయాణాన్ని ఆస్వాదిస్తూ, ఎత్తైన కొండలు, పచ్చని చెట్ల మధ్య నీటిలో ప్రయా ణం ఆ అనుభూతే వేరు. నాగార్జునకొండ చూడడానికి విజయవురి సౌత్ నుంచి కష్ణానదిలో 14కి.మీ లాంచీ ద్వారా ప్రయాణం ఇలా గంటసేపు ప్రయాణం చేసిన తరువాత రిజర్వాయిర్ మధ్యలో ఓ చిన్నపాటి ద్వీపకల్పంలా మనకు నాగార్జునకొండ కనిపిస్తుంది. ఈ కొండపైనే ఆచార్య నాగార్జునుడి విశేషాలు తెలిపేలా ఏర్పాటు చేసిన నాగార్జునకొండ మ్యూజియం ఉంది. నాగార్జున మ్యూజియంలో బుద్ధుడికి సంబంధించిన వస్తువులు ఉంటాయి. ఇక్కడి శిల్ప కళ, శాతవాహనులు, ఇక్ష్వాకుల రాజవైభవానికి నిదర్శనంగా నిలుస్తుంది. మూడు, నాలుగు శతాబ్దాలకు సంబంధించిన శిల్పకళలు పర్యాటకులను విశే షంగా ఆకట్టుకుంటాయి. నారార్జునకొండలో సుమారు 400 వరకు శాస నాలు లభించాయి. వీనిలో చాలావరకు దానధర్మాలకు సంబంధించినవి. ఇవి ప్రాకృత, సంస్కృత, తెలుగు భాషలలో ఉన్నాయి. మహాయాన బౌద్ధ ప్రవక్త ఆచార్య నాగార్జునుడి మహా విశ్వవిద్యాలయం, బుద్ధుడి మహాస్తూపం, విశాల మైన వివిధ భిక్షు విహారాలు మొదలైన వాటితో ఇక్షాకుల రాజధానిగా విరసిల్లిన విజయవురి ప్రాంతం సాగర్ గర్భంలో ముంపునకు గురికాకుండా వురావస్తు శాఖ అక్కడి విశేష సామాగ్రిని పరిరక్షించి నాగార్జునకొండ మ్యూ జియంలో భద్రపరి చింది. నాగార్జునకొండ లోయలో బౌద్ధ శిథిల అవశేషాలు, ఇక్షాకుల విజయ వురి శిథిలాలు ఏవిధంగా బయట పడ్డాయే వాటిని అదేవిధంగా పొందుపర్చారు. ఇక్షాకుల శిలాశాస నలు, వారి జీవిత విశేషాలు, చౌదా స్తంభాలు, తదితరమైనవి సైతం మ్యూజియంలో ఉన్నాయి. విరిగిపోయిన శిల్పాలను అతికించి వాటి పూర్వపు ఆకారాన్ని కళ్లకు కట్టడం ఈ మ్యూజియంలోని ప్రత్యేకత. ఇక్కడి శిలలు, గౌతమ బుద్ధుని జీవిత విశేషాలు, ఆయన జాతక కథలు, మొదలైన వాటిని విపులంగా విశదీకరిస్తాయి. ఇవి నాటి శిల్పుల పనితనానికి నిదర్శనంగా నిలుస్తాయి. మ్యూజియం చుట్టుపక్కల ఉన్న కొన్ని కట్టడాలు వాటి పరిస్థితులను కళ్ల ముందు నిలువుతాయి.



నాగార్జున విశ్వవిద్యాలయం

నాగార్జున విశ్వవిద్యాలయం శిథిలాల శేషాలు నాగార్జునకొండ లోయలో ఏవిధంగా ఉండేవో అదే విధంగా తిరిగి అమర్చారు. కష్ణానది తీరాన విశాల విస్తీర్ణంలో ఈ విశ్వవిద్యాలయం ఉండేది. ఇది ప్రాచీన కాలవు గురుకులం. ఇక్కడ గురుశిష్య నివాసాలు ఒకే దగ్గర ఉండేవి. సకల శాస్త్ర విజ్ఞాన కేంద్రమైన ఇది సమస్త విద్యలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచింది. ఈ విశ్వ విద్యాలయంలో చైత్యగహానికి తూర్పున మూడు భాగాల ద్వారం ఒకటి ఉంది. ఒకే విహార భాగం ఐదు గదులు కలిగి మధ్య భాగంలో 55అడుగుల చతురాస్త్రాకార మండపం ఉంది. దీన్ని విశ్వవిద్యాలయ లెక్చరర్ హాల్‌గా భావించేవారు. ఇక్కడ ఉన్న మరో మూడు గదులు బుద్ధ ధర్మ సంఘం, బౌద్ధ ఇక్షాక చిహ్నాలు కావచ్చని చరిత్రకారులు భావిస్తున్నారు. ఈ విశ్వవిద్యాలయంలో సర్క, తంత్ర, ఖనిజ, రసాయన, ఔషధ శాస్త్ర, శాస్త్రాలు, మాధ్యమిక వాద, మహాయాన వాదాలను చిత్తశుద్ధులైన పండితులు, ఆచార్యులు బోధించే వారు. విశ్వ ఇక్షాక గ్రంథం, విషధమగు రచయిత బుద్ధగోషుడు, ఆర్యదేవుడు, రాహువుడు, సిద్ధ నాగార్జునుడు మొదలైన వారు ఇక్కడ ఆచార్యులుగా పని చేసేవారు. ఇక్కడ విద్యను అభ్యసించేందుకు వివిధ దేశాల నుంచి తండోపతండాలుగా వచ్చేవారు.

హారతి దేవాలయం

విశ్వవిద్యాలయానికి కొద్ది దూరంలోనే హారతి దేవాలయం, దాని కింద చతుర్రస్తాకారంలో ఓ పెద్ద సరస్సు ఉంది. దీనికి నలు వైవులా మొట్లతో ఓడ్డు ప్రాంతాలు ఉన్నాయి. మెట్లపై గ్యాలరీ మాదిరిగా ఉండడంతో దీన్ని క్రీడాప్రాంతంగా భావించినా క్రీడా ప్రాంగణం మరో ప్రాంతంలో బయల్పడింది.

స్థాన వేదికం.. నాగార్జున కొండపై ఇక్ష్వాకుల రాజ్యసౌధ ప్రాగణ్యంలో కష్ణానదిని ఆనుకొని నిర్మించిన స్నానగట్టాల వేదికలు ఉన్నాయి. ఇది కేవలం స్నానాలకే కాక బస్సు సామాగ్రిని, నౌకల ద్వారా రవాణా చేయడానికి కాను రేవుగా సైతం వాడి ఉంటా రని తెలుస్తుంది. ఈ స్నానవు గట్టాలు నునుపైన నాపరాళ్లతో చేయబడి నది స్నానానికి ఎంతో సౌకర్యంగా ఉండేవి.

కాకతీయ కట్టడాలు.. మ్యూజియానికి సమీపంలోని కోట గోడలాంటి పెద్ద రాతి కట్టడం కాకతీయుల నాటి కట్టడంగా పరిగణిస్తున్నారు. కాకతీయులు ఈ ప్రాంతాన్ని సరిహద్దు సైనిక స్థావరంగా ఉపయోగించుకున్నరు అనడా నికి ఈకోట గోడలు ఇప్పటికి సైతం చెక్కుచెదరకుండా ఉన్నాయి. కోట గోడలకు సమీపంలో పక్కపక్కనే రెండు హిందూ దేవాలయాలు ప్రాచీనమైనవి దర్శనమిస్తున్నాయి. కాకతీయుల కాలంలో వీటిని నిర్మించారని చారిత్రక ఆధారాలను బట్టి తెలుస్తుంది. ప్రస్తుతం వీటి ఆలనాపాలన లేకపోవడంతో పాడుబడ్డ గబ్బిలాలకు ఆవాసాలుగా మారాయి.

మహా చైత్యం.. ఇది బుద్ధధాతువుపై కట్టిన అందాల చైత్యం. ఈ స్తూపం నుంచి తవ్వి తీసిన ధాతువును ప్రస్తుతం బుద్ధుడి మొదటి ప్రసంగం చేసిన స్థారానదిలో ఉంచి వూజలు చేస్తున్నారు. ఇది శరీరక స్థూప జాతికి చెంది నది. దీన్ని అంతర్భా గంలో బుద్ధ భగవానుడి అస్తికలు అమర్చబడి ఉన్నాయి. ఇది ప్రాచీన శిల్ప నిర్మాణ ప్రావీణ్యానికి నిదర్శనం. చక్రం, దాని ఆకులను ఇటుక గోడల్లా నిర్మించి ఆకుల మధ్య ఖాళీ స్థలాన్ని మట్టితో కప్పి స్తూపాకా రంగా తయారు చేసి ఉపరితల భాగాన్ని చుట్టుపక్కల పాలరాతి పలకలు కట్టి అర్ధగోలాకారంగా ఆశ్చర్యపోయేంత అందంగా దీనిని నిర్మించారు.ఇక మహా చైత్యం పక్కనే సింహాల విహారం శిథిలాలు ఉన్నాయి. ఈ విహారంలో బుద్ధుడి విగ్రహాన్ని స్థాపించారు. శాంతి సిరి ఈ విహారానికి ఎన్నో ధానధర్మాలు చేసి నట్లు చరిత్ర చెబుతుంది. ఇవికాక ఇంకా కుర్మశతికుండ, ఇక్షాకుల రాజసైదాలు, పతీసహజ మణగట్టం, ఆశ్వమేధ యాగశాల, తదితర కట్టడాలు సైతం నాగార్జునకొండలో నిక్షిత్తమై ఉన్నాయి.

ఆద్యాత్మికం... ఇలా మార్గమధ్యంలో నాగార్జున కొండను సందర్శించి ముందుకు సాగిపోతే.. 110 కిలోమీటర్ల దూరం ప్రయాణం తర్వాత శ్రీశైలానికి బోటు చేరుకుంటుంది. సాగర్లో ప్రయాణించినంత సేపూ ఆహ్లాదంతో నిండిపోయిన మనసు కాస్తా శ్రీశైలంలో అడుగు మోపగానే ఒక్కసారిగా ఆధ్యాత్మికతతో నిండిపో తుంది. అడుగు పెట్టగానే విఘ్నాలకు అధిపతి అయిన ఆ గణనాథుడు సాక్షి గణపతిగా దర్శనమిస్తాడు. అక్కడి నుండి ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒక్కటైన శ్రీశైలమల్లికార్జున స్వామి దర్శనంతో పాటు శిఖర దర్శనంతో మనసు దైవచిం తనలోకి వెళ్ళిపోతుంది. మనసారా ఆ బోళా శంకరుణ్ని స్మరిస్తే కోరిన కోర్కెలు ఇట్టే తీరుస్తాడని భక్తుల విశ్వాసం.శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామిని దర్శించుకున్న భక్తులు అక్కడి నుంచి కైలాస శిఖరానికి చేరుకుంటారు. అక్కడ వెలసిన నందిపై నవధాన్యాలు వేస్తే సకల పాపాలూ తొలగుతాయని భక్తుల నమ్మకం. ఇక ఈ శిఖరం పైనుండి చూస్తే ప్రకృతి అందాలకు ఎలాంటి వారైనా ముగ్ధులు కావలసిందే.అక్కడి నుండి నేరుగా పాతాళగంగకు బయలుదేరతారు. ఇక్కడే ఓ ట్విస్ట్ ఉంటుంది. అదేంటనుకుంటున్నారా? అక్కడి నుండి పాతాళగంగను చేరుకోవడానికి గాల్లో తేలుకుంటు వెళ్ళాల్సి ఉంటుంది. అదెలా అనుకుంటున్నారా? అక్కడి రోప్-వే ఉందిలెండి. మామూలుగా అయితే పాతా ళగంగకు వెళ్ళాలంటే 721 మెట్లు దిగి వెళ్ళాల్సి ఉంటుంది. అలా వెళ్ళలేని వారి కోసం టూరిజం శాఖ రోప్-వే ఏర్పాటు చేసింది. రోప్-వేలో ఎక్కి నదీ జలాలను దగ్గరగా తాకుతూ, పచ్చని చెట్ల సోయగాలను ఆస్వాదిస్తూ పాతాళగంగకు చేరుకోవడం జీవితంలో మరిచిపోలేరెవ్వరు. కొద్దిపాటి భయంతో, కాస్త ఎగ్జయిట్-మెంట్-తో కూడిన ఈ రోప్ జర్నీ పర్యాటకులకు మరిచిపోలేని అనుభూతినిస్తుంది.రోప్-వే ద్వారా పాతాళగంగకు చేరుకున్న తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక బోటులో పాతాళగంగలో సరదాగా బోటింగ్ చేసి అక్కడి నుండి పక్కనే ఉన్న ట్రైబల్ మ్యూజియంకి చేరుకుంటారు. ఆ మ్యూజియంలో శ్రీశైల వుణ్యక్షేత్ర విశిష్టతకు కారణమైన అనేక నిజాలు అక్కడ ఇంకా సజీవంగానే ఉన్నాయి. ట్రైబల్ మ్యూజియంలో నల్లమల్ల అడవుల్లో స్వామిని నెలకొల్పి నిత్యం వూజలు చేసిన మొదటి శ్రీశైల వూజారి అయిన మల్లన ప్రతిమ, అడవి జాతి అనవాళ్లను కాపాడే గిరిజనుల ప్రతిమలు సహజత్వానికి ఏ మాత్రం తీసిపోని విధంగా ఉంటాయి. వాటన్నింటినీ చూస్తుంటే స్వచ్ఛమైన అచ్చమైన పల్లెటూరి వాతావరణం ఉట్టిపడుతుంది.

అదరహో....శృంగార జగత్తు ఖజురహో!

అవి కొండలు కాదు.. మనసు దోచే కళాఖండాలు. ఆ రాళ్లల్లో నాట్యం చేసే జవరాళ్లున్నారు. మన నిత్య జీవితంలోని అనేక కోణాల్ని ఇక్కడి శిల్పాలు మన కళ్లకు కట్టినట్లు చూపిస్తాయి. మన భారతీయ శిల్పుల వందేళ్ల శ్రమకు ఆనవాళ్లుగా నిలిచి, చూస్తే చాలు అదరహో అనిపిస్తాయి ఖజురహో శిల్పాలు. ఛందేలా రాజపుత్రుల గొప్పతనాని నిదర్శనాలు ఖజురహో గుహాలయాలు. మన శిల్పుల కళాత్మక నైవుణ్యానికి, వైభవానికి ఈ గుహాలయాలు దర్పణాలు. ఖజురహో దేవాలయాల నిర్మాణానికి దాదావు వందేళ్లు పట్టింది. క్రీస్తుశకం 950-1050 మధ్య కాలంలో ఛందేలా రాజవుత్ర రాజులు ఈ గుహాలయాల నిర్మాణాన్ని చేపట్టారు.. మొత్తం 85 దేవాలయాల్లో ప్రస్తుతం 22 మాత్రమే నిలిచి ఉన్నాయి. ఖజురహో చుట్టూ 8 ద్వారాలతో కూడిన కుడ్యం ఉంటుంది. ప్రతి ద్వారం రెండు బంగారు కొబ్బరి కాండముల మధ్య ఉన్నది. సుమారు 8 చదరవు మైళ్ళ అంటే 21 చదరవు కిలో మీటర్ల విస్తీర్ణంలో ఉంది. ఒక్కసారి ఖజురహోను సందర్శిస్తే అదరహో అనాల్సిందే. అంతగా మన మనస్సులను ఆకర్శ స్తాయి ఖజురహో కళాఖండాలు. ఉత్తర భారతం లో ఇతర సాంస్కృతిక స్థానాల వలె ఖజురాహో దేవాలయాలు క్రీస్తు శకం 1100-1400 ల మధ్య ముస్లిం చొరబాటు దారుల చేత నేలమట్టం కాలేదు. చాలా కాలం నిర్లక్ష్యం తరువాత 19 వ శతాబ్దం లో బ్రిటీష్ వారు వీటిలో కొన్నింటిని కనిపెట్టారు. తవ్వకాలు మొదలు పెట్టారు. ఈ వురాతన ఖజురహో దేవాలయాలు యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపబడినాయి. ఇక్కడ నిర్మించిన దేవాలయాలు, హిందూ, జైన దేవాలయాల సమూహం. దీనికి ఆ పేరు హిందీ భాష నుండి మూలంగా వచ్చినది. హిందీలో ఖజూర్ అనగా ఖర్జూరము అని అర్ధం.

వెయ్యేళ్ల చరిత్రకు సాక్ష్యం.. భారతీయ సంస్కృతిలోని శృంగార తత్వాన్ని చాటి చెప్పే ఖజురహో మధ్యప్రదేశ్‌లో ఉంది. శృంగార రసాధిదేవతల చిత్రాలున్న ఖజురహో శిల్పకళా సౌందర్యాన్ని చూడాలంటే రెండు కళ్ళూ చాలవు. సుమారు వెయ్యేళ్ళ చరిత్ర కలిగిన ఈ విశిష్ట ఆలయాలు ఎన్నో ప్రకృతి బీభత్సాలకు గురయ్యాయి. ఎందరో దురాశాపరుల దాడులతో పాడైపోగా మిగిలిన ఆలయాల్లో జీవం ఉట్టిపడే శిల్పకళా సంపద ఈనాటికీ సందర్శకులను మంత్రముగ్ధుల్ని చేస్తోంది. వెయ్యేళ్ల క్రితం చందేలా రాజవంశీయుల పరిపాలనలో రాజధానిగా వెలుగొందిన ఖజురహో గ్రామం ఆ రాజుల పరిపాలన అంతమవడంతో అక్కడి అద్భుత శిల్ప సంపద కూడా మరుగున పడిపోయింది.

కాలక్రమంలో ఈ గ్రామం చుట్టూ చెట్లు పెరిగిపోయి ఒక అడివిలా మారిపోయింది. 1839 లో మళ్లీ ఖజురహో వెలుగు చూసింది. ఆనాడు చందేలా రాజులు మొత్తం 80 దేవాలయాలు నిర్మించగా నేడు 22 దేవాలయాలు మాత్రమే కన్పిస్తున్నాయి. ఈ ఆయలయాల మీద ఉన్న శిల్పాలు అపురూపమైనవే కాదు శృంగారాన్ని ఉద్దీపింపజేసేవిగా ఉంటాయి. వెయ్యేళ్లపాటు ఇంతటి కళా ప్రాశస్త్యాన్ని తనలో దాచుకున్న ఖజురహోను మరింతగా ప్రాచుర్యంలోకి తేవడానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఇందుకోసం ఈ చిన్నగ్రామంలో విమానాశ్రయాన్ని కూడా ఏర్పాటు చేయడం విశేషం.

అడుగడుగున గుడి ఉందీ.. అడుగడుగున గుడి ఉంది అందరిలో గుడి ఉంది అంటాడో సీనీ కవి. ఆమాట ఎందుకన్నాడో తెలియదు కాని, ఖజురహోలో మాత్రం మనకు అడుగడుగునా ఆలయాలు దర్శమిస్తాయి. అందులో ఆదినాథ దేవాలయం ఒకటి. జైన తీర్ధాందకరుడు ఆది నాధుడికి అంకితమైన ఆలయం ఇది. మరో జైన దేవాలయం ఘంటాయ్ గుడి.

ఇందులో వర్ధమాన మహావీరుడి తల్లి యొక్క 16 స్వప్నాల్ని ఆవిష్కరించే చిహ్నాలు ఉన్నాయి. గరుడ పక్షిపై ఉన్న జైన దేవత చిహ్నం కూడా ఇక్కడ ఉంది. ఇక్కడ ఉన్న జైన దేవాలయాల్లో కెల్లా అతిపెద్ద దేవాలయం పార్శ్వనాధ దేవాలయం. ఇది.ఉత్తరం దిక్కున ఉన్న కుడ్యాలపై చిత్రాలు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయి. నిజజీవితంలోని రోజువారీ కార్యక్రమాల్ని ఇవి ప్రతిబింబిస్తాయి. మొదటి తీర్థాంకరుడైన ఆదినాధుడి వృషభానికి ఎదురుగా ఉన్న సింహాసనం ఎంతో ఆకర్షణీయంగా ఉంది. 1860లో ఇక్కడ పార్శ్వనాధుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. విష్ణుమూర్తి గర్భగుడిలో దర్శనమిచ్చే ఆలయం చతుర్భుజ దేవాలయం. ఇందులోని శిల్పకళా సంపద చూపరులను కళ్లు మరల్చుకోనివ్వదు. అప్సర, కిన్నెర కింపురుషాదుల కుడ్య చిత్రాలు చాలా ఆకర్షణీయంగా దర్శమిచ్చే శివాలయం దూల్‌దాహ దేవాలయం సందర్శకులను ఎంతగానో ఆకర్శిస్తోంది. ఇక మాతానాగేశ్వర దేవాలయం. ఇది కూడా శివాలయమే.ఇందులో ఎనిమిది అడుగుల ఎత్తున్న లింగం ప్రసిద్ధి. ఎంతో ఆకర్శనీయంగా ఉంటుందీ ఆలయం. మరో వైష్ణవాలయం లక్ష్మణ దేవాలయం. ఇక్కడ త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల విగ్రహాలు ఉన్నాయి. విష్ణమూర్తి అర్ధాంగి లక్ష్మీదేవి విగ్రహం కూడా ఉంది. విష్ణుమూర్తి అవతారాలైన నరసింహావతారం,



వరాహావతరాలతో కూడిన విగ్రహం ప్రసిద్ధి చెందింది. ఇలాంటి వరాహావతారం వరాహ దేవాలయంలో కూడా తొమ్మిది అడుగుల ఎత్తుతో అలరారుతోంది.మూడు తలల బ్రహ్మ విగ్రహం దర్శనమిచ్చే అపురూప ఆలయం విశ్వనాథ దేవాలయం. ఎక్కడా లేని విధంగా ఇక్కడ మన పాపపుణ్యాల చిట్టాపద్దులు రాసే చిత్రగుప్తుని పేరుమీద ఆలయం ఉంది. అదే చిత్రగుప్త దేవాలయం. పేరులో చిత్రగుప్తుడు ఉన్నా ఇది మాత్రం సూర్య దేవాలయం. ఉదయించే సూర్యుడిని దర్శిస్తూ తూర్పు ముఖాన ఈ దేవాలయం ఉంది. ఇక ఖజురహోలోని గ్రానైట్‌తో తయారైన ఏకైక దేవాలయం చౌంసత్ యోగిని దేవాలయం. ఇక్కడి ఆలయాలలోకెల్లా.. అత్యంత ప్రాచీనకాలానికి చెందిన దేవాలయం ఇంది. అంటే క్రీశ900 శతాబ్దానికి చెందింది. ఇది కాళిమాతకు చెందిన ఆలయం.మరో చెప్పుకోతగిన ఆలయం ..కాందారియ మహాదేవ్ దేవాలయం.ఇది ఖజురహోలోని అతిపెద్ద దేవాలయం ఇది. దీని ఎత్తు 31 మీటర్లు. ఇది శివాలయం.

చూడదగిన ప్రదేశాలు... ఖజురహో నుంచి 32 కిలోమీటర్ల దూరంలో ఉన్న పన్నా నేషనల్ పార్క్.. ఇక్క డ ముఖ్యమైన విహారకేంద్రం. ఖజురహో నుండి అరగంట ప్రయాణం. చిరుత వులి, వులి, చింకారా, తదితర వన్యమృగాలకు ఈ పార్క్ ఎంతో ప్రసిద్ధి. నేషన ల్ పార్క్‌కు వెళ్లే దారిలో ఉన్న పాండవ జలపాతాలు పర్యాటకుల మదిని ఇట్టే ఆకట్టుకుంటాయి. ఇవే కాకుండా చుట్టుప్రక్కల వేణీసాగర్ డ్యాం, రాణె జలపాతాలు, రాంగ్వన్ సరస్సు, దూబెల మ్యూజియం ఇక్కడ ప్రసిద్ధిగాంచిన పర్యా టక ప్రదేశాలు. అంతేకాకుండా ఇక్కడి 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న అజయ్‌గఢ్ కోట కూడా ఎంతో ప్రసిద్ధిగాంచింది. ఈ ప్రాంతంలో కొండపైనున్న అ తిపెద్ద కోట ఇది. మరో అత్యంత వురాతన కోట కలింజర్. ఇది ఖజురహో నుండి ఉత్తరదిశగా 25 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.

ఎలా చేరుకోవాలి?.. రోడ్డు మార్గం ద్వారా వెళ్లాలంటే సాత్నా, హర్పలూర్, ఝాన్సీ, మహోబా నుంచి ఖజురహోకు బస్సులు ఉన్నాయి. ఇక రైలు మార్గం విషయానికి వస్తే.. ఖజురహో నుంచి 94 కిలోమీటర్ల దూరంలో హర్పలూర్, 61 కిలోమీటర్ల దూరంలో మహోబా నుంచి రైళ్లు ఉన్నాయి. ఢిల్లీ, చెన్నై నుంచి వచ్చే యాత్రీకులకు ఝాన్సీ నుంచి రైలు సదుపాయాలు ఉన్నాయి. ముంబై, కోల్‌కతా, వారణాసిల నుంచి వచ్చే వారి ముంబై అలహాబాద్ మార్గం ద్వారా సాత్నా నుంచి ఉన్నాయి.






cinema@suryaa.com
సూర్య సినిమా



ఉయ్యాలవాడు పూజతో ప్రారంభించాడు....

బుధవారం ఉదయం కొణిదెల ప్రొడక్షన్స్ సంస్థ కార్యాల యంలో పూజా కార్యక్రమాలతో మెగాస్టార్ చిరంజీవి 151వ సినిమా గ్రాండ్‌గా ప్రారంభమైంది. స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవిత చరిత్ర ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని కొణిదెల ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాంచ రణ్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఆగస్టు 22న మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని ఈ సినిమా టైటిల్‌తో పాటు, మోషన్ పోస్టర్ విడుదల చేయా లని దర్శక, నిర్మాతలు భావిస్తున్నారు. ఈ పూజా కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి, సురేఖ, అల్లు అరవింద్, పరుచూరి బ్రదర్స్, డాక్టర్ కె. వెంకటేశ్వరరావు తదితరులతో పాటు, చిత్ర నిర్మాత్ రాంచరణ్, దర్శకులు సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.



పవన్ యూరప్ టూర్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా నిర్మాణం నెమ్మదిగా సాగుతోంది. రాజకీయాల్లోనూ బిజీగా ఉన్న పవన్, షూటింగ్ కు పూర్తి సమయం కేటాయించకపోవటమే సినిమా ఆలస్యానికి కారణంగా తెలుస్తోంది.
షూటింగ్ వేగం పెంచాలని భావించిన చిత్రయూనిట్ త్వరలో ఓ భారీ ఫారిన్ షెడ్యూల్ ను ప్లాన్ చేస్తోంది. సెప్టెంబర్ 2న పవన్ పుట్టిన రోజు వేడుకలు ముగిసిన తరువాత విదేశాలకు వెళ్లనున్నారు. యూరప్ లో జరగనున్న ఈ షెడ్యూల్ తో దాదాపు షూటింగ్ పూర్తి చేసే ఆలోచనలో ఉన్నారు. ప్రస్తుతం రామోజీ ఫిలిం సిటీలో వేసిన సెట్ లో ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. పవన్ సరసన కీర్తి సురేష్, అను ఇమ్మాన్యూల్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ ను పవన్ పుట్టిన రోజు రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.

మహానుభావుడు ఫస్ట్‌లుక్ విడుదల



మంకమర్షియల్ చిత్రాలకు కేరాఫ్‌గా మారిన శర్వానంద్ హీరోగా, ఒక్క చిత్రంతోనే యూత్ హార్ట్ బీట్‌గా మారిన మెహ్రీన్ హీరోయిన్‌గా, క్రేజి దర్శకుడు మారుతి దర్శకత్వంలో యు.వి.క్రియోషన్స్ బ్యానర్‌లో వంశి, ప్రమోద్‌లు సంయుక్తంగా తెరకెక్కిస్తున్న చిత్రానికి మహానుభావుడు అనే టైటిల్ ని ఖరారు చేశారు. ఒక్క సాంగ్ మినహా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుం టుంది. ఈరోజు నుండి డబ్బింగ్ కార్యక్రమాలు జరుపుకుం టుంది. ఇటలీ, ఆస్ట్రియా, క్రోయెషియా లాంటి విదేశాల్లో మరియు పోలాచ్చి, రామెజిఫిల్మ్‌సిటి, హైదరాబాద్‌లోని అందమైన లోకేషన్స్‌లో షూటింగ్ జరుపుకుంది. ఆగస్ట్ 24న ఈ చిత్రానికి సంభందించి మొదటి లుక్ అండ్ మొదటి లుక్ టీజర్‌ని విడుదల చేస్తున్నారు. పక్కా ఫ్యామిలి ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది.
ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ.. రన్‌రాజారన్, ఎక్స్‌ప్రెస్ రాజా చిత్రాల తరువాత శర్వానంద్ హీరోగా చేస్తున్న మూడవ చిత్రం మహానుభావుడు. మారుతి చెప్పిన క్యారెక్టరైజేషన్ దాని నుండి వచ్చిన కామెడి చాలా బాగా నచ్చి వెంటనే చిత్రాన్ని తెరకెక్కించాము. ఒక్క సాంగ్ మినహా షూటింగ్ పూర్తయింది. ఈరోజు నుండి డబ్బింగ్ కార్యక్ర మాలు జరుపుకుంటున్నాము. విదేశాల్లో, ఇండియాలో ని పలు ప్రదేశాల్లో చిత్రాన్ని షూట్ చేశాము. అగస్టు 24న ఈ చిత్రం మెదటి లుక్‌ని, టీజర్‌ని విడుదల చేస్తాము. శర్వానంద్‌కి మాబ్యానర్‌లో మరో మంచి చిత్రంగా మహానుభావుడు నిలుస్తుంది. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి విజయదశమికి విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తు న్నాము. అని అన్నారు.



మంచు ఎంట్రీటైన్‌మెంట్స్ బ్యానర్ పై లక్ష్మి మంచు ప్రధాన పాత్ర

ప్రతీ చిత్రంతోనూ వైవిధ్యభరితమైన పాత్రలని పోషిస్తూ, నటిగా, నిర్మాతగా, సమాజ సేవకగా పేరుపొందిన మంచు లక్ష్మి ప్రధాన పాత్రలో, ఊ కొడతారా ఉలిక్కిపడతారా, గుండెల్లో గోదారి, దొంగాట వంటి మంచి పేరు తెచ్చుకున్న సినిమాల్ను నిర్మించిన్ మంచు ఎంట్రీటైన్ మెంట్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం.4 గా, విజయ్ యలంకంటి అనే కొత్త దర్శకుడిని పరిచయం చేస్తూ, నిర్మించనున్న చిత్రం ఈరోజు హెదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛ నంగా ప్రారంభమైంది. పూజానంతరం మంచుమనోజ్, మనోజ్ భార్య ప్రణతి, మంచు లక్ష్మి కూతురు విద్యా నిర్వాణ స్క్రిప్ట్‌ను నిర్మాత మంచు లక్ష్మి, డైరెక్టర్ విజయ్ లకు అందించారు.
అనంతరం నటి, నిర్మాత మంచు లక్ష్మి మాట్లాడుతూ, చాలా రోజుల తర్వాత మా బ్యానర్ నుంచి వస్తున్న సినిమా ఇది. నిజం కాని విషయాన్ని నిజమని భావించే ఓ యువత కథ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమా, మనిషి ఎమోషన్స్, రిలేషన్‌షిప్స్ చుట్టూనే కథంతా తిరుగుతుంది. ఇన్ని రోజుల తర్వాత మళ్ళీ డైరెక్టర్ విజయ్ అందించిన మంచి కథతో మీ ముందుకు వస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. విజయ్ ఇప్పటికే ఈగ్, బాహుబలి-1 సినిమాలకు రాజమౌ ళిగారి దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాడు. ఈ సిని మాతో ఖచ్చితంగా తన ప్రతిభను నిరూపించుకుంటాడు అన్నారు. సినిమాతో పాటూ యప్ టీవీ ఆధ్వర్యంలో ఓ వెబ్ సిరీస్‌ను కూడా మొదలపెట్టబోతు న్నాం. వీటికి సంబం ధించిన నటీనటులు, సాంకేతిక నిపుణులు మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడిస్తామన్నార.



నూతన నటీ నటులతో వి ఎస్ క్రియేటివ్ సినిమా

వి.ఎస్.క్రియేటివ్ వర్క్స్ బేనర్‌పై రాహుల్ విజయ్ హీరోగా నూతన చిత్ర ప్రారంభోత్సవం గురువారం హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో ప్రారంభమైంది. రాము కొప్పుల దర్శ కత్వం వహిస్తున్న ఈ చిత్రానికి దివ్య విజయ్ నిర్మాత. ఈ చిత్ర తొలి సన్నివేశానికి వి.వి.వి నాయక్ క్లాప్ కొట్టగా, విజయన్ మాస్టర్ కెమెరా స్విచ్చాన్ చేశారు. పూరి జగన్నాథ్ గౌరవ దర్శకత్వం వహించి యూనిట్‌ను ఆశీర్వదించారు. అనంతరం దర్శకుడు రాము కొప్పుల విశే షాలు తెలుపుతూ నేను సుకుమార్ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేసాను, నేను చెప్పిన కథ నచ్చడంతో విజయ్‌గారు నాకు దర్శకత్వం అవకాశం ఇచ్చారు. రాహుల్, విజయ్ దివ్యగా రికి నా కృతజ్ఞతలు. రాహుల్‌గారితో ఏడాదిన్నరగా ట్రావెల్ చేస్తున్నాను. రాహుల్‌కి సరిపోయే కథ. స్క్రిప్ట్ ఎక్స్‌ట్రార్డినరీగా వచ్చింది. నిర్మాత దివ్య విజయ్ మాట్లాడుతూ ఈ సినిమాతో రాహుల్ విజయ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నాం. మేఘానంద్, సత్యానంద్‌గారి వద్ద రాహుల్ ట్రయినింగ్ తీసుకున్నాడు. హీరోయిన్ ఫైనలైజ్ కావాలి. ఈ నెల 21న షూటింగ్ ప్రారంభం అవుతుంది. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్‌లో జరిగే షెడ్యూల్స్‌తో సినిమా పూర్తవుతుందని అన్నారు. రాముగారు మంచి కథ చెప్పారు. సినిమా లవ్, అండ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్. లవ్ మెయిన్ ఎలిమెంట్‌గా మిగిలిన ఎలిమెంట్స్‌గా అన్ని దానికి లింక్ అయ్యి ఉంటాయన్నారు హీరో రాహుల్ విజయ్. ఇక ఫైట్ మాస్టర్ విజయ్ మాట్లాడుతూ ముప్పై ఏళ్లుగా ఇండస్ట్రీ నాకెంతో అండగా నిలబడింది. నేను ఇండస్ట్రీకి చాలా రుణపడిపోయాను. ఆ రుణం తీర్చుకోవడానికి నేను మా అబ్బాయి రాహుల్ విజయ్‌ను హీరోగా, దివ్య విజయ్‌ను నిర్మాతగా పరిచయం చేస్తున్నాను. దర్శకుడు రాము చెప్పిన కథ బాగా నచ్చింది. నన్ను ఆదరించిన తరహాలోనే మా అబ్బాయి, అమ్మాయిని ఆదరించాలని కోరుకుంటున్నానన్నారు.
రాహుల్ విజయ్, రాజేంద్రప్రసాద్, మురళీశర్మ, పవిత్ర లోకేష్, పోసాని కృష్ణమురళి, రఘుబాబు, వెన్నెల కిషోర్, ఈశ్వరీరావు, గొల్లపూడి మారుతీరావు, సత్యం రాజేష్, జోష్ రవి తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: మణిశర్మ, సినిమాటోగ్రఫీ: చోటా కె.నాయుడు, ఎడిటింగ్: నవీన్ నూలి, ఫైట్స్: విజయ్, ఆర్ట్: చిన్నా, సాహిత్యం: శ్రీమణి, పి.ఆర్.ఒ: వంశీ కాకా, లైన్ ప్రొడ్యూసర్: రాజు ఓలేటి, నిర్మాత: దివ్య విజయ్, రచన, దర్శకత్వం: రాము కొప్పుల.

ఈ చిత్రం నా బిడ్డ లాంటిది

హీరోయిన్ తాప్సి పన్ను

ఎన్నో హిట్ సినిమాలలో నటించిన తాప్సి పన్ను కెరీర్ ఇటీవలి కాలంలో ఈమె జోరు కాస్త తగ్గిందనే చెప్పాలి. అయినా ఏమాత్రం జంక కుండా వచ్చిన అవకాశాలన్నీ అందివుచ్చుకుంటూ చేతినిండా సినిమాలు చేస్తూ కనపడుతూ ఉంటుంది ఢిల్లీ భామ. ప్రస్తుతం ఈ బ్యూటీ మహి వి.రాఘవ్ దర్శకత్వం లో 70 ఎం.ఎం. ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మిస్తున్న 'ఆనందోబ్రహ్మ' చిత్రం తో బిజీగా ఉంటూ ప్రమోషన్ లో పాల్గొని మీడియా తో ముఖా ముఖి గావించారు.

ఆనందో బ్రహ్మ చిత్రం కాన్సెప్ట్ ఏంటి?
చాలా కొత్త కాన్సెప్ట్. దెయ్యాలు మనుషులంటే భయమా అనే ప్రధాన కతాంశం తో తెరకెక్కింది.

హారర్ జోనర్ అంటే మీకు ఇష్టమా?
అలా ఏం లేదండి...కామెడీ, థ్రిల్లర్, గ్లామర్, లేడీ ఓరియెంటెడ్ ఇలా అన్నీ జోనర్స్ ఇష్టం. కథకు తగ్గ పాత్రను చేసుకుంటూ పోతానంతే..

దెయ్యాలంటే భయపడుతారా మీరు?
నేను దెయ్యం, దేవుడు అంటే పెద్దగా నమ్మను, ఇక భయమెం దుకు ఉంటుంది.

ఆనందో బ్రహ్మ టైటిల్ టైటిల్ ఎవరు పెట్టారు?
డైరెక్టర్ మహి పెట్టారు.. కథకు అప్ట్ అనిపించి తానె పెట్టారట.

ఈ చిత్ర స్టోరీ ఎలా ఉండబోతోంది?
ప్రధానంగా నాలుగు పాత్రల చుట్టూ తిరిగే చిత్రమిది. దెయ్యాలు మనుషులకు భయపడితే ఎలా ఉంటుందన్న అంశంతో ఈ చిత్రాన్ని మలిచాం. శ్రీనివాసరెడ్డి, వెన్నెల కిషోర్, తాగుబోతు రమేష్, షకలక శంకర్‌లు తమ తమ పాత్రలలో ఎంతగానో ఒదిగిపోయారు. ఒకరిని మించి మరొకరు బాగా చేయాలని పోటీపడ్డారు. అందుకే సినిమా బాగొచ్చింది.

ఘాజి లాంటి పెద్ద చిత్రం తరువాత ఇంత చిన్న సినిమా చేయడానికి కారణం?
కంటెంట్ బాగుంటే చిన్న సినిమా నా, పెద్ద సినిమా నా అని చూడరు ఏ నటీనటులైనా.. అలాగే ఆర్డినరీ పాత్ర నా కాదా అని కూడా చూడరు. అదేవిధంగా ఈ చిత్రంలో హీరోయిన్, హీరో అనేది ఎవరూ ఉండరు, కథే ప్రదానం కనుకే ఈ సినిమా చేయడానికి అంగీకరించాను.

మీరు ఏ జోనర్ ను ఎంజాయ్ చేస్తారు?
అనీ జోనర్‌లను బాగా ఎంజాయ్ చేస్తాను, నాకు వచ్చిన ప్రతి అవకాశానికి న్యాయం చేయడం వరకే చూస్తాను.

డైరెక్టర్ మహి గురుంచి చెప్పండి?
నిజంగా చాలా టాలెంటెడ్ పర్సన్, చాలా క్లారితో వర్క్ చేస్తాడు, నటించే వారికి పూర్తీ స్వేచ్ఛను ఇస్తారు, వారు ఒక పాత్ర గురుంచి డిస్కస్ చేసే అవకాశాన్ని కూడా ఇస్తారు. రియల్లీ సచ్ ఎ స్వీట్ పర్సన్.

ఈ చిత్రానికి మీరు ప్రమోషన్ ఎక్కువగా చేయడానికి ఉద్దేశ్యం ఏంటి?
ఆనందో బ్రహ్మ చిత్రం నాకు బిడ్డలాంటిది, ఎందుకంటె ఈ చిత్ర స్క్రిప్ట్‌లో వర్క్‌లో కూడా నేను దగ్గరుండి పని చేసాను, ఒక మంచి కష్ట ప్రేక్షకులకు చేరాలని ప్రతి ఆర్టిస్ట్‌కు ఉం టుంది. అదే నేను చేస్తున్నా.. నటించే ప్రతి ఒక్కరూ నా అను కున్నప్పుడే ఆ సినిమా బాగా వస్తుంది.

మీ పెళ్లి ఎప్పుడు?
ప్రస్తుతానికి హ్యాపీగా ఉన్నాను, అయినా దానికి చాలా టైం ఉంది. పెళ్లి అయినంత మాత్రాన హీరోయిన్ కెరీర్ అయిపో యింది అనే అపోహ చాలా మందిలో ఉంది. శ్రీదేవి గారు నటించే చిత్రాలు చూడాలని ఇప్పటికీ కోరుకుంటారు. ఇప్పట్లో నాకు పెళ్లి చేసుకునే ఉద్దేశ్యమే లేదు..

మీ నెక్స్ట ప్రాజెక్ట్స?
బాలీవుడ్‌లో జుద్వా 2 విడుదలకు సిద్ధమవు తోంది, తెలుగులో 2 చిత్రాలు డిస్కషన్‌లో ఉన్నాయి అంటూ ముగించారు.



హ్యాపీగా ఉన్నాను, అయినా దానికి చాలా టైం ఉంది. పెళ్లి అయినంత మాత్రాన హీరోయిన్ కెరీర్ అయిపో యింది అనే అపోహ చాలా మందిలో ఉంది. శ్రీదేవి గారు నటించే చిత్రాలు చూడాలని ఇప్పటికీ కోరుకుంటారు. ఇప్పట్లో నాకు పెళ్లి చేసుకునే ఉద్దేశ్యమే లేదు..



ఇండియాపై చైనా 'తీన్మార్' టీవీ షో : ఇది భారత్ ఏడు పాపాలు చేసిందట!

బీజింగ్ : డోక్లామ్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై చైనా అధికారిక న్యూస్ ఏజెన్సీ 'గ్జిన్హువా' ఓ 'తీన్మార్' షోను ప్రసారం చేసింది. భారత్ ఏడు పాపాలు చేసిందని ఆరోపిస్తూ, '7 సిన్స్ ఆఫ్ ఇండియా: ఇట్స్ టైమ్ ఫర్ ఇండియా టూ కన్ఫెస్ ఇట్స్ సెవెన్ సిన్స్' పేరిట ఓ కథనాన్ని ప్రసారం చేసింది. ఓ సిక్కు వేషధారణలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, అతను ఇండియా గురించి వ్యంగ్యంగా మాట్లాడుతున్నట్లు సూచించింది. నిస్సందేహంగా చైనాకు చెందిన డోక్లామ్ ప్రాంతంలో భారత సరిహద్దు దళాలు వచ్చి తిష్ట వేశాయని, చైనా బలాన్ని తక్కువగా అంచనా వేస్తున్నాయని ఆరోపించింది. భారత్ ఏడు పాపాలు ఇవేనంటూ, చొరబాటు, ద్వైపాక్షిక నిబంధనల అతిక్రమణ, అంతర్జాతీయ చట్టాలను పాటించక పోవడం, అంతర్జాతీయంగా అయోమయం కలిగించడం, బాధితుడిపైనే తప్పు నెట్టివేసే ఆలోచన, పొరుగున ఉన్న చిన్న దేశాలను భయాందోళనలకు గురి చేస్తుండడం, తెలిసి కూడా తప్పు చేయడం వంటివి చేస్తోందని పేర్కొంది. భూటాన్‌ను భయపెట్టి చైనాకు వ్యతిరేకంగా మార్చుకొంటోందని ఆరోపించింది. జరుగుతున్న పరిణామాలను చూసి చైనా ఊరికనే ఉండదని హెచ్చరించింది. బ్రిటీష్ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం, డోక్లామ్ తమదేనని స్పష్టం చేసింది.

పశ్చిమ బెంగాల్‌లో ప్రభావం చూపని బీజేపీ

- స్థానిక ఎన్నికల్లో తృణమూల్ క్లీన్ స్వీప్
- మధ్యప్రదేశ్‌లో పుంజుకున్న కాంగ్రెస్
- తన స్థానాలను నిలుపుకున్న బీజేపీ
- ఈ ఫలితాలు మార్పునకు సంకేతమన్న కాంగ్రెస్

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లోని ఏడు యూఎల్బీ (అర్బన్ లోకల్ బాడీస్) లకు జరిగిన ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ క్లీన్ స్వీప్ దిశగా పయని స్తోంది. ఈ నెల 13న ఎన్నికలు జరగగా, గురువారం ఉదయం నుంచి ఓట్ల లెక్కింపు జరుగుతోంది. ధూప్‌గురి మునిసిపాలిటీలో 16 వార్డులు ఉండగా, 12 వార్డుల్లో తృణమూల్ గెలిచింది. పున్స్ కురా మునిసిపాలిటీలో 18 వార్డులు ఉండగా, 10 వార్డులను తృణమూల్ గెలుచుకుంది. మిగతా వార్డుల కౌంటింగ్ కొనసాగుతోంది. హల్దియా మునిసిపాలిటీలో 29 వార్డులు ఉండగా, తృణమూల్ ఇప్పటికే 17 వార్డుల్లో గెలిచి మెజారిటీ సాధించింది. నల్‌హాటీ మునిసిపాలిటీలో 16 వార్డులు ఉండగా, టీఎంసీ 14 వార్డుల్లో విజయం సాధించింది. బునియాద్‌పూర్‌లో 14 వార్డులు ఉండగా, అధికార టీఎంసీ 13 వార్డులను గెలుచుకుంది. నోటిఫైడ్ ఏరియాగా ఉన్న కూపర్స్ క్యాంప్‌లోని 12 వార్డులనూ తృణమూల్ క్లీన్ స్వీప్ చేసింది. ఇదే సమయంలో ఖాళీగా ఉన్న కొన్ని పురపాలికల్లోని వార్డులకు ఎన్నికలు జరగగా, అన్నింటిలో తృణమూల్ అభ్యర్థులు విజయం సాధించారు. కాగా, ఈ ఎన్నికల్లో బీజేపీ ఎక్కడా ప్రభావం చూపకపోవడం గమనార్హం.



పశ్చిమ బెంగాల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో తృణమూల్ క్లీన్ స్వీప్: పశ్చిమ బెంగాల్‌లోని ఏడు స్థానిక సంస్థలకు నిర్వహించిన ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. ఈ ఎన్నికల్లో తృణమూల్ విజయం సాధించి తన సత్తా చాటుకుంది. ఈస్ట్ మిద్నాపూర్‌లోని రెండు మునిసిపాలిటీలకు, దక్షిణ దినాజ్‌పూర్, బీర్భుమ్, జల్పాయిగురిలోని ఒక్కో మునిసిపాలిటీతో పాటు దుర్గాపూర్ మునిసిపల్ కార్పొరేషన్ (డీఎంసీ), నదియా జిల్లాలోని కూపర్స్ క్యాంప్ నోటిఫైడ్ ఏరియాకు ఈ నెల 13న ఈ ఎన్నికలు నిర్వహించారు. ప్రతిష్ఠాత్మక హల్దియా మునిసిపాలిటీలో మొత్తం 29 స్థానాలను తృణమూల్ కైవసం చేసుకుంది. పన్స్‌కురాలో మొత్తం 18 స్థానాలకు గాను పదిహేడింటిని తృణమూల్ తన ఖాతాలో వేసుకుంది. ఒక్క స్థానాన్ని మాత్రమే బీజేపీ దక్కించుకుంది. దుర్గాపూర్ మునిసిపల్ కార్పొరేషన్ లో మొత్తం 43 స్థానాలను తృణమూల్ దక్కించుకోవడం విశేషం. దీంతో, తృణమూల్ కార్యకర్తలు, నాయకులు సంబరాల్లో మునిగిపోయారు. మార్పునకు సంకేతం: మధ్య ప్రదేశ్‌లో జరిగిన పురపాలక, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యంలో ఉన్నప్పటికీ, కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకుంది. ఎన్నికలకు ముందు పోలీసుల కాల్పుల్లో ఐదుగురు రైతులు మరణించడం, తమకు గిట్టుబాటు ధర లభించడం లేదని రైతుల ఆందోళన మొదలైన ఉద్రిక్తతల నేపథ్యంలో, తాజా ఎన్నికల ఫలితాలు మార్పునకు సంకేతమని కాంగ్రెస్ వర్గాలు వ్యాఖ్యానించాయి. మొత్తం స్థానాల్లో బీజేపీ 26 స్థానాల్లో విజయం సాధించగా, కాంగ్రెస్ 14 చోట్ల విజయ భేరీ మోగించింది. జ్యోతిరాదిత్య సింథియా సొంత ప్రాంతమైన దర్శాను మాత్రం కాంగ్రెస్ పోగొట్టుకుంది. ఎన్నికల ఫలితాలపై స్పందించిన ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బీజేపీపై ప్రజలకు నమ్మకం సడలలేదని అన్నారు. తమ సిట్టింగ్ స్థానాలను తాము గెలుచుకున్నామని తెలిపారు. రైతుల ఆందోళనలు ఏమీ ప్రభావం చూపలేదని తెలిపారు. కాగా, 2012లో జరిగిన స్థానిక ఎన్నికల్లో 37 పురపాలికల్లో బీజేపీ 25 చోట్ల గెలవగా, కాంగ్రెస్, ఇండిపెండెంట్లు ఆరేసి స్థానాల్లో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇక ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 14 చోట్ల గెలిచింది. ఈ ఫలితాలు తమకెంతో ఆనందాన్ని కలిగించాయని కాంగ్రెస్ అధికార ప్రతినిధి కేకే మిశ్రా తెలిపారు. నాలుగు చోట్ల కేవలం వందల ఓట్ల తేడాతో తాము ఓడిపోయామని, బీజేపీ పాలన ప్రజలకు నచ్చడం లేదని ఈ ఎన్నికలతో అర్థమైందని అన్నారు.

జయ మృతిపై జ్యుడీషియల్ విచారణ



చెన్నై : తమిళనాడు ముఖ్యమంత్రి ఎడప్పాడి కె పళనిస్వామి సంచలన నిర్ణయం తీసుకున్నారు. దివంగత ముఖ్యమంత్రి జయలలిత మృతిపై జ్యుడీషియల్ విచారణ జరిపేందుకు ఏక సభ్య కమిషన్ ఏర్పాటు కు ఆయన ఆదేశాలు జారీ చేశారు. రిటైర్ట్ జడ్జి నేతృత్వంలో ఈ కమిషన్ ఏర్పాటు అవుతుందని పళని తెలిపారు. పోయస్ గార్డెన్‌లోని జయ నివాసం వేద నిలయాన్ని స్మారక కేంద్రంగా మారుస్తామని చెప్పారు. పళనిస్వామి ఆదేశాల పట్ల పన్నీర్‌సెల్వం వర్గీయులు ఆనందం వ్యక్తం చేశారు. శశికళ, దినకరన్‌లకు చెక్ పెట్టే క్రమంలో పళని, పన్నీర్ వర్గాలు ఏకం కానున్నాయి. అయితే, విలీనం కావడానికి పన్నీర్‌సెల్వం రెండు షరతులు పెట్టారు. అందులో ఒకటి జయ మృతిపై విచారణ జరిపించడం కాగా... రెండోది పార్టీకి దూరంగా శశికళ, దినకరన్‌లను తరిమికొట్టడం. ఈ క్రమంలో పన్నీర్ షరతులలో ఒకటి నెరవేరినట్టైంది. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీని పన్నీర్‌సెల్వం కలిసిన తరువాత అన్నా డీఎంకేలోని పరిణామాలు వేగంగా మారిపోయాయి. ఇరు వర్గాలు ఒక్క తాటిపైకి వచ్చేందుకు ముందడుగు వేశాయి.

పాకిస్తాన్ కంటే ప్రతిపక్షాలే ప్రమాదకరం

ఉమాభారతి సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : కేంద్ర జల వనరుల శాఖ మంత్రి ఉమాభారతి ప్రతిపక్షాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్, చైనాల కంటే ప్రతిపక్షాలే ప్రమాదకరమని ఆమె అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన సందర్భంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతి బాగుందని ఉమాభారతి ప్రశంసించారు. నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని ఆమె చెప్పారు. నిర్ణీత గడువు లోగానే ప్రాజెక్టు పూర్తవుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ఒడిశాకు వెళ్లి ఈ ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆమె ఆరోపించారు. ట్రైబ్యునల్ అనుమతుల మేరకే ఎత్తు ఉండగా, ఎత్తు పెంచుతున్నారని ప్రతిపక్షాలు ఒడిశాలో రాద్ధాంతం చేస్తున్నాయని మంత్రి మండిపడ్డారు.

విషపు నురగలు కక్కుతున్న బెంగళూరు సరస్సులు



బెంగళూరు : గార్డెన్ సిటీ, గ్రీన్ సిటీగా పేరు గాంచిన కర్నాటక రాజధాని బెంగళూరులో సరస్సులు విష రసాయనాలతో కూడిన నురగలు కక్కుతున్నాయి. ఈ నురగలు దగ్గరలోని ఇళ్ల మధ్య లోకి, రోడ్లపైకి వచ్చి పడుతుండడంతో ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నారు. కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో ఇక్కడి వార్తేర్, బెల్లందూర్ సరస్సులకు పుష్కలంగా నీరు వచ్చి చేరింది. అయితే, సమీపంలో ఉండే కంపెనీల నుంచి వచ్చే వ్యర్థపదార్థాలు, రసాయనాలు ఈ సరస్సులలో కలుస్తుండడంతో అందులోని నీరు విషతుల్యంగా మారడం, తద్వారా విష పూరిత నురగ ఏర్పడడం జరుగుతోంది. కాగా, 1890 తరువాత ఎన్నడూ లేనంతగా ఈ ఏడాది ఆగస్టులో బెంగళూరులో అధిక వర్షపాతం నమోదైంది. గతంలో బెల్లందూర్ సరస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగిన సంఘటన జరిగింది. సరస్సులో రసాయనాలు ఉండడంతోనే మంటలు చెలరేగుతున్నట్టు నాడు తెలిసింది. కాగా, ఈ విషయమై కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందిస్తూ, సరస్సుల నుంచి విషపూరిత నురగ రాకుండా చేసేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటోందని, మరి రెండేళ్లలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని చెప్పారు.

కిమ్ జాంగ్ ఉన్‌ను పొగిడేసిన డొనాల్డ్ ట్రంప్



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ద్వేషాన్ని కానీ, ప్రేమను కానీ మనసులో దాచుకోరు. ఏ భావోద్వేగాన్నైనా ట్విట్టర్ వేదికగా కక్కేస్తారు. అమెరికా అధ్యక్ష పదవి చేపట్టిన నాటి నుంచి ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్‌పై ట్రంప్ కారాలు మిరియాలు నూరిన సంగతి తెలిసిందే. 'తెలివి తక్కువ వాడు' అంటూ కిమ్‌పై నోరు పారేసుకున్నారు. ఎగ్రస్త్రాలు చేస్తే ఉత్తర కొరియాను బూడిద కుప్పగా మార్చేస్తానని గతంలో ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్ ఇప్పుడు ఒక్కసారిగా కిమ్ జాంగ్ ఉన్‌పై ప్రశంసలు కురిపించి ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తారు. దాని వివరాల్లోకి వెళితే, అమెరికాలోని ప్రధాన పట్టణాలు తమ క్షిపణుల పరిధిలోకి వచ్చాయని, గువామ్ దీవిని బూడిద కుప్పగా మార్చి చూపిస్తానని హెచ్చరించిన కిమ్ జాంగ్ ఉన్ చైనా సూచనలతో ఆ దాడిని వాయిదా వేశారు. ఈ మేరకు కొరియా అధికారిక న్యూస్ ఏజెన్సీ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీనిపై ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. ట్విట్టర్‌లో ఆయన 'ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ తెలివైన, బాధ్యతాయుతమైన నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యామ్నాయ నిర్ణయం విపత్కరమైనది, ఆమోదయోగ్యం కానిది అయి ఉండేది' అని ట్వీట్ చేశారు.

ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదరింపు

ఉలిక్కిపడ్డ దేశ రాజధాని



న్యూఢిల్లీ : ఢిల్లీ హైకోర్టులో బాంబు ఉందంటూ వచ్చిన ఫోన్ కాల్‌తో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ వార్త బయటకు పొక్కడంతో, దేశ రాజధాని ఉలిక్కి పడింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు జడ్జిల తో సహా కోర్టులో ఉన్నవారందరినీ బయట కు పంపించేశారు. పోలీసులతో పాటు, బాంబ్ స్క్వాడ్ రంగంలోకి దిగి అణువణువునూ క్షుణ్ణంగా తనిఖీలు జరుపుతోంది. ముందు జాగ్రత్త చర్యగా అగ్నిమాపక సిబ్బంది కూడా అక్కడకు చేరుకుంది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

ఇండియా, చైనా మధ్య ఏ క్షణమైనా యుద్ధం: విదేశీ మీడియా



న్యూఢిల్లీ : ఇండియా, చైనా మధ్య సరిహద్దు వివాదం రోజురోజుకూ పెరుగుతోందని, ఈ రెండు దేశాల మధ్య ఏ క్షణమైనా యుద్ధం ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయని విదేశీ మీడియా హెచ్చరిస్తోంది. గడచిన రెండు నెలలుగా హిమాలయాల ప్రాంతంలోని డోక్లామ్ రీజియన్‌లో ఇరు దేశాలూ సైన్యాన్ని మోహరించాయని, ఉద్రిక్తతలను సద్దుమణిగేలా చేసేందుకు ఇప్పటి వరకూ చర్చలు ప్రారంభం కాలేదని, సమస్యకు కారణం మీరంటే మీరని రెండు దేశాలూ ఒకరిని ఒకరు రెచ్చగొట్టుకుంటున్నాయని 'ది వాషింగ్టన్ పోస్ట్' ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ఈ ప్రాంతం తమదంటే, తమదని రెండు దేశాలూ వాదిస్తున్న విషయాన్నీ ప్రస్తావించింది. వెనక్కు తగ్గేందుకు ఏ దేశమూ సుముఖంగా లేదని, ఏక్షణమైనా సైనికుల మధ్య కాల్పులతో యుద్ధం ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. చైనాతో సుమారు 2,220 కిలో మీటర్ల సరిహద్దులను భారత్ పంచుకుంటుండగా, గడచిన 50 సంవత్సరాల కాలంలో, సరిహద్దుల్లో ఒక్క తుపాకీ కూడా పేలలేదని, ఇప్పుడు మాత్రం పరిస్థితి భిన్నంగా ఉందని అంచనా వేసింది. భారత్, చైనా మధ్య స్నేహ బంధం గత మూడు దశాబ్దాల కాలంలో ఎన్నడూ లేనంత సంక్లిష్ట స్థితికి చేరిందని అంతర్జాతీయ నిపుణులు అభిప్రాయపడుతున్నట్టు 'ది వాషింగ్టన్ పోస్ట్' పేర్కొంది.


సీఎం పళనిస్వామి రాజీనామా చేయాల్సిందే



చెన్నై : తమిళనాడు ముఖ్యమంత్రి ఎడప్పాడి కె పళనిస్వామిపై ప్రముఖ సినీ నటుడు కమలహాసన్ మరోమారు విరుచుకుపడ్డారు. ఆయన తక్షణం తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పళని ప్రభుత్వంలో రాష్ట్రంలో అవినీతి, లంచగొండితనం విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయని ఆరోపించిన ఆయన ఇంత జరుగుతున్నా ఏ ఒక్క పార్టీ కూడా పళని రాజీనామాకు డిమాండ్ చేయకపోవడం ఆశ్చర్యంగా ఉందని ట్వీట్ చేశారు. మరింత మెరుగైన తమిళనాడే తన లక్ష్యమని పేర్కొన్నారు. తన గొంతును బలపరిచేదెవరని మరో ట్వీట్‌లో ప్రశ్నించారు. కమల్ ట్వీట్లపై తమిళ మంత్రి కేటీ రాజేంద్ర బాలాజీ, అన్నా డీఎంకే ఎంపి అన్వహర్ రాజాహ స్పందించారు. కమల్ ప్రకటనలు సినిమా స్టైల్‌లో ఉన్నాయని విమర్శించారు. ఆయన శత్రుత్వ భావనతో రగిలిపోతున్నారని ఆరోపించారు.

రంజాన్ పేరిట రోడ్లపై నమాజులు వద్దు

యోగి ఆదిత్యనాథ్ వివాదాస్పద వ్యాఖ్యలు



లక్నో : ముస్లింలు లక్ష్యంగా పలు విధానాలను ప్రకటిస్తున్న ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మరొక వివాదాస్పద సూచన చేశారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లింలు రోడ్లపైకి వచ్చి నమాజ్ చేయడం సరి కాదని ఆయన అన్నారు. యూపీ పోలీస్ స్టేషన్లలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకోవడం ఆపేయాలని తాను కోరలేనని అన్నారు. కృష్ణాష్టమి వేడుకలను గత ప్రభుత్వం సరిగ్గా నిర్వహించలేదని చెప్పారు. ఈ వేడుకను ఇకపై అంగరంగవైభవంగా జరుపుకుందామని ఆయన పిలుపు ఇచ్చారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా దేశంలో ప్రతి ఒక్కరూ తమ వేడుకలు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.

కోడలికి నరకయాతన చూపిస్తున్నాడని కొడుకును హతమార్చిన తల్లి



ముంబయి : మాదక ద్రవ్యాలకు అలవాటు పడి, ప్రతి రోజు కోడలికి నరకయాతన చూపిస్తున్న కొడుకును కన్నతల్లి హతమార్చిన సంఘటన ముంబయిలో జరిగింది. మన్ఖుర్ద్ ప్రాంతానికి చెందిన నదీమ్‌కు మాదక ద్రవ్యాలు తీసుకునే అలవాటు ఉంది. పెళ్లి చేస్తే బాగుపడతాడనుకుని అతని తల్లి అన్వారీ రెండేళ్ల క్రితం అలహాబాద్‌కు చెందిన యువతితో వివాహం చేసింది. అయినా నదీమ్‌లో ఎలాంటి మార్పు రాకపోగా ఏదో ఒక వంకతో ప్రతి రోజు భార్యను చావగొట్టేవాడు. అతను బాధలు తట్టుకోలేక ఐదు నెలలకే ఆమె తన పుట్టింటికి వెళ్లిపోయింది. తరువాత అత్త వచ్చి నచ్చజెప్పడంతో తిరిగి కాపురానికి వచ్చింది. మరుసటి రోజు నదీమ్ మళ్లీ డ్రగ్స్ తీసుకుని ఇంటికి రావడం గమనించిన అన్వారీ మళ్లీ ఏదో ఒక గొడవ చేస్తాడని గ్రహించి కోడల్ని తన స్నేహితురాలింటికి పంపింది. ఈ విషయం తెలిసిన నదీమ్ తన తల్లిని దారుణంగా కొట్టాడు. ఇక తన కొడుకు మారడు అనుకున్న అన్వారీ చున్నీతో నదీమ్‌ను ఉరి వేసి చంపేసింది. తరువాత రాత్రి అంతా కుమారుడి మృతదేహం పక్కనే రోదిస్తూ కూర్చుంది. ఉదయం నదీమ్ భార్య ఇంటికి తిరిగి రాగానే తన అత్త ఏడుస్తూ ఉండడం చూసి నిర్ఘాంతపోయింది. కుటుంబాన్ని రక్షించుకోవడానికి నదీమ్‌ను చంపేశానని అన్వారీ చెప్పడంతో చుట్టుపక్కలవారు పోలీసులకు సమాచారం అందించారు. అన్వారీపై సెక్షన్ 302 కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.

ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో సీటు కొట్టిన మలాలా



లండన్ : పాకిస్తాన్‌కు చెందిన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మలాలా యూసుఫ్ జాయ్ యూకేలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో చదువుకోనున్నారు. ఈ విషయాన్ని ఆమె ట్విట్టర్ ద్వారా వెల్లడించా రు. యూనివర్సిటీలో తనకు సీటు కేటాయిస్తూ ఆక్స్‌ఫర్డ్ వారు పంపిన మెసేజ్ ను ఆమె షేర్ చేశారు. అక్కడ ఆమె ఫిలా సఫీ, రాజకీయాలు, ఆర్థిక శాస్త్రాలను అభ్యసించనున్నారు. 'ఆక్స్‌ఫర్డ్ వెళ్లడానికి చాలా ఆత్రుతగా ఉన్నాను' అంటూ మలాలా ట్వీట్ చేశారు. పాకిస్తాన్ మాజీ ప్రధాని బెనజీర్ భుట్టో, మయన్మార్ నాయకురాలు ఆంగ్ సాన్ సూకీ, బ్రిటన్ మాజీ ప్రధాని డేవిడ్ కేమెరూన్ కూడా ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలోనే చదువుకున్నారు.

నిరాడంబరంగా జరిగిన ఇరోమ్ షర్మిల వివాహం



కోడైకెనాల్: మానవ హక్కుల సామాజిక వేత్త ఇరోమ్ చాను షర్మిల, బ్రిటన్‌కు చెందిన డెస్మంట్ కౌటిన్హో వివాహం తమిళ నాడులోని కోడైకెనాల్‌లో నిరాడంబరంగా జరిగింది. 'ప్రత్యేక వివాహ చట్టం 1954' కింద వివాహానికి అనుమతి రావడం కోసం వారు రెండు నెలలు ఎదురుచూ శారు. చివరికి కోడైకెనాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వారి వివాహానికి ఆమోదం తెలపడంతో వారిరువురు ఒక్కటయ్యారు. పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తె, వారి పెళ్లిని చిత్రీకరించే వ్యక్తి మినహా ఎవరూ ఈ పెళ్లికి హాజరు కాలేదు. 'మా అమ్మకు ఆరోగ్యం బాగోలేక పోవడంతో ఫోన్ ద్వారా ఆమె ఆశీర్వాదాలు తీసుకున్నాను. ఇక మిగతా బంధువులకు మేం ఎలాంటి ఆహ్వాన పత్రికా ఇవ్వలేదు. కాబట్టి ఎవరూ రాలేదు' అని షర్మిల చెప్పారు. అధికారులు తమ వివాహ ధ్రువీకరణ పత్రం అందజేయనున్నారని, త్వరలో కొడైకెనాల్‌లోని చర్చిలో బంధువులను పిలిచి వేడుక జరుపుతామని ఆమె తెలిపారు.

చీర కట్టుకోలేదని ప్రియాంకపై మరోసారి విరుచుకుపడ్డ నెటిజన్లు



ముంబయి : గతంలో ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశానికి ప్రియాంక చోప్రా పొట్టి వస్త్రాలతో రావడంపై నెటిజన్లు అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరోసారి భారత సంప్రదాయం ప్రకారం చీర గానీ, చుడీదార్ గానీ వేసుకుంటే ఏమైందని ప్రశ్నిస్తూ నెటిజన్లు ప్రియాంకపై విరుచుకుపడ్డారు. భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రియాంక చోప్రా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో పోస్ట్ చేశారు. ఈ వీడియోలో జీన్స్, స్లీవ్‌లెస్ టాప్ వేసుకుని త్రివర్ణంలో ఉన్న చున్నీని ప్రియాంక గాలిలో ఆడిస్తున్నట్లుగా ఉంది. దీనిపై నెటిజన్లు వివిధ రకాలుగా స్పందించారు. 'కనీసం స్వాతంత్ర్య దినోత్సవం రోజునైనా చీర కట్టుకోవచ్చు కదా!', 'భారత్ పరువు తీశావ్! ఇక నువ్వు ఇక్కడికి రావద్దు' అంటూ కామెంట్ చేశారు. కొంత మంది మాత్రం 'తన లైఫ్ తన ఇష్టం', 'నెగెటివ్ కామెంట్లు చేయకండి' అంటూ ప్రియాంకకు మద్దతు ఇచ్చారు. ప్రస్తుతం ప్రియాంక హాలీవుడ్ ప్రాజెక్టులకు సెలవు పెట్టి రెండు వారాల పాటు ముంబయిలో గడిపేందుకు ఇండియా వచ్చింది. ఈ విషయం తను సోషల్ మీడియా ద్వారా తెలియజేసింది.

మరెవరూ నాలా చేయవద్దు

కొడుకు శాశ్వతంగా దూరమైన తరువాత తప్పు తెలుసుకున్న తండ్రి



న్యూఢిల్లీ : 24 సంవత్సరాలు కంటికి రెప్పలా పెంచుకున్న కొడుకు దూరమైన తండ్రిలో ఎంత బాధ ఉంటుందో సురేష్ బన్సల్‌ను చూస్తే తెలుస్తుంది. కొడుకు అడిగాడు కదా అని ఎనిమిది నెలల క్రితం బినెల్లీ టీఎన్టీ 600ఐ సూపర్ బైక్‌ను ప్రేమగా కొనిస్తే, అదే ఇప్పుడు ఆయన కుమారుడిని దూరం చేసింది. ఢిల్లీలో ప్రముఖ వ్యాపారవేత్తల్లో ఒకరైన సురేష్ బన్సల్ ఇప్పుడు కొడుకు పోయిన బాధలో ఉన్నారు. 'నేను ఆ బైక్‌ను కొనిచ్చి ఎనిమిది నెలలే అయింది. నేను ఎంత తప్పు చేశానో ఇప్పుడు నాకు తెలుస్తోంది. మరే తల్లిదండ్రులూ ఈ తప్పు చేయవద్దు. దేశంలో అసలు సూపర్ బైక్‌లన్నింటినీ నిషేధించాలి' అని ఆయన అన్నారు. కాగా, ఢిల్లీ వీధుల్లో తన బైక్‌పై 150 కిలో మీటర్ల వేగంతో దూసుకువెళుతూ ఓ పాదచారిని తప్పించే క్రమంలో అదుపు తప్పిన హిమాన్ష బన్సల్ బైక్ డివైడర్‌ను ఢీకొనగా, తీవ్ర గాయాలతో అతను మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదం తరువాత సురేష్ బన్సల్ స్పందిస్తూ, ఇండియాలో రహదారులు సూపర్ బైక్‌లను నడిపేందుకు అనువుగా లేవన్న సంగతి తనకు తెలిసి వచ్చిందని, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయిందని వాపోయారు. కన్నాట్ ప్లేస్ నుంచి సెంట్రల్ ఢిల్లీకి తన ఇద్దరు స్నేహితులతో కలసి బైక్ రేస్ పెట్టుకున్న హిమాన్ష వేగంగా వెళుతూ యాక్సిడెంట్‌కు గురయ్యాడు. ఈ ముగ్గురి రేస్ దృశ్యాలు అక్కడి ఎన్నో సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి.

కలల నుంచి పుట్టిన టెర్మినేటర్, అవతార్ కథలు : జేమ్స్ కేమరాన్



కాలిఫోర్నియా : 'టెర్మినేటర్' సినిమా ఆర్నాల్డ్ ష్వార్జ్‌నెగ్గర్‌కు హాలీవుడ్‌లో సూపర్ స్టార్ హోదాను తెచ్చింది. 'అవతార్' శామ్ వర్తింగ్టన్‌కు స్టార్ హోదా ఇచ్చింది. ఈ రెండు సినిమాల్లో హీరో పాత్రలు భూమికి సంబంధించని, అతీంద్రియ శక్తులు కలిగిన పాత్రలన్న సంగతి తెలిసిందే. ఈ రెండు సినిమాలు అప్పటి వరకు ఉన్న రికార్డులన్నింటినీ బద్దలు కొట్టి సరికొత్త చరిత్ర సృష్టించాయి. అయితే, ఈ పాత్రల రూపకల్పన వెనుక నిజమైన 'కలలు' ఉన్నాయని ఆ సినిమాల రూపకర్త జేమ్స్ కేమరాన్ తెలిపారు. ఒక రోజు రాత్రి ఎర్రని మంటల్లో అస్థిపంజరం కాలుతున్నట్టు కల వచ్చిందని ఆయన చెప్పారు. ఆ కల తన బుర్రను వదలలేదని, దాని స్ఫూర్తిగా కథను డెవలప్ చేసి 'టెర్మినేటర్' సినిమా రూపొందించానని ఆయన తెలియజేశారు. 'అవతార్' కథకు కూడా అలాంటి నేపథ్యమే ఉందని ఆయన తెలిపారు. 'అవతార్' కథకు మాత్రం తన కాలేజీ రోజుల్లోనే బీజం పడిందని ఆయన తెలిపారు. తన కలల్లో దట్టమైన అడవులు వస్తుండేవని ఆయన చెప్పారు. వాటినే తాను 'అవతార్'లో చూపించానని ఆయన చెప్పారు. ఈ సినిమాకు నాలుగు సీక్వెల్స్ రూపొందించే పనిలో ఆయన పడ్డారు.

రూ. 40 కోట్ల విలువైన కొకైన్ పట్టివేత



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో భారీ మొత్తంలో మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. టాంజానియా, నైజీరియాకు చెందిన ఇద్దరు వ్యక్తుల నుంచి దాదాపు రూ. 40 కోట్లు విలువ చేసే కొకైన్‌ను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పెద్ద మొత్తంలో మాదక ద్రవ్యాల రవాణాకు పాల్పడుతున్నారన్న సమాచారంతో ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో టాంజానియా, నైజీరియాలకు చెందిన ఇద్దరు వ్యక్తులను తనిఖీ చేయగా వారి వద్ద 4 కిలోల కొకైన్ లభించింది. మార్కెట్‌లో దీని విలువ దాదాపు రూ.40 కోట్లు ఉంటుందని నార్కోటిక్స్ విభాగం అధికారులు తెలిపారు. టాంజానియా, నైజీరియాకు చెందిన వారిద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

కోహ్లీ నాయకత్వంలో కంగారూల స్ఫూర్తి ఉంది

న్యూఢిల్లీ : భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీపై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ల ప్రశంసల జల్లు కొనసాగుతోంది. తాజాగా ఆ జట్టు మాజీ సారథి మైకెల్ క్లార్క్ కూడా కోహ్లీని పొగడ్తలతో ముంచెత్తాడు. క్లార్క్ ఓ మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కోహ్లీకి ఆస్ట్రేలియాలో పెద్ద సంఖ్యలోనే అభిమానులు ఉన్నారని, అతనిలో ఆసీస్ స్ఫూర్తి ఉందని తెలిపాడు. నిజం చెప్పాలంటే... క్రికెట్ అంటే విరాట్‌కి ఎంతో ఇష్టం, కసి. ఆ కసితోనే అతడు మైదానంలో ప్రత్యర్థుల నుంచి విజయాలను అందుకోగలుగుతున్నాడు. మైదానంలో దూకుడుగా కనిపించే కోహ్లీ వెలుపల మాత్రం చాలా మంచి వ్యక్తి. ఈ ఏడాది ఆరంభంలో భారత్–ఆస్ట్రేలియా మధ్య టెస్టు సిరీస్ సమయంలో కోహ్లీకి వ్యతిరేకంగా ఆసీస్ మీడియా ప్రత్యేక కథనాలు ప్రచురించింది. అయినప్పటికీ అతనికి మా దేశంలో ప్రత్యేక గౌరవం ఉందని నేను కచ్చితంగా చెప్పగలను అని క్లార్క్ అన్నాడు. విరాట్ నాయకత్వ లక్షణాలకు ముగ్ధుడైన ఆసీస్ ఆటగాడు మైకెల్ హస్సీ.. విరాట్‌ను పాంటింగ్‌తో పోల్చిన సంగతి తెలిసిందే.



స్వల్ప తేడాతో ఢిల్లీ విజయం

ఒక్క పాయింట్ తేడాతో తమిళ్ తలైవా ఓటమి



అహ్మదాబాద్ : వివో కబడ్డీ ప్రమియర్ లీగ్ ఐదో సీజన్‌లో ఢిల్లీ రెండో విజయాన్ని సొంతం చేసుకుంది. గురువారం దబంగ్ ఢిల్లీతో జరిగిన మ్యాచ్‌లో కేవలం ఒక్క పాయింట్ (30–29) తేడాతో విజయం సాధించిన ఢిల్లీ తృటిలో పరాజయం నుంచి బయటపడింది. ఈ మ్యాచ్ ఆరంభం నుంచీ హోరాహోరీని తలపించగా... ఆఖరు క్షణం వరకు అదే ఉత్కంఠగా కొనసాగింది. ఓ పట్టాన మ్యాచ్‌పై పట్టు జారవిడుచుకోకుండా జాగ్రత్త పడ్డ ఇరు జట్ల ఆటగాళ్లు తమ ఆధిపత్యాన్ని నిరూపించుకున్నాయి. అయితే ఆఖరు క్షణంలో ఢిల్లీకి కేవలం ఒక్క పాయింట్ లభించడంతో తమిల్ తలైవాస్‌కు పరాభవం తప్పలేదు. ఈ మ్యాచ్‌లో వివో పర్ఫెక్ట్ రైడర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అజయ్ ఠాకూర్ (తమిళ్‌నాడు) టీవీసీ జూపిటర్ సమర్పించు జ్యాదా కా ఫాయిద ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అబోల్ఫజ్ (దబంగ్ ఢిల్లీ) సొంతం చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అజయ్ ఠాకూర్ 13 పాయింట్లతో మోస్ట్ రైడర్ పాయింట్స్‌గా నిలువగా... అమిత్ హూడా 4 పాయింట్లతో మోస్ట్ టాకల్ పాయింట్స్ ఆటగాడిగా నిలిచాడు.



గుజరాత్-బెంగాల్ మ్యాచ్ టై

గ్రూప్–ఎలో అందరికంటే ముందుగా (అగ్రస్థానంలో) నిలిచిన గుజరాత్ గురువారం నాడు బెంగాల్‌తో జరిగిన మ్యాచ్‌ని టై చేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా... జరిగిన ఈ మ్యాచ్‌లో ఆఖరు క్షణం వరకు హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో ఇరుజట్లు 26–26 స్కోరుతో మ్యాచ్‌ని టై చేసుకున్నారు.

రామ్‌కుమార్‌కు తొలి మాస్టర్స్ విజయం

అంతర్జాతీయ కెరీర్‌లో మొదటి టైటిల్



ఒహాయో : అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న భారత యువ టెన్నిస్ తార రామ్‌కుమార్ రామనాథన్ తన కెరీర్‌లో తొలి మాస్టర్స్ విజయాన్ని సాధించాడు. సిన్సినాటి మాస్టర్స్ సీరీస్1000 టోర్నమెంట్‌లో ఈ చెన్నై ప్లేయర్ రెండో రౌండ్‌లోకి ప్రవేశించాడు. తొలి రౌండ్‌లో రామ్‌కుమార్ 6–7 (5/7), 6–1, 6–4తో క్రిస్టోఫర్ యుబ్యాంక్స్ (అమెరికా)పై విజయం సాధించాడు. గంటా 48 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రామ్‌కుమార్ ఏకంగా 14 ఏస్‌లు సంధించాడు. గ్రాండ్‌స్లామ్ టోర్నీల తర్వాత రెండో అత్యున్నత స్థాయి హోదా మాస్టర్స్ సీరీస్ టోర్నమెంట్‌లకు ఉంది. వాస్తవానికి ఈ టోర్నీలో క్వాలిఫయింగ్ రెండో రౌండ్‌లోనే రామ్‌కుమార్ ఓడిపోయినా... టోర్నమెంట్ మొదలయ్యాక మెయిన్ డ్రాలోని ఇతర ఆటగాళ్లు గాయాల కారణంగా వైదొలిగారు. దాంతో నిర్వాహకులు లక్కీ లూజర్ హోదాలో రామ్‌కుమార్‌కు మెయిన్ డ్రాలో ఆడే అవకాశం ఇచ్చారు. రెండో రౌండ్‌లో జారెడ్ డొనాల్డ్‌సన్ (అమెరికా)తో రామ్‌కుమార్ ఆడతాడు. రామ్‌కుమార్ ఇటీవలే వాషింగ్టన్‌లో జరిగిన సిటీ ఓపెన్ ఏటీపీ500 టోర్నీలో తొలి రౌండ్‌లో, అంటాల్యా ఓపెన్ ఏటీపీ250 టోర్నీలో క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు.

పేస్–జ్వెరెవ్ జంట ఓటమి

మరోవైపు ఇదే టోర్నీ పురుషుల డబుల్స్ విభాగంలో లియాండర్ పేస్ (భారత్) అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ) జంట తొలి రౌండ్‌లోనే ఓడిపోయింది. గంటా 21 నిమిషాలపాటు జరిగిన మ్యాచ్‌లో పేస్‌జ్వెరెవ్ ద్వయం 6–2, 6–7 (2/7), 6–10తో సూపర్ టైబ్రేక్‌లో ఫెలిసియానో లోపెజ్‌మార్క్ లోపెజ్ (స్పెయిన్) జోడీ చేతిలో పరాజయం పాలైంది. 44 ఏళ్ల పేస్‌తో 20 ఏళ్ల జ్వెరెవ్ తొలిసారి జతకట్టాడు. 1997లో పేస్ తన కెరీర్‌లో ఆరు డబుల్స్ టైటిల్స్ గెలిచిన ఏడాదే జ్వెరెవ్ జన్మించడం విశేషం. గతవారం రోజర్స్ కప్ మాస్టర్స్ సిరీస్ టోర్నీ ఫైనల్లో ఫెదరర్‌ను ఓడించిన జ్వెరెవ్ సీజన్‌లో ఐదో సింగిల్స్ టైటిల్‌ను గెలిచాడు.

కోచ్ నన్ను అసభ్య పదజాలంతో దూషించాడు : అక్మల్



కరాచీ : పాకిస్థాన్ క్రికెటర్ ఉమర్ అక్మల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కలకలం సృష్టిస్తున్నాయి. జాతీయ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందేందుకు వెళ్లిన సమయంలో కోచ్ మిక్కీ ఆర్థర్ తనను అసభ్య పదజాలంతో దూషించాడని అక్మల్ ఆరోపించాడు. గతంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) అనుమతి లేకుండా మీడియాతో మాట్లాడినందుకు అక్మల్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్న యోచనలో పీసీబీ ఉన్న సంగతి తెలిసిందే. ఓ క్రీడా ఛానెల్‌తో అక్మల్ మాట్లాడుతూ.. మోకాలి గాయానికి లండన్‌లో శస్త్రచికిత్స చేయించుకుని.. పూర్తిగా కోలుకున్న తర్వాత లాహోర్‌లో ఉన్న జాతీయ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందేందుకు వెళ్లాను. ఇందులో భాగంగా బ్యాటింగ్ కోచ్ గ్రాంట్ ఫ్లవర్‌ని కలిశాను. ఆ తర్వాత ఫిజియోను కలిసి ఆర్థర్‌ని కలిసేందుకు వెళ్లాను. అతను మాత్రం సెంట్రల్ కాంట్రాక్టులో ఉన్న ఆటగాళ్లకు మాత్రమే అనుమతిస్తానని చెప్పాడు. వెంటనే చీఫ్ సెలక్టర్ ఇంజిమామ్, మాజీ లెగ్ స్పిన్నర్ ముస్తాక్ అహ్మద్‌ని కలిసి సమస్యను వారితో చర్చించాను. వారు మరోసారి వెళ్లి కోచ్‌ని కలిసి మాట్లాడమని సలహా ఇచ్చారు. మరోసారి ఆయన్ని సమీపించగా అకాడమీలో నువ్వు ఏం చేస్తావు. వెళ్లి క్లబ్ క్రికెట్ ఆడుకో అన్నారు. ఆ తర్వాత అసభ్య పదజాలంతో దూషించారు అని అక్మల్ తెలిపాడు. ఇందుకు సాక్షులు అక్కడే ఉన్న ఇంజమామ్, ముస్తాక్ అని ఆయన చెప్పారు.

న్యూజిలాండ్ వేదికగా అండర్-19 ప్రపంచకప్

న్యూఢిల్లీ : అండర్–19 క్రికెట్ ప్రపంచకప్ పోటీలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఐసీసీ ప్రకటించింది. న్యూజిలాండ్ వేదికగా 2018 జనవరి 13 నుంచి ఫిబ్రవరి 3 వరకు ఈ టోర్నీని నిర్వహించనున్నట్లు ఐసీసీ ప్రతినిధులు వెల్లడించారు. టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్–10లో ఉన్న జట్లు ఈ టోర్నీకి నేరుగా అర్హత సాధిస్తాయని, ఆ తదుపరి స్థానాల్లో ఉన్న జట్ల మధ్య అర్హత మ్యాచ్‌లు జరగనున్నాయని ఐసీసీ తెలిపింది. భారత జట్టు గ్రూప్–బిలో చోటు దక్కించుకుంది. టోర్నీలో తొలి మ్యాచ్ డిపెండింగ్ ఛాంపియన్ వెస్టిండీస్–న్యూజిలాండ్ మధ్య జరగనుంది. భారత్ తన తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను ఢీకొట్టనుంది. 2000 సంవత్సరంలో మహ్మద్ కైఫ్ నాయకత్వంలో భారత్ తొలిసారి అండర్–19 ప్రపంచకప్ గెలిచింది. ఆ తర్వాత 2008లో విరాట్ కోహ్లీ, 2012లో ఉన్ముక్త్ చంద్ నేతృత్వంలో ట్రోఫీని ముద్దాడింది.

వరల్డ్‌కప్ ఫైనల్లో విన్నింగ్ షాట్ కొట్టాలి : రైనా



న్యూఢిల్లీ : 2019 క్రికెట్ ప్రపంచ కప్ సమయం. ఫైనల్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా లేదా పాకిస్థాన్‌తో భారత్ తలపడుతోంది. ఫోర్ కొట్టి భారత్‌కు విజయం అందించాను. అప్పుడు గ్యాలరీలో ఉన్న నా కుమార్తె నన్ను చూసి చప్పట్లు కొట్టాలి. త్రివర్ణ పతాకం రెపరెపలాడాలి. ఏంటి ఇదంతా.. ఎప్పుడు ప్రపంచకప్.. అనుకుంటున్నారా. ఇది ఓ భారత క్రికెటర్ కల. ఔను నమ్మలేకపోతున్నారా.. మీరే చదవండి. శ్రీలంకతో ఐదు వన్డేలకు బీసీసీఐ ప్రకటించిన జట్టులో అతడు చోటు సంపాదిస్తాడని అందరూ భావించారు. కానీ యొ–యొ టెస్టులో ఫెయిలవ్వడంతో స్థానం చేజార్చుకున్నాడు. ఇంతకీ అతడు ఎవరంటే.. అటు ఫిట్‌నెస్‌లో, ఇటు ఫీల్డింగ్‌లో సత్తా చాటే సురేశ్ రైనా. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2019 ఇంగ్లాండ్‌లో జరిగే ప్రపంచకప్ టోర్నీలో నేను ఆడాలి. అదీ కూడా ఫైనల్లో. అందులోనూ ఆస్ట్రేలియా లేదా పాకిస్థాన్‌తో మ్యాచ్. ఆ మ్యాచ్‌లో నేను విన్నింగ్ షాట్ కొట్టాలి. అది కూడా ఫోర్ రూపంలో. గ్యాలరీలో కూర్చుని మ్యాచ్ వీక్షిస్తున్న నా కుమార్తె గ్రేసియా చప్పట్లు కొడుతూ కనిపించాలి. త్రివర్ణ పతాకం రెపరెపలాడుతూ ఉండాలి. ప్రతి ఒక్కరూ నన్ను ప్రోత్సహిస్తూ ఉండాలి. ఇదే నాకు కావాలి. నా కల కూడా ఇదే. ఇదంతా నా భార్యకు ఎప్పుడో చెప్పాను. గ్రేసియా అంటే నాకు ఎంతో ఇష్టం. నా కుటుంబాన్ని ఎంతో ప్రేమిస్తాను. అదే సమయంలో దేశం తరవున ఆడటమన్నా ఎంతో ప్రేమ, ఇష్టం. అని అన్నాడు.

లక్ష్యసేన్ సంచలన విజయం




సోఫియా : భారత్‌కు చెందిన షట్లర్లు వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. తాజాగా యువ షట్లర్ లక్ష్య సేన్ బల్గేరియా ఓపెన్ ఇంటర్నేషనల్ సిరీస్‌లో సంచలనం సృష్టించాడు. అగ్రశ్రేణి క్రీడాకారులకు షాకిస్తూ ఫైనల్‌కి చేరుకున్న లక్ష్య సేన్ ఫైనల్లో రెండో సీడ్‌కి షాకిచ్చి విజేతగా నిలిచాడు. సుమారు 57నిమిషాల పాటు హోరాహోరీగా జరిగిన ఫైనల్ పోరులో లక్ష్యసేన్ 18–21, 21–12, 21–17తో జీవోనిమిర్ (క్రొయేషియా)పై విజయం సాధించాడు. 16 ఏళ్ల లక్ష్య సేన్ ఉత్తరాఖండ్‌కి చెందిన వ్యక్తి. బుధవారమే లక్ష్య సేన్ పుట్టిన రోజు వేడుకలు చేసుకున్నాడు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన సీనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో లక్ష్యసేన్ ఫైనల్ చేరుకున్నాడు. ఫ్రెంచ్ జాతీయ కోచ్ పీటర్ గాడే వద్ద పొందిన శిక్షణ లక్ష్యసేన్ విజయానికి తోడ్పడిందని అతని కోచ్ విమల్ కుమార్ అన్నారు.

తండ్రికి సర్‌ప్రైజ్ ఇచ్చిన హార్దిక్ పాండ్య



కొలంబో : భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్–శ్రీలంక మధ్య తొలి వన్డే ఈ నెల 20న జరగనుంది. వన్డే సిరీస్‌కి కాస్త విరామం దొరకడంతో లంకలో భారత ఆటగాళ్లు చక్కర్లు కొడుతూ సరదాగా గడుపుతున్నారు. ఈ క్రమంలో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య సోదరుడు కృూఎనాల్ పాండ్యతో కలిసి తన తండ్రికి సర్‌ప్రైజ్ ఇచ్చాడు. అదేంటంటే.. హార్దిక్–కృనాల్‌తో కలిసి తండ్రి హిమాన్షు పాండ్యకి కారు కొనివ్వాలని అనుకున్నారు. ఇద్దరూ కలిసి తండ్రికి ఎలా సర్‌ప్రైజ్ ఇద్దామనుకున్నారో వరుసకి సోదరుడైన వైభవ్‌కి వివరించారు. ఆ తర్వాత వైభవ్.. హార్దిక్ తండ్రి హిమాన్షుని కార్ల షోరూంకి తీసుకెళ్లాడు. అప్పుడే హార్దిక్ లైవ్ వీడియో కాల్ ద్వారా లైన్‌లోకి వచ్చాడు. ఓ కారును ఎంపిక చేయమని తండ్రిని కోరగా ఎందుకు ఏమిటి అని ఆరా తీయకుండా అతను ఓ ఎరుపు రంగు కారు బాగుందని తెలిపాడు. వెంటనే షోరూం సిబ్బంది ఆ కారు యాజమాని మీరే అని తెలపడంతో హిమాన్షుకి అసలు ఏం జరుగుతుందో అర్థం కాలేదు. షాక్‌కి గురైన ఆయన వీడియో కాల్‌లో ఉన్న హార్దిక్‌తో ఐ లవ్ యూ అన్నారు. ఆ సంతోషాన్ని చూసేందుకే హార్దిక్ వీడియో ద్వారా అందుబాటులోకి వచ్చాడు. ఈ సన్నివేశం మొత్తాన్ని హార్దిక్ తన ట్విటర్ ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నాడు. తండ్రి ముఖంలో ఇంత ఆనందం చూడటం ఎంతో సంతోషంగా ఉంది. మా కోసం ఆయన అన్ని సంతోషాలను వదులుకున్నారు. ఆయన ఇచ్చిన సపోర్టుతోనే ఇదంతా. అందుకే ఆయనకి ఒక చిన్న సర్‌ప్రైజ్ అని హార్దిక్ పేర్కొన్నాడు. అరంగేట్ర టెస్టులో లంకపై హార్దిక్ అర్ధశతకం చేసిన పాండ్య మూడో టెస్టులో అద్భుత శతకం శతకం సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. హార్దిక్–కృూఎనాల్ సోదరులు ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్‌కి ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే.


వరల్డ్ కప్ సెలక్షన్ రేసులో ఉండాలంటే..



కొలంబో: 2019 వన్డే వరల్డ్ కప్ సమయానికి ఆటగాళ్లు పూర్తి ఫిట్ నెస్‌తో ఉంటేనే టీమిండియా సెలక్షన్ రేసులో ఉంటారని చీఫ్ కోచ్ రవి శాస్త్రి స్పష్టం చేశాడు. అప్పటికి భారత జట్టు అత్యుత్తమ ఫీల్డింగ్ జట్టుగా రూపాంతరం చెందాల్సిన అవసరం కూడా ఉందన్నాడు. ఆ 50 ఓవర్ల ఫార్మాట్ క్రికెట్‌లో భారత జట్టు రాణించాలంటే ఫీల్డింగ్ పరంగా కూడా మెరుగవ్వాలన్నాడు. ‘వన్డే ప్రపంచకప్‌కు భారతజట్టును ఎంపిక చేసే సమయానికి ఎవరైతే ఫిట్‌గా ఉంటారో వారికే అవకాశాలు ఉంటాయి. ప్రపంచకప్‌కు ఇప్పట్నుంచే సన్నద్ధం కావాలి. కేవలం ఆటగాళ్లు తమ ఫిట్‌నెస్‌ను పొట్టి ఫార్మాట్‌లోనే కాకుండా టెస్టు ఫార్మాట్‌లో కూడా నిరూపించుకోవాల్సి ఉంది. అలా అయితేనే వన్డే జట్టు ఎంపికకు మార్గం సుగుమం అవుతుంది. నాలుగేళ్లకొకసారి వచ్చే వన్డే వరల్డ్ కప్‌లో ప్రదర్శన ఎలా చేయాలో ఆటగాళ్లకి తెలుసు. అదే సమయంలో ఫిట్ నెస్, ఫీల్డింగ్‌ల్లో మెరుగుదల సాధించాలి’అని రవిశాస్త్రి పేర్కొన్నాడు.

పెద్దల సీటుకు ఎసరు?

- సుప్రీం మార్గదర్శకాలు కోరిన సీఓఏ
- ఖన్నా, అమితాబ్‌లపై వ్యతిరేక నివేదిక



న్యూఢిల్లీ : బీసీసీఐ తాత్కాలిక అధ్యక్షుడు సీకే ఖన్నా కార్యదర్శి అమితాబ్ చౌదరి, కోశాధికారి అనిరుధ్ చౌదరిల సీట్లకు ఎసరు వచ్చిందా..? అంటే అవుననే సందేహాలే కలుగుతున్నాయి తాజా పరిణామాలు చూస్తుంటే... ఈ ముగ్గురిని తప్పించడం కోసం మార్గదర్శకాలు ఇవ్వాలంటూ బీసీసీఐ పాలకుల కమిటీ (సీఓఏ) సుప్రీం కోర్టును కోరింది. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం లోధా కమిటీ సిఫారసుల్ని అమలు చేయడంలో తాత్సారం చేస్తున్నారన్న కారణంతో వీరిని తప్పించాలని సీఓఏ అభిప్రాయపడింది. ఈ ఏడాది ఆరంభంలో బీసీసీఐ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి బోర్డు కార్యకలాపాలు, లోధా కమిటీ సిఫారసుల అమలుపై సీఓఏ సుప్రీం కోర్టుకు నివేదికలు ఇస్తోంది. తాజాగా 26 పేజీలతో సర్వోన్నత న్యాయస్థానానికి సీఓఏ ఐదో నివేదిక ఇచ్చింది. గతంలో లోధా కమిటీ సిఫారసుల అమలులో విఫలమైన అధ్యక్ష కార్యదర్శులు అనురాగ్ ఠాకూర్, అజయ్ షిర్కేలపై వేటు వేసినట్లే... ఖన్నా, అమితాబ్, అనిరుధ్‌లను కూడా తప్పించాల్సిందే అని ఈ నివేదికలో సీఓఏ సభ్యులు వినోద్ రాయ్, డయానా ఎడుల్జీ అభిప్రాయపడ్డారు. లోధా కమిటీ సిఫారసుల అమలు విషయంలో ఈ ముగ్గురూ నిర్లిప్తంగా ఉన్న విషయాన్ని నివేదికలో ప్రస్తావించారు. జులై 26న బీసీసీఐ సమావేశం నుంచి బోర్డు సీఈఓ రాహుల్ జోహ్రి, పాలక, న్యాయ విభాగం సిబ్బందిని పంపించేయడం వెనుక ఈ ముగ్గురికీ దురుద్దేశాలు ఉన్నాయని సీఓఏ అభిప్రాయపడింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·